11వ వార్షికోత్సవ శుభాకాంక్షలు
CELEBRATING 11TH YEAR ANNIVERSARY
ప్రకటన కర్తలకు, పాఠకులకు, తెలుగు ప్రజలకు, మిత్రులకు, శ్రేయోభిలాషులకు పెన్‌పవర్ వారి

# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక PEN POWER TELUGU DAILY ప్రశ్నించడం మన హక్కు

సంపుటి : 12 సంచిక : 39 పేజీలు :12 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : విశాఖపట్నం గురువారం 16 అక్టోబర్ 2025 వెల : 5/-రూ ॥

VOLUME :12 ISSUE :39 PAGES :12 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : VISAKHAPATNAM THU 16 OCTOBER 2025 PRICE : 5/- RS

Simultaneously Published form Visakhapatnam,Kakinada,Bapatla,NarasaraoPeta,Ongole,YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur

# అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- గూగుల్‌తో పాటు అదీ ముఖ్యమే: మంగళగిరిలో నారా లోకేశ్
- టాటా హిటాచీ డీలర్‌షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని ప్రారంభించిన మంత్రి
- అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని వ్యాఖ్య
- మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నామన్న మంత్రి
- గూగుల్ తో పాటు డీలర్ షిప్‌లు కూడా ముఖ్యమేనన్న లోకేశ్






పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లో నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, దేశంలోనే మంగళగిరిని అభివృద్ధి పథాన నిలుపుతామని విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ పేర్కొన్నారు. మంగళగిరి బైపాస్ ఆత్మకూరులో లక్ష్మీ గ్రూప్ ఆధ్వర్యంలో శ్రీ ధనలక్ష్మి ఆటో ఏజెన్సీస్ ప్రైవేట్ లిమిటెడ్ నూతనంగా ఏర్పాటుచేసిన టాటా హిటాచీ డీలర్ షిప్ షోరూం, మెషిన్ కేర్ ఫెసిలిటీని రిబ్బన్ కట్ చేసి మంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. "ఇక్కడకు వస్తుంటే రోడ్డుపైన ఒక ఎక్స్‌కవేటర్ పెట్టారు. అది చూసినప్పుడు నాకు 2019-24 మధ్య రోజులు గుర్తుకు వచ్చాయి. గత ప్రభుత్వంలో శుక్ర, శనివారాలు వస్తే ఈ బుల్డోజర్‌ను ఎవరో ఒకరి ఇంటికి పంపేవారు. ఎవరో ఒకరిని ఇబ్బంది పెట్టాలని గత ప్రభుత్వం ప్రయత్నించింది. ప్రజా ప్రభుత్వంలో మాత్రం ఎక్స్‌కవేటర్స్‌ను అభివృద్ధి కోసం, అమరావతి పనులు, రోడ్ల అభివృద్ధి చేసేందుకు ఉపయోగిస్తోంది. మంగళగిరి అమరావతికి ముఖద్వారం. అమరావతిలో పనులు చేసేవారు మంగళగిరిలోనే ఉండాలి. సోషల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్, ఎకోసిస్టమ్ మంగళగిరిలోనే ఇప్పుడు సిద్ధంగా ఉంది. 2019 ఎన్నికల్లో 21 రోజుల ముందు మంగళగిరికి వచ్చాను. మీ సమస్యలను నేను అర్థం చేసుకోలేకపోయాను. నేనేంటో మీకు తెలియదు. 5300 ఓట్ల తేడాతో ఓడిపోయాను. ఐదేళ్లపాటు మీకు అందుబాటులో ఉండి మీ సమస్యలు తెలుసుకున్నాను. ప్రభుత్వం కంటే మెరుగైన సేవా కార్యక్రమాలను ఆనాడు నేను చేశాను" అని లోకేశ్ అన్నారు.

**మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు**

2024 ఎన్నికల్లో మంగళగిరిలో పోటీ చేయవద్దని తనను చాలామంది కోరారని, అయినా ఇక్కడి నుంచే పోటీచేసి గెలుస్తానని చెప్పానని లోకేశ్ గుర్తు చేసుకున్నారు. 53 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించాలని ఆనాడు కోరానని,

వివరాలు 2లో..

## ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

- నేడు ఏపీలో ప్రధాని మోదీ పర్యటన
- శ్రీశైలం, కర్నూలులో పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ప్రధాని
- పర్యటనను విజయవంతం చేయాలని నేతలకు సీఎం చంద్రబాబు పిలుపు
- గూగుల్ రాక వెనుక ప్రధాని, కేంద్ర మంత్రుల చొరవ ఉందన్న ముఖ్యమంత్రి
- రూ.13 వేల కోట్ల విలువైన ప్రాజెక్టులకు శ్రీకారం చుట్టనున్న మోదీ



పెన్ పవర్ డెస్క్:ప్రధాని నరేంద్ర మోదీ గురువారం చేపట్టనున్న శ్రీశైలం, కర్నూలు పర్యటనలను అత్యంత విజయవంతం చేయాలని సీఎం చంద్రబాబు కూటమి నేతలకు పిలుపునిచ్చారు. ఈ మేరకు బుధవారం ఆయన మంత్రులు, నంద్యాల, కర్నూలు జిల్లాల ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, ఇతర ముఖ్య నేతలతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. డబుల్ ఇంజిన్ సర్కార్ విధానాలతో రాష్ట్రానికి ఎంతో మేలు జరుగుతోందని, దానికి నిదర్శనమే ఇటీవలి గూగుల్ ఒప్పందమని ఆయన అన్నారు.ప్రధాని మోదీ, కేంద్రమంత్రులు నిర్మలా సీతారామన్, అశ్వనీ వైష్ణవ్ ప్రత్యేక చొరవతోనే గూగుల్ సంస్థ రాష్ట్రానికి ఏఐ డేటా హబ్

వివరాలు 2లో..




## తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

- ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో కీలకోపన్యాసం చేయనున్న మంత్రి
- దేశంలో ఈ గౌరవం దక్కిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు
- ఆహ్వానించిన ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచీ

వివరాలు 2లో..

## మాకు భారత్ సాయం కావాలి..

### అమెరికా ఆర్థిక మంత్రి



వివరాలు 2లో..

- అరుదైన ఖనిజాల ఎగుమతులపై చైనా ఆంక్షలు
- ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనన్న స్కాట్ బెసెంట్
- అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా మాత్రం ఆర్థిక యుద్ధం చేస్తోందని ఫైర్

## లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం.. నా ఫోన్ మీరే చెక్ చేసుకోండి:

### సీఎంకు జోగి రమేశ్ సవాల్

- నకిలీ మద్యం కేసు నిందితుడితో వాట్సాప్ చాట్‌పై జోగి రమేశ్ స్పందన
- ఆరోపణలు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని సవాల్
- తన ఫోన్‌ను సీఎం, లోకేశ్‌కే ఇస్తానన్న మాజీ మంత్రి

వివరాలు 2లో..



## డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ్ కు తెలుసా?

- నకిలీ మద్యం కేసులో సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్
- డేటా సెంటర్‌పై మాజీ మంత్రి అమర్‌నాథ్‌తో చర్చకు లోకేశ్ సిద్ధమా అని సవాల్
- వైసీపీ ప్రభుత్వంలో ఎంతో అభివృద్ధి చేశామన్న భరత్



పెన్ పవర్ డెస్క్:రాష్ట్రంలో కలకలం రేపుతున్న నకిలీ మద్యం వ్యవహారంపై వైసీపీ మాజీ ఎంపీ మార్గాని భరత్ తీవ్ర స్థాయిలో స్పందించారు. ఈ కేసు పై ప్రత్యేక దర్యాప్తు బృందం

వివరాలు 2లో..

## పండగ ఆఫర్లతో సైబర్ వల..

### ఆన్‌లైన్ షాపింగ్‌లో జాగ్రత్త అంటూ పోలీసుల హెచ్చరిక!



- పండగ సీజన్‌లో పెరిగిన సైబర్ మోసాలపై హైదరాబాద్ పోలీసుల హెచ్చరిక
- నకిలీ వెబ్‌సైట్లు, ఏపీకే ఫైల్స్‌తో ఆన్‌లైన్ షాపర్లే లక్ష్యంగా మోసాలు
- గిఫ్ట్ ఆఫర్ నమ్మి రూ.1.40 లక్షలు నష్టపోయిన సికింద్రాబాద్ మహిళ
- ఫేక్ కస్టమర్ కేర్‌కు కాల్ చేసి వృద్ధుడు రూ.1.02 లక్షలు పోగొట్టుకున్న వైనం
- గుర్తుతెలియని లింకులు, యాప్స్ విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచన
- మోసపోతే వెంటనే 1930 నంబర్‌కు ఫిర్యాదు చేయాలని వెల్లడి

వివరాలు 2లో..

## రన్నింగ్ ట్రైన్ లో మహిళపై అత్యాచారం..

# గుంటూరులో దారుణం

- బోగీలో ఒంటరిగా ఉన్న తనను కత్తితో బెదిరించి రేప్ చేశాడని వెల్లడి
- గుంటూరు, పెద్దకూరపాడు స్టేషన్ల మధ్య ఘటన
- చర్లపల్లి చేరుకున్నాక రైల్వే పోలీసులకు బాధితురాలి ఫిర్యాదు




పెన్ పవర్ డెస్క్: రైలు ప్రయాణంలో ఒంటరిగా ఉన్న మహిళపై ఓ దుండగుడు అత్యాచారానికి పాల్పడ్డాడు. బోగీలో బాధితురాలు తప్ప ఎవరూ లేకపోవడాన్ని అవకాశంగా తీసుకున్న దుండగుడు.. కత్తితో బెదిరించి అత్యాచారం చేయడంతో పాటు బాధితురాలి డబ్బు, నగలు ఎత్తుకెళ్లాడు. ఏపీలోని రాజమహేంద్రవరం

వివరాలు 2లో..



## 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు

- అంతరిక్ష రంగ అభివృద్ధికి అనేక ప్రాజెక్టులు చేపట్టినట్లు వెల్లడి
- 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపిస్తామన్న ఇస్రో చీఫ్
- దేశంలో ఇప్పుడు 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పని చేస్తున్నాయన్న ఇస్రో చీఫ్

పెన్ పవర్ డెస్క్:వికసిత భారత్‌కు సూచికగా 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెట్టనున్నారని ఇస్రో ఛీఫ్ నారాయణన్ పేర్కొన్నారు. అంతరిక్ష రంగ అభివృద్ధికి ప్రస్తుతం అనేక ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు.

వివరాలు 2లో..

## నకిలీ మద్యంపై ఏపీ ప్రభుత్వం ఉక్కుపాదం

- 'ఎక్సైజ్ సురక్ష' పేరుతో సరికొత్త యాప్ ప్రారంభం
- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా యాప్ ఆవిష్కరణ
- మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్ స్కాన్‌తో గుర్తింపు
- కొన్నది అసలు మద్యమో, నకిలీదో వెంటనే తెలిసిపోతుంది



పెన్ పవర్ డెస్క్:ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో నకిలీ మద్యం అమ్మకాలకు అడ్డుకట్ట వేసే దిశగా ప్రభుత్వం కీలక చర్యలు చేపట్టింది. కల్తీ మద్యాన్ని గుర్తించి, దాని బెడద నుంచి ప్రజలను కాపాడేందుకు 'ఎక్సైజ్ సురక్ష' పేరుతో ఒక సరికొత్త మొబైల్ యాప్‌ను ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రారంభించారు. ఈ యాప్ ద్వారా వినియోగదారులే స్వయంగా తాము కొనుగోలు చేసిన మద్యం అసలైనదో

వివరాలు 2లో..

## వైసీపీ కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చింది

- గూగుల్ ఏపీకి వస్తే వైసీపీ ఏడవటం బాధాకరమన్న ఎమ్మెల్యే
- గూగుల్ టేక్ అవుట్ ద్వారా సమాచారం సేకరిస్తారనే భయం ఉందేమోనని ఎద్దేవా
- గూగుల్ ఏపీకి గేమ్ ఛేంజర్ అన్న యార్లగడ్డ వెంకట్రావు



వివరాలు 2లో..

## ఎడిటర్ వ్యూ

# అన్ని రంగాల్లో ఏపీ నెంబర్ వన్‌గా ఉండాలనేదే కూటమి ప్రభుత్వ లక్ష్యం

- మొదటి పేజి తరువాయి

తనను ఏకంగా 91 వేల ఓట్ల మెజార్టీతో గెలిపించి శాసనసభకు పంపించారని అన్నారు. ఈ రోజు ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, సహచర మంత్రులు.. ఇలా ఎవరైనా మంగళగిరి కోసం పని అంటే కాదని చెప్పేవారు లేరని అన్నారు.ఇంటి పట్టాలు, వంద పడకల ఆసుపత్రి, స్మశానాల అభివృద్ధి, కమ్యూనిటీ భవనాలు, భూగర్భ డ్రైనేజీ, తాగునీరు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టామని అన్నారు. మంగళగిరిలో యుద్ధప్రాతిపదికన అభివృద్ధి పనులు చేస్తున్నామని అన్నారు. బుల్డోజర్‌ను మంచి కార్యక్రమాలకు వినియోగిస్తున్నామని అన్నారు. జెమ్స్ అండ్ జ్యూయలరీ పార్క్‌ను మంగళగిరిలో ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఎంత పని ఒత్తిడి ఉన్నా ముందు మంగళగిరికే ప్రాధాన్యత ఇస్తానని, గూగుల్ ఎంత ముఖ్యమో ఈ డీలర్ షిప్ కూడా తనకు అంతే ముఖ్యమని అన్నారు.

### గూగుల్‌తో పాటు డీలర్‌షిప్?లు కూడా ముఖ్యమే

"డీలర్‌షిప్ వల్ల ఎంతోమందికి ఉద్యోగాలు కల్పిస్తున్నారు. ప్రతి ఉద్యోగం ఎంతో ముఖ్యం. గూగుల్ లాంటి సంస్థ వస్తే సరిపోదు. వారు భవన నిర్మాణాలు చేయాలంటే ఎకో సిస్టమ్ కావాలి. ఇదే ఎక్స్‌కవేటర్, బుల్డోజర్ కూడా అవసరం. దానికి సర్వీస్ సెంటర్ కావాలి. చంద్రబాబుని చూసే నేను ఇది నేర్చుకున్నాను. ఐదేళ్లలో 20 లక్షల ఉద్యోగాలు కల్పిస్తామని హామీ ఇచ్చాం. డీలర్‌షిప్‌ల వల్ల కూడా ఉద్యోగాల కల్పన జరుగుతుంది. మొత్తం ఎకోసిస్టమ్ వస్తే మేం ఇవన్నీ సాధించగలగుతాం. ఇతర డీలర్‌షిప్‌లను కూడా మంగళగిరి ఏర్పాటు చేస్తే మా యువతకు ఉద్యోగాలు వస్తాయని కంభంపాటి గారిని కోరుతున్నాను. లక్ష్మీ గ్రూప్‌ను చూస్తూ పెరిగాను. ఎంతో నిబద్ధత గల సంస్థ. టీడీపీ ఎంతోమంది ఎదుగుదలకు తోడ్పడింది. కంభంపాటి గారు దాదాపు 6 వేల మందికి ఉద్యోగాలు కల్పించారు. సంస్థ మరింత వృద్ధిలోకి రావాలని కోరుకుంటున్నాను" అని లోకేశ్ అన్నారు.

### దేశంలోనే మంగళగిరిని నెం.1గా అభివృద్ధి చేస్తాం

మంగళగిరి ప్రజలకు అందుబాటులో ఉంటానని, దేశంలోనే మంగళగిరి నియోజకవర్గాన్ని నెంబర్ వన్‌గా అభివృద్ధి చేస్తామని లోకేశ్ అన్నారు. వచ్చే నెలలో భూగర్భ డ్రైనేజీ పనులు కూడా ప్రారంభిస్తామని అన్నారు. టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్ మద్దతు ఏపీకి ఉండాలని కోరుకుంటున్నానని అన్నారు. కంపెనీలు ఏపీకి రావడం వెనుక అనేక మంది కృషి ఉందని, అన్ని రంగాల్లో ఏపీ నెం.1 ఉండాలనేదే మా లక్ష్యమని లోకేశ్ చెప్పారు. అనంతరం ఎక్స్‌కవేటర్లను కొనుగోలు చేసిన పలువురు కస్టమర్లకు మంత్రి నారా లోకేశ్ చేతుల మీదుగా తాళాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో లక్ష్మీ గ్రూప్ ఫౌండర్ అండ్ ఛైర్మన్ కంభంపాటి రామ్మోహన్ రావు, టాటా హిటాచీ ఎండీ సందీప్ సింగ్, లక్ష్మీ గ్రూప్ ఎండీ కె. జయరాం, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. భరత్ భూషణ్, ఆపరేషనల్ డైరెక్టర్ కె. వెంకట శివరామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# ప్రధాని పర్యటనను విజయవంతం చేద్దాం

- మొదటి పేజి తరువాయి

ఏర్పాటు చేసేందుకు ముందుకొచ్చిందని చంద్రబాబు తెలిపారు. ఢిల్లీలో కుదిరిన ఈ చారిత్రాత్మక ఒప్పందం వెనుక ఐటీ మంత్రి నారా లోకేశ్ కృషి ఎంతో ఉందని ప్రశంసించారు. 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో ఏర్పాటవుతున్న ఈ ప్రాజెక్టు, దేశంలోనే అతిపెద్ద విదేశీ ప్రత్యక్ష పెట్టుబడి అని ఆయన గుర్తుచేశారు.గత ప్రభుత్వ విధ్వంసకర విధానాల వల్ల రాష్ట్రం తీవ్రంగా నష్టపోయిందని, వాటిని సరిదిద్దడానికే చాలా సమయం పట్టిందని చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పుడు కేంద్ర సహకారంతో రాష్ట్రాన్ని తిరిగి అభివృద్ధి పథంలో నడిపిస్తున్నామని చెప్పారు. రాయలసీమను పారిశ్రామిక, పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దుతామని, సాగునీటి ప్రాజెక్టులపై ప్రత్యేక దృష్టి సారిస్తామని హామీ ఇచ్చారు.రేపటి పర్యటనలో ప్రధాని మోదీ రూ.13 వేల కోట్ల విలువైన అభివృద్ధి ప్రాజెక్టులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేస్తారని సీఎం వివరించారు. కర్నూలులో జరిగే 'సూపర్ జీఎస్టీ సూపర్ సేవింగ్స్' కార్యక్రమానికి ప్రజలు పెద్దఎత్తున హాజరవుతారని, వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని అధికారులను ఆదేశించారు. కూటమిలోని మూడు పార్టీల నేతలు సమన్వయంతో పనిచేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన సూచించారు.

# 2040లో భారతీయ వ్యోమగామి చంద్రుడిపై అడుగు పెడతారు

- మొదటి పేజి తరువాయి

వాటిలో 80 వేల కేజీలను మోసుకెళ్లే రాకెట్ల తయారీ, 2026లో వ్యోమమిత్ర అనే రోబోను అంతరిక్షంలోకి పంపడం, 2035 నాటికి జాతీయ అంతరిక్ష కేంద్రం, చంద్రుడిపై అధ్యయనానికి వీనస్ ఆర్బిటర్ మిషన్ ఏర్పాటు వంటి లక్ష్యాలను నిర్దేశించుకున్నట్లు తెలిపారు.2027లో చేపట్టబోయే మానవసహిత గగనయాత్ర మిషన్ ప్రణాళికాబద్ధంగా సాగుతోందని వెల్లడించారు. 2040 నాటికి తొలి మానవసహిత చంద్రయాత్ర చేపట్టాలని ప్రధాన మంత్రి నిర్దేశించారని, అందుకు అనుగుణంగా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా ఈ అంతరిక్ష యాత్ర కీలకమని ఆయన అన్నారు.కొన్నేళ్ల క్రితం అంతరిక్ష రంగంలో రెండు లేదా మూడు స్టార్టప్‌లు మాత్రమే ఉండేవని, ప్రస్తుతం ఉపగ్రహ తయారీ, ప్రయోగ సేవలు, అంతరిక్ష ఆధారిత డేటా విశ్లేషణపై అధ్యయనం కోసం 300 కంటే ఎక్కువ స్టార్టప్‌లు పనిచేస్తున్నాయని ఇస్రో చీఫ్ వెల్లడించారు. వ్యవసాయం మొదలు వాహన పర్యవేక్షణ వరకు ఉపగ్రహ ఆధారిత అనువర్తనాల అధ్యయనానికి ఈ ప్రయోగాలు ఉపయోగపడుతున్నాయని తెలిపారు.

# రన్నింగ్ ట్రైన్ లో మహిళపై అత్యాచారం.. గుంటూరులో దారుణం

- మొదటి పేజి తరువాయి

సంత్రగచి స్పెషల్ ట్రైన్ లో ఈ దారుణం చోటుచేసుకుంది. బాధితురాలు, పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. చర్లపల్లి వెళ్లేందుకు బాధిత మహిళ రాజమహేంద్రవరంలో సంత్రగచి స్పెషల్ ఎక్కింది.రైలు గుంటూరు దాటిన తర్వాత ఆ బోగీలో తను తప్ప ఎవరూ లేరని, ఇంతలోనే 40 సంవత్సరాల వయస్సున్న దుండగుడు బోగీలోకి వచ్చాడని తెలిపింది. తాను ఒంటరిగా ఉండడాన్ని అవకాశంగా తీసుకున్న నిందితుడు.. కత్తితో బెదిరించి తనపై అఘాయిత్యం చేశాడని తెలిపింది. రైలు గుంటూరు, పెద్దకూరపాడు మధ్య ప్రయాణిస్తుండగా ఈ దారుణానికి పాల్పడ్డాడని చెప్పింది. అనంతరం, తన హ్యాండ్ బ్యాగ్, సెల్ ఫోన్ లాక్కుని పెద్దకూరపాడు స్టేషన్ లో రైలు ఆగగానే దిగిపోయాడని తెలిపింది. చర్లపల్లికి చేరుకున్నాక బాధితురాలు జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేసింది. రైల్వే పోలీసులు వెంటనే కేసు నమోదు చేసి.. దర్యాప్తు ప్రారంభించారు.

# వైసీపీ కోడి గుడ్డు తెస్తే.. టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చింది

వైసీపీ తన ఐదేళ్ల పాలనలో కోడిగుడ్డును తీసుకువస్తే, టీడీపీ గూగుల్‌ను తీసుకొచ్చిందని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అన్నారు. బుధవారం మంగళగిరిలోని తెలుగుదేశం పార్టీ కేంద్ర కార్యాలయంలో ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, "గత మూడు రోజులుగా వైసీపీ నాయకులు ప్రెస్‌మీట్‌లు పెట్టి ఏమాత్రం స్పష్టంగా మాట్లాడటం లేదు. వారి మాటలను ఒకసారి శాంతంగా చూసి, రివ్యూ చేయాల్సిన అవసరం ఉందని నేను భావిస్తున్నాను. అక్టోబర్ 14, 2025 ఆంధ్రప్రదేశ్ చరిత్రలో చారిత్రాత్మక రోజు" అని అన్నారు.గూగుల్ 15 బిలియన్ డాలర్ల పెట్టుబడితో డేటా సెంటర్ హబ్‌ని విశాఖలో స్థాపించేందుకు కూటమి ప్రభుత్వం ఒప్పందం చేసుకుందని ఆయన తెలిపారు. మన రాష్ట్ర బడ్జెట్ సుమారు రూ. 3,22,000 కోట్లు ఉంటే, సగటున ప్రతి సంవత్సరం రాష్ట్రానికి వచ్చే ఆదాయాన్ని పరిగణలోకి తీసుకుంటే ఐదేళ్లలో ఇది రూ. 32,000 కోట్లు వంటి పెద్ద అంకెలకు చేరుతుందని అన్నారు. ఇలాంటి పెట్టుబడిని దేశంలో మొట్టమొదటిసారిగా గొప్ప స్థాయిలో ఆకర్షించడం విషయంలో కొందరు విమర్శలు ఎలా చేయగలుగుతున్నారని ప్రశ్నించారు.

దేశంలో 29 రాష్ట్రాలు ఉంటే, ఇలాంటి గూగుల్ డేటా హబ్ ఆంధ్రకు వెళ్లిందేంటని చాలా రాష్ట్రాలు బాధపడుతున్నాయని ఆయన అన్నారు. కానీ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చిందని వైసీపీ విమర్శించడం బాధాకరమని అన్నారు. "మనకి ఏదైనా తెలియకపోతే గూగుల్ చేస్తాం. డేటా ఇస్తే తీసుకుంటాం. అటువంటి గూగుల్ మన రాష్ట్రానికి వస్తే ఊరు, పేరు లేని కంపెనీ వచ్చినట్లుగా ఎందుకు మాట్లాడుతున్నారు? 15 బిలియన్ డాలర్లు పెట్టుబడి దేశంలో మొట్టమొదటిసారిగా వచ్చింది" అని అన్నారు.

లోకేశ్ 20 లక్షల ఉద్యోగాలు ఇచ్చే ప్రయత్నం చేస్తుంటే, దానిని ఎలా అడ్డుకోవాలనే దుష్ట ప్రయత్నాలే వైసీపీలో కనిపిస్తున్నాయని అన్నారు. రాష్ట్రంలో ఉన్న యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వస్తే మీకు మనుగడ ఉండదనే అనుమానంతో మీరు ఇలా మాట్లాడటం సరికాదని అన్నారు. ఈ ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పనలో 15 మిలియన్ డాలర్లు పెట్టుబడి వచ్చినప్పుడు మీరు నోరు మూసుకుని, 'వెల్‌కమ్ టూ ఏపీ గూగుల్' అని బోర్డు చూపిస్తే ప్రజలు సంతోషించేవారిని వెంకట్రావు అన్నారు. దానికి బదులుగా కాకి గోల చేస్తున్నారని విమర్శించారు.

### గూగుల్‌పై ఆ కోపం ఉందా?

అభివృద్ధి చెందటం మీకు ఇష్టం లేదా, లేక కడప మాజీ ఎంపీ కేసులో గూగుల్ టెక్ అవుట్ ద్వారా సమాచారం సేకరిస్తారనే భయంతో గూగుల్‌పై మీకేమైనా కోపం ఉందా? అని వ్యాఖ్యానించారు. రాష్ట్రంలోని ప్రజలందరూ రాష్ట్రానికి గూగుల్ సంస్థ వస్తుందంటే గర్వంగా చెప్పుకునే పరిస్థితి ఉందని, కానీ వైసీపీ చేసే విమర్శలను చూస్తుంటే మీకు టెక్నాలజీ అర్థం కావట్లేదని భావిస్తున్నామని అన్నారు. మీకు టెక్నాలజీ తెలిస్తే మంగళవారం గూగుల్ క్లౌడ్‌లో ఏపీ ప్రభుత్వం కొత్త అధ్యయాన్ని ప్రారంభించడాన్ని స్వాగతించేవారని అన్నారు. అలాగే డిజిటల్ ఇన్నోవేషన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగాల్లో కొత్త శకం నిన్నటి నుంచే ప్రారంభమైందని అన్నారు.గూగుల్ రోజువారి ఆదాయం 1.07 బ్రిలియన్ డాలర్లు అని, అలాంటి సంస్థ ఏపీలో పెట్టుబడి పెట్టేందుకు ముందుకు వస్తే దేశవ్యాప్తంగా 'గూగుల్ ఏపీ' ట్రెండింగ్ అయిందని, కానీ వైసీపీ వారికి మాత్రం ఇది అర్థం కావట్లేదని విమర్శించారు. ఇది ఏదో విండ్ పవర్ ప్రాజెక్టులాగా అనుకుంటున్నారేమోనని ఎద్దేవా చేశారు. ఎక్కడో భూమి విలువ తక్కువ ఉన్న దగ్గరకు వెళ్లి విండ్ పవర్ పెట్టినట్లుగా డేటా సెంటర్ పెడుతున్నట్లు వారు భావిస్తున్నారేమోనని చురక అంటించారు. అతి తక్కువ వయస్సు గల రాష్ట్రానికి అత్యధిక పెట్టుబడులు వస్తున్నాయని ఆయన అన్నారు.

హైదరాబాద్‌లో అమెజాన్ వెబ్ సర్వీసెస్ డేటా సెంటర్ ఉందని, అక్కడ పెట్టిన పెట్టుబడి కేవలం 4.4 బిలియన్లు మాత్రమేనని ఆయన గుర్తు చేశారు. కానీ 48,000 మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నట్లు చెప్పారు. అలాగే ఏడబ్ల్యూఎస్ మహారాష్ట్రను తీసుకుంటే 8.3 బిలియన్ల పెట్టుబడి పెడితే 81,300 ఉద్యోగాలు వచ్చాయని అన్నారు. అలాంటిది తన ప్రాజెక్టుకు 15 బిలియన్ డాలర్లు గూగుల్ కంపెనీ పెడుతుందంటే 1.5 నుంచి 1.9 లక్షల ఉద్యోగాలు వస్తాయని అర్థం చేసుకోవాలని అన్నారు. ఒక డేటా సెంటర్ వల్ల 3 నుంచి 6 రెట్లు పరోక్షంగా ఉద్యోగాలు కల్పించే పరిస్థితి ఐటీలో పని చేసే ఎవరికైనా తెలుస్తుందని అన్నారు.

### గూగుల్ హబ్ గేమ్ ఛేంజర్

విశాఖలో గూగుల్ హబ్ రావాటం వల్ల అభివృద్ధి జరుగుతుందని, ఏపీకి గూగుల్ గేమ్ చేంజర్‌గా మారబోతుందని అన్నారు. 1998లో చంద్రబాబు మైక్రోసాఫ్ట్ తెచ్చినప్పుడు కేవలం 20 నుండి 25 మంది ఉద్యోగులు ఉండేవారని, ఇప్పుడు దేశవ్యాప్తంగా 25 వేల ఉద్యోగాలు ఉంటే, హైదరాబాద్ మైక్రోసాఫ్ట్‌లోనే 10 వేల ఉద్యోగాలు ఉన్నాయని అన్నారు. మైక్రోసాఫ్ట్ వచ్చాక హైదరాబాద్‌కు పలు దిగ్గజ కంపెనీలు వరుస కట్టాయని గుర్తు చేశారు. ఇప్పుడు దాదాపు 1500 దిగ్గజ కంపెనీలు హైదరాబాద్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రం విడిపోయిన తర్వాత కూడా తెలంగాణ ముందుకు సాగుతుందంటే అందుకు హైదరాబాద్ కారణమని వ్యాఖ్యానించారు. నాడు చంద్రబాబు నాటిన మొక్క ఈరోజు మహావృక్షమై నడిపిస్తోందని అన్నారు.అదేవిధంగా నేడు ఏపీకి గూగుల్ వచ్చిన తరువాత ఏఐ హబ్ కూడా వచ్చే అవకాశం ఉందని అన్నారు. మాజీ ఐటీ శాఖ మంత్రి కోడిగుడ్లు గురించి చెప్పే పరిస్థితిలో ఉన్నారంటే గత ఐదేళ్ల కాలంలో వైసీపీ రాష్ట్రంలో చేసిందేమిటో అర్థం అవుతోందని వ్యాఖ్యానించారు. వైసీపీ గూగుల్ కంపెనీ రాకను వ్యతిరేకిస్తోందా, స్వాగతిస్తుందా, ఒక్క ముక్కలో చెప్పాలని డిమాండ్ చేశారు. గత ప్రభుత్వ పాలనలో చాలామందికి మంత్రి పదవులు కేటాయించి చాలా నష్టపోయారని అన్నారు. ఇంకా తెలుసుకోకపోతే వైసీపీ కనుమరుగు కావడం ఖాయమని జోస్యం చెప్పారు.

మంత్రి నారా లోకేశ్ 20 లక్షల ఉద్యోగ, ఉపాధి కల్పిస్తామని యువగళం పాదయాత్రలో హామీ ఇచ్చారని, అధికారంలోకి వచ్చాక అదే లక్ష్యంతో పని చేస్తున్నారని అన్నారు. రానున్న రోజుల్లో ఏపీకి మరిన్ని కంపెనీలు రానున్నాయని, రాష్ట్రానికి పరిశ్రమలు వస్తున్నాయని అన్నారు. భారతదేశం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం వైపు చూసే పరిస్థితికి వచ్చిందని అన్నారు. గతంలో బొబ్బట్లు, పచ్చళ్లు, అప్పడాలు పరిశ్రమలు తీసుకువచ్చిన వారికి ఐటీ కంపెనీల విలువ ఎలా తెలుస్తుందని ప్రశ్నించారు. జగన్ అసెంబ్లీకి రాని పరిస్థితి ఉంది కాబట్టి కనీసం మీడియా సమావేశం పెట్టి గూగుల్ రాకను స్వాగతించాలని సూచించారు.

# మాకు భారత్ సాయం కావాలి..

ప్రపంచంలోనే అరుదైన ఖనిజాల విషయంలో చైనా పోకడను అమెరికా తప్పుబట్టింది. చైనాలో దొరికే ఈ అరుదైన ఖనిజాలపై అక్కడి ప్రభుత్వం కట్టడిచేస్తోందని, తద్వారా ప్రపంచ దేశాలపై ఆధిపత్యం చెలాయించేందుకు ప్రయత్నిస్తోందని ఆరోపించింది. ఈ ధోరణిని అమెరికా సహించబోదని ఆ దేశ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ స్పష్టం చేశారు. ఈ విషయంలో చైనాను ఎదుర్కోవాలంటే తమకు భారత్ సాహాయం కావాల్సిందేనని ఆయన పేర్కొన్నారు. రష్యా నుంచి చమురు దిగుమతుల వ్యవహారంలో భారత్ పై అమెరికా భారీగా పన్నులు విధించిన విషయం తెలిసిందే. అయితే, చైనా విషయంలో మాత్రం భారత్ తమకు సాహాయం చేయాలని అమెరికా కోరడం గమనార్హం.

అమెరికా ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ఇటీవల ఫాక్స్ న్యూస్ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. ప్రపంచంలో మరెక్కడా లభించని అరుదైన ఖనిజాల ఎగుమతిపై చైనా ఇటీవల నియంత్రణ విధించిందని చెప్పారు. విదేశీ కంపెనీలు వాటిని దిగుమతి చేసుకోవాలంటే చైనా ప్రభుత్వ అనుమతి తీసుకోవాలనే షరతు విధించిందన్నారు. ఇది ప్రపంచ ఆర్థిక వ్యవస్థకు ప్రత్యక్ష సవాలేనని బీజింగ్‌పై ఆయన విమర్శలు గుప్పించారు. ఇది చైనాకు, ప్రపంచ దేశాలకు మధ్య నెలకొన్న పోటీ అని ప్రపంచ పంపిణీ వ్యవస్థలపై చైనా గురిపెట్టిందని ఆయన మండిపడ్డారు. బీజింగ్ దూకుడును అమెరికా అడ్డుకుంటుందన్నారు. ఇందుకోసం భారత్, ఐరోపా దేశాల మద్దతు కావాలని వెల్లడించారు. అమెరికా ప్రపంచ శాంతిని కోరుకుంటుంటే.. చైనా ఆర్థిక యుద్ధం చేస్తోందని స్కాట్ బెసెంట్ దుయ్యబట్టారు.

# తెలంగాణ మంత్రి శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం

తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుకు అరుదైన గౌరవం లభించింది. ఆయన 'ఆస్ బయోటెక్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్ 2025'లో కీలకోపన్యాసం చేయనున్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో ఆసియా-పసిఫిక్ ప్రాంతంలో ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన సదస్సుగా పరిగణించబడుతుంది.ఆస్ట్రేలియా కాన్సుల్ జనరల్ హిల్లరీ మెక్‌గీచ్ ఈ మేరకు ఆయనను ఆహ్వానించారు. దేశంలో ఈ గౌరవం పొందిన ఏకైక మంత్రి శ్రీధర్ బాబు కావడం విశేషం. ఈ సదస్సు ఈ నెల 21 నుండి 24 వరకు ఆస్ట్రేలియాలోని మెల్‌బోర్న్‌లో జరగనుంది. గత రెండేళ్లలో లైఫ్ సైన్సెస్ రంగంలో సాధించిన పురోగతిపై మంత్రి శ్రీధర్ బాబు ప్రసంగిస్తారు. అదే సమయంలో తెలంగాణలో ఈ రంగంలో ఉన్న అనుకూలతలు, అవకాశాలను గురించి ఆయన ప్రస్తావిస్తారు.

# లై డిటెక్టర్ టెస్ట్‌కు సిద్ధం.. నా ఫోన్ మీరే చెక్ చేసుకోండి:

నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన్ రావుతో తనకు సంబంధాలున్నాయంటూ వస్తున్న ఆరోపణలపై మాజీ మంత్రి జోగి రమేశ్ తీవ్రంగా స్పందించారు. ఆ ఆరోపణలను నిరూపించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్‌లకు ఆయన సవాల్ విసిరారు. నిందితుడితో తాను వాట్సాప్‌లో చాటింగ్ చేసినట్లు నిరూపిస్తే దేనికైనా సిద్ధమని తేల్చిచెప్పారు.రాష్ట్రంలో సంచలనం సృష్టించిన నకిలీ మద్యం తయారీ కేసులో ప్రధాన నిందితుడైన జనార్ధన్ రావు విచారణలో భాగంగా, జోగి రమేశ్‌తో వాట్సాప్‌లో చాట్ చేసినట్లు చెప్పాడని వార్తలు రావడం రాజకీయంగా కలకలం రేపింది. ఈ నేపథ్యంలో బుధవారం తాడేపల్లిలో మీడియాతో మాట్లాడిన జోగి రమేశ్, ఈ ఆరోపణలను తీవ్రంగా ఖండించారు. తన ఫోన్‌ను నేరుగా ముఖ్యమంత్రి చంద్రబాబు, లోకేశ్‌లకే ఇస్తానని, వారే స్వయంగా తనిఖీ చేసుకోవచ్చని అన్నారు.అంతటితో ఆగకుండా, తాను లై డిటెక్టర్ పరీక్షలకు కూడా సిద్ధమేనని ప్రకటించారు. తిరుమల వెంకన్న, బెజవాడ దుర్గమ్మపై ప్రమాణం చేసేందుకు కూడా వెనుకాడబోనని స్పష్టం చేశారు. చంద్రబాబు, ఆయన కుటుంబ సభ్యులు తనతో పాటు ప్రమాణానికి వస్తారా? అని ఆయన నిలదీశారు. తనపై ఉద్దేశపూర్వకంగానే ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని పరోక్షంగా వ్యాఖ్యానించారు. "పైన దేవుడు ఉన్నాడు..

# డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ కు తెలుసా?

- మొదటి పేజి తరువాయి

(సిట్) విచారణపై తమకు నమ్మకం లేదని, వెంటనే సీబీఐ విచారణకు ఆదేశించాలని ఆయన డిమాండ్ చేశారు. ఈరోజు ఆయన మీడియాతో మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు.నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జనార్ధన్ పోలీసు కస్టడీ తర్వాత మాట మార్చాడని భరత్ ఆరోపించారు. ఈ నెల 6వ తేదీన విడుదల చేసిన వీడియోలో ఎవరి పేరూ చెప్పని నిందితుడు, కస్టడీ అనంతరం జోగి రమేశ్ పేరు చెప్పడం వెనుక కుట్ర ఉందని అన్నారు. మూడు నెలలుగా ఈ దందా కొనసాగుతోందని ఐపీఎస్ అధికారులే చెబుతున్నారని, అమలాపురం, పాలకొల్లు, ఏలూరు, అనకాపల్లి ప్రాంతాల్లో నకిలీ మద్యం బయటపడిందని ఆయన గుర్తుచేశారు.

అదే సమయంలో, మంత్రి నారా లోకేశ్ తీరుపై కూడా భరత్ విమర్శలు గుప్పించారు. "డేటా సెంటర్ అంటే ఏమిటో లోకేశ్ కు తెలుసా?" అని ప్రశ్నించిన ఆయన, ఈ అంశంపై మాజీ ఐటీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్‌తో బహిరంగ చర్చకు లోకేశ్ సిద్ధమా అని సవాల్ విసిరారు. అప్పటి మంత్రి అమర్‌నాథ్‌ను ఉద్దేశించి లోకేశ్ చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయని ఎద్దేవా చేశారు.చంద్రబాబు, లోకేశ్ హైదరాబాద్‌ను తామే అభివృద్ధి చేశామని డబ్బా కొట్టుకుంటున్నారని, వాస్తవానికి అభివృద్ధి అంతా దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్ రెడ్డి హయాంలోనే జరిగిందని భరత్ అన్నారు. తమ ప్రభుత్వ హయాంలో జగన్ 9 హార్బర్లకు శ్రీకారం చుట్టారని, అభివృద్ధి వికేంద్రీకరణ, పోర్టుల అభివృద్ధి వంటివన్నీ ఆయన ఆలోచనలేనని స్పష్టం చేశారు. జిందాల్ లాంటి సంస్థను రాష్ట్రం నుంచి తరిమివేయడం వల్లే ఆ సంస్థ మహారాష్ట్రలో రూ. 3 లక్షల కోట్ల పెట్టుబడులు పెడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు.తమ ప్రభుత్వ హయాంలో ఎంతో అభివృద్ధి చేశామని, అయితే దాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లి ప్రచారం చేసుకోవడంలో విఫలమయ్యామని, ఇది వాస్తవమని ఈ సందర్భంగా మార్గాని భరత్ అన్నారు.

# నకిలీ మద్యంపై ఏపీ ప్రభుత్వం ఉక్కుపాదం

- మొదటి పేజి తరువాయి

కాదో సులభంగా తెలుసుకునే వీలు కలుగుతుంది. ఇకపై రాష్ట్రంలో విక్రయించే ప్రతి మద్యం బాటిల్‌పై క్యూఆర్ కోడ్ ముద్రించడం తప్పనిసరి చేస్తూ ప్రభుత్వం నిబంధన విధించింది. మద్యం కొనుగోలు చేసినవారు తమ స్మార్ట్‌ఫోన్‌లోని 'ఎక్సైజ్ సురక్ష' యాప్‌తో ఈ క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయాల్సి ఉంటుంది. స్కాన్ చేసిన వెంటనే ఆ మద్యం బాటిల్‌కు సంబంధించిన పూర్తి వివరాలు ఫోన్ స్క్రీన్‌పై కనిపిస్తాయి. దీని ద్వారా అది ప్రభుత్వ అనుమతి పొందిన అసలైన మద్యమా లేక నకిలీదా అనేది స్పష్టంగా తెలిసిపోతుంది. ఈ టెక్నాలజీతో కల్తీ మద్యం దందాను సమూలంగా నిరోధించవచ్చని ప్రభుత్వం భావిస్తోంది.విక్రయించే మద్యం నాణ్యమైనదని ధ్రువీకరించనట్లు ప్రతి దుకాణం, బార్ల వద్ద ప్రత్యేక సూచీలు ఏర్పాటు చేయాలి. మద్యం సీసాపై సీల్, క్యాప్, హెూలోగ్రామ్, ప్రామాణికతను తనిఖీ చేయాలి. ప్రతి దుకాణం, బార్‌లో రోజువారీ మద్యం విక్రయాలకు సంబంధించిన రిజిస్టర్‌ను నమోదు చేయాలి. ఎక్సైజ్ సిబ్బంది మద్యం దుకాణాల్లో తనిఖీలు నిర్వహించాలి. తనిఖీ వివరాలను అక్కడ ఉన్న రిజిస్టర్‌లో నమోదు చేయాలి.డిపో నుండి మద్యం అందిన తర్వాత కనీసం 5 శాతం సీసాలను స్కాన్ చేయాలి. నకిలీ మద్యాన్ని గుర్తిస్తే వెంటనే ఎక్సైజ్ శాఖకు ఫిర్యాదు చేయాలి. నకిలీ మద్యం గుర్తిస్తే లైసెన్స్ రద్దు చేసి, తదుపరి విచారణ చర్యలు చేపట్టాలి. నకిలీ మద్యంపై ఫిర్యాదు చేసేందుకు పర్యవే క్షణ వ్యవస్థను అందుబాటులోకి తీసుకు రావాలి. ఫిర్యాదులను కూడా ఇరవై నాలుగు

గంటల్లోనే విచారించి నివేదించాలి.కాగా, 'ఎక్సైజ్ సురక్ష' యాప్ వినియోగంపై ప్రజలకు విస్తృతంగా అవగాహన కల్పించాలని అధికారులను ప్రభుత్వం ఆదేశించింది. ఇందులో భాగంగా రాష్ట్రంలోని అన్ని బార్లు, వైన్ షాపుల వద్ద 'ఎక్సైజ్ సురక్ష' యాప్‌ను ఎలా ఉపయోగించాలో వివరించే సమాచార బోర్డులను ఏర్పాటు చేయాలని స్పష్టం చేసింది. ఈ చర్యల ద్వారా వినియోగదారుల భద్రతకు భరోసా కల్పించడంతో పాటు ప్రభుత్వ ఆదాయానికి గండి కొడుతున్న నకిలీ మద్యం మాఫియాకు చెక్ పెట్టాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది.

# పండగ ఆఫర్లతో సైబర్ వల..

పండగ సీజన్ సమీపిస్తుండటంతో ఆన్‌లైన్ షాపింగ్ చేసే వారు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ సిటీ సైబర్ క్రైమ్ పోలీసులు హెచ్చరించారు. దీపావళి సందర్భంగా సైబర్ నేరగాళ్లు భారీ డిస్కౌంట్లు, బహుమతుల పేరుతో వినియోగదారులను ఆకర్షించి, ఆర్థికంగా మోసగిస్తున్నారని ఒక ప్రకటనలో తెలిపారు. నకిలీ ఈ-కామర్స్ సైట్లు, ప్రమాదకరమైన ఏపీకే (%ుూఖ%) ఫైల్స్, ఫిషింగ్ లింకులు, సోషల్ మీడియా ప్రకటనల ద్వారా ప్రజలను లక్ష్యంగా చేసుకుంటున్నారని పోలీసులు స్పష్టం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

### మోసగాళ్లు అనుసరిస్తున్న విధానం

సైబర్ నేరగాళ్లు పండగ వాతావరణాన్ని తమకు అనుకూలంగా మార్చుకుంటున్నారు. వాట్సాప్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్ వంటి సామాజిక మాధ్యమాల్లో ఎలక్ట్రానిక్ వస్తువులు, బహుమతులపై నమ్మశక్యం కాని ఆఫర్లతో కూడిన లింకులను సర్క్యులేట్ చేస్తున్నారు. ఈ లింక్‌లపై క్లిక్ చేయడం లేదా వారు పంపిన ఏపీకే ఫైల్స్‌ను డౌన్‌లోడ్ చేసుకోవడం ద్వారా బాధితుల ఫోన్లలోకి మాల్‌వేర్ ప్రవేశిస్తుంది. దీని సాయంతో వ్యక్తిగత, బ్యాంకింగ్ వివరాలు, క్రెడిట్/డెబిట్ కార్డు నంబర్లు, ఓటీపీలను దొంగిలించి ఖాతాలు ఖాళీ చేస్తున్నారు. కొందరు "దీపావళి గిఫ్ట్" వచ్చిందని నమ్మించి, ప్రాసెసింగ్ ఫీజు పేరుతో చిన్న మొత్తంలో డబ్బులు కట్టించుకుని, ఆ తర్వాత పెద్ద మొత్తంలో దోచేస్తున్నారు.

### నగరంలో వెలుగుచూసిన మోసాలు

కేస్ స్టడీ 1: సికింద్రాబాద్‌కు చెందిన 29 ఏళ్ల మహిళకు ఓ ప్రముఖ షాపింగ్ సైట్ ప్రతినిధులుగా నమ్మించి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. ఆమె గతంలో చేసిన కొనుగోలు వివరాలు చెప్పి, ప్రత్యేక గిఫ్ట్ ఆఫర్‌కు ఎంపికయ్యారని తెలిపారు. రూ.5,000 విలువైన వస్తువు కొనుగోలు చేసి, ఆ మొత్తాన్ని నేరుగా ఓ బ్యాంక్ ఖాతాకు పంపాలని సూచించారు. ఆ తర్వాత గిఫ్ట్‌గా రానున్న ఐఫోన్ 13 కోసం జీఎస్టీ కింద రూ.9,840 చెల్లించాలని కోరారు. వారి మాటలు నమ్మిన ఆమె, పలు దఫాలుగా మొత్తం రూ.1,40,000 బదిలీ చేసి మోసపోయారు.

కేస్ స్టడీ 2: అజంపురాకు చెందిన 69 ఏళ్ల వృద్ధుడు ఓ ఆన్‌లైన్ యాప్ కస్టమర్ కేర్ కోసం గూగుల్‌లో వెతకగా, నకిలీ నంబర్ లభించింది. దానికి కాల్ చేయగా, అవతలి వ్యక్తి వాట్సాప్‌లో ఒక ఏపీకే ఫైల్ పంపి ఇన్‌స్టాల్ చేసుకోమని చెప్పాడు. అలా చేసిన వెంటనే, మోసగాళ్లు అతని కుటుంబ సభ్యుల ఫోన్లపై రిమోట్ యాక్సెస్ సంపాదించి, వారి బ్యాంకు ఖాతాల నుంచి రూ.1,02,194 విత్‌డ్రా చేశారు.

### ప్రజలకు పోలీసుల సూచనలు

గుర్తుతెలియని వ్యక్తులు పంపే లింక్‌లను క్లిక్ చేయవద్దు, అనధికారిక ఏపీకే ఫైల్స్‌ను ఇన్‌స్టాల్ చేయవద్దు.కేవలం విశ్వసనీయ, గుర్తింపు పొందిన ఈ-కామర్స్ వెబ్‌సైట్ల నుంచే కొనుగోళ్లు చేయాలి.అపరిచిత లింకులు, పోర్టళ్లలో మీ బ్యాంకింగ్, కార్డు వివరాలను ఎట్టిపరిస్థితుల్లోనూ నమోదు చేయవద్దు.బహుమతులు, రివార్డులు, లక్కీ డ్రాల పేరుతో వచ్చే కాల్స్, మెసేజ్‌లకు స్పందించవద్దు.అన్ని ఆన్‌లైన్ బ్యాంకింగ్, షాపింగ్ ఖాతాలకు టూ-ఫ్యాక్టర్ అథెంటికేషన్ (2FA) ఎనేబుల్ చేసుకోండి.

ఒకవేళ ఎవరైనా సైబర్ మోసానికి గురైతే, ఏమాత్రం ఆలస్యం చేయకుండా జాతీయ సైబర్ క్రైమ్ హెల్ప్‌లైన్ నంబర్ 1930 కు కాల్ చేయాలని లేదా www.cybercrime.gov.in వెబ్‌సైట్‌లో ఫిర్యాదు చేయాలని పోలీసులు సూచించారు. తక్షణమే స్పందిస్తే మోసపూరిత లావాదేవీలను నిలిపివేసి, నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని తెలిపారు. ఈ నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని హైదరాబాద్ పోలీస్ కమిషనర్ వీసీ సజ్జనార్ సూచించారు.

# చీడిపాలెం కూడలి వద్ద ముమ్మర వాహన తనిఖీలు



**కొయ్యూరు,పెన్ పవర్ అక్టోబర్ :15 :** మండలంలోని చీడిపాలెం జంక్షన్ వద్ద మంప ఎస్సై కే.శంకరరావు ఆధ్వర్యంలో బుధవారం ముమ్మరంగా వాహన తనిఖీలు నిర్వహించారు. పోలీసు ఉన్నతాధికారుల ఆదేశాలతో గంజాయి నిర్మూలనే ధ్యేయంగా ఎక్కడికక్కడ తనిఖీలు చేపడుతున్నట్టు ఎస్సై తెలిపారు. ప్రతి వాహనాన్ని నిలిపివేసి, క్షుణ్ణంగా తనిఖీ చేసి విడిచి పెట్టారు. ఎవరైనా గంజాయి రవాణాకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. గంజాయి సాగు, రవాణాకు దూరంగా ఉండాలన్నారు

పెన్ పవర్
ఉత్తరాంధ్ర
శ్రీకాకుళం। మన్యం। విజయనగరం। విశాఖపట్నం । అనకాపల్లి। అల్లూరి జిల్లా

# బూడిద గడ్డ వాగుపై వంతెన నిర్మించండి సార్...!

## జిల్లా కలెక్టర్ ని కోరిన యు చీడి పాలెంపంచాయితీ ప్రజలు...

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్: 15:**అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ గారి పర్యటన లో భాగంగా రంపచోడవరం డివిజన్ పరిధిలోగల అడ్డతీగల మండలం వీరవరం పంచాయతీలో చాకిరేవుల గ్రామంలో అధిఖర్మయోగి అభియాన్ కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పల్లెనిద్ర చేశారు.

ఇందులో భాగంగా ఈ గ్రామానికి ఆనుకొని బోర్డర్ లో ఉన్నటువంటి కొయ్యూరు మండలం యు చీడిపాలెం పంచాయితీ సర్పంచ్ ఆధ్వర్యంలో చీడిపాలెం,గొట్టెలపాడు, కంపుమామిడి గ్రామాల ప్రజలు కలెక్టర్ ని మర్యాదపూర్వకంగా కలిసి గొట్టెలపాడు గ్రామంలో ఉన్నటువంటి బూడిదగడ్డ వాగు పై నిర్మాణం కొరకు రిప్రెజెంటేషన్ ఇవ్వడం జరిగినది,

ఈ బిడ్జి కీ సంభందించి గత మూడు సంవత్సరాల క్రితం రెండు కోట్ల రూపాయలు, అలాగే పంచాయితీలో ఈదులబంద, గొందికోట మధ్యలో వాగుకి కూడా రెండు కోట్లతో నిధులు మంజూరయ్యాయాని, కానీ ఇప్పటికి ఎటువంటి నిర్మాణ పనులు చేపట్టలేదని, ఈ బిడ్జీ లు నిర్మాణం గనుక జరిగితే దాదాపుగా ముప్పై గ్రామాల ప్రజలకు



రవాణా సౌకర్యం సులభతరం అవుతుందని, ఈ సమస్య కారణంగా వర్షకాలంలో నాగులు వల్ల చాలా ఇబ్బందులు పడుతున్నామని స్థానిక సర్పంచ్ రమేష్ కలెక్టర్ కి వివరించారు. ఈ కార్యక్రమంలో మూడు గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# అల్లూరి జిల్లా "రింతాడ" కేంద్రంగా భారీ ఎత్తున బియ్యం అక్రమ రవాణా.!



### 20 బస్తాల బియ్యం పట్టుకున్న విజిలెన్స్ రెవెన్యూ అధికారులు

### సివిల్ సప్లై అధికారుల పర్యవేక్షణ లోపం

### యదేచ్చగా మధ్య దళారుల బియ్యం అక్రమ రవాణా!

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్, అక్టోబర్ 15 :** అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని రింతాడ కేంద్రంగా భారీ ఎత్తున పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా జరుగుతుంది. ఇక్కడ ఉన్న కొందరు మైదాన ప్రాంత వ్యాపారులు చుట్టుపక్కల గ్రామాల నుండి బియ్యాన్ని సేకరించి మైదాన ప్రాంతాలకు తరలించి అధిక ధరలకు వికరిస్తున్నారు. ఈ విషయం తెలిసిన విజిలెన్స్ అధికారులు ఆకస్మికంగా దాడులు జరిపి సుమారు 1000 కేజీల బియ్యాన్ని ఒక వ్యాపారి వద్ద స్వాధీనం చేసుకుని దగ్గరలోని జిసిసి డిపో కి అప్పగించారు.అయితే ఈ వ్యవహారంలో రెవెన్యూ సివిల్ సప్లై అధికారులు సక్రమంగా తమ విధులను నిర్వహించకపోవడం వలన మండలంలో భారీ ఎత్తున రింతాడ కేంద్రం కాదు పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా కొనసాగుతుందని ఇది గత కొంతకాలంగా ఈ ప్రాంతంలో జరుగుతుందని తెలిసింది. రింతాడ ప్రాంతానికి చెందిన కొందరు వ్యాపారులు ఈ పిడిఎఫ్ బియ్యం అక్రమ రవాణా చేపడుతున్నారని వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మారుమూల గ్రామాల నుండి సేకరించిన ఈ పిడిఎఫ్ బియ్యాన్ని దగ్గరలోని రైస్ మిల్ వ్యాపారులకు రింతాడకు చెందిన వ్యాపారులు అధిక ధరలకు విక్రయిస్తున్నారని తెలిసింది. ఇప్పటికైనా రెవెన్యూ సివిల్ సప్లై అధికారులు చర్యలు తీసుకుని బియ్యం అక్రమ రవాణా చేస్తున్న వారిపై కఠినంగా చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# యువతకు భవిష్యత్తు కూటమి తోనే

- విశాఖలో 15 మిలియన్ డాలర్లతో గూగుల్ భారీ పెట్టుబడి
- సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి బొండా జగన్నాథం జగన్





**కూర్మాన పాలెం పెన్ పవర్, అక్టోబర్ 15**

మహా విశాఖ నగర పాలక సంస్థ 87వ వార్డ్ పరిధి వడ్లపూడిలో రాష్ట్ర కార్యదర్శి స్థానిక వార్డ్ కార్పొరేటర్ బోండా జగన్నాధం ఆధ్వర్యంలో సూపర్ జీఎస్టీ - సూపర్ సేవింగ్స్ పై అవగాహనా సదస్సు ఎర్పాటు చేయడం జరిగింది.ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ దేశ ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సర్కార్ జీఎస్టీ తగ్గించడంతో.దాని ప్రయోజనాలను రాష్ట్ర ప్రజలకు తెలియజెప్పాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నిర్ణయించరని అన్నారు.కొన్ని వస్తువులపై ట్యాక్స్ తగ్గించడం వల్ల దేశ ప్రజలకు భారీగా ప్రయోజనం చేకూరుతుందని అన్నారు. అనంతరం . గూగుల్ సంస్థ వారు 15 బిలియన్ డాలర్లతో డేటా సెంటర్ ఏర్పాటు చేయడం వల్ల యువతకు భారీ సంఖ్యలో ఉద్యోగాలుగా కల్పించ గలరని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు సిరిసిపల్లి కనకరాజు,బొడ్డేటి సత్తిబాబు, ఆనంద్ కుమార్, ద్రోణాద్రి అప్పలనాయుడు, సిరిసిపల్లి అప్పలరాజు, కర్రి కృష్ణ, వై నాగేశ్వరరావు, కోరుకొండ కళ్యాణ్ చక్రవర్తి, కోరుకొండ శ్రీధర్, సుందర్ సునీల్, సన్యాసిరావు, బొండా అప్పలనాయుడు,మరిసా శ్రీను, డ్వాక్రా సీఈఓ, ఆర్ పి, డ్వాక్రా మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# విద్యార్థుల భవిష్యత్తు బలోపేతానికి విద్యే ఆయుధం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్





### కేఎల్ యూనివర్సిటీ బి.ఎ,ఐ.ఏ.ఎస్ విద్యార్థులతో మాటామంతి

**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 15 :**విద్యార్థులు సమాజ మార్పుకు నాంది పలకా లని, చదువు ద్వారా దేశాభివృద్ధికి తోడ్పడాలని విశాఖ దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే వంశీకృ ష్ణ శ్రీనివాస్ పిలుపునిచ్చారు.విజయవాడలోని కేఎల్ యూనివర్సిటీ బి.ఏ,ఐ.ఏ.ఎస్ విద్యార్థు లు స్టడీ టూర్‌లో భాగంగా విశాఖపట్నం విచ్చేసి ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్‌ను మర్యాదపూర్వ కంగా కలిశారు. ఈ సందర్భంగా నిర్వహించిన మాటామంతి కార్యక్రమంలో ఎమ్మెల్యే విద్యార్థు లతో ఆత్మీయంగా మాట్లాడారు.విద్యార్థుల భవిష్యత్తు, ఉన్నత విద్య ప్రాధాన్యత, సామా జిక బాధ్యత, నాయకత్వ లక్షణాలు వంటి అంశాలపై ఎమ్మెల్యే ప్రేరణాత్మకంగా మాట్లాడా రు. సమాజ అభివృద్ధిలో యువత కీలకపాత్ర పోషించాలని సూచించారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం యువత కోసం అమలు చేస్తున్న పథకాల గురించి వివరించారు.

ఈ కార్యక్రమంలో కేఎల్ యూనివర్సిటీ బి.ఎ, ఐ.ఏ.ఎస్. విభాగాధిపతి డాక్టర్ కె. అనిల్‌కు మార్, అధ్యాపకులు డాక్టర్ జి. వెంకటేశ్వర్లు, జనసేన యువనేత డాక్టర్ శ్రీనివాస్ పాల్గొన్నారు. విద్యార్థులు, అధ్యాపకులు ఈ ఆత్మీయ సమావేశం కోసం ఎమ్మెల్యే వంశీకృష్ణ శ్రీనివాస్ కి కృతజ్ఞతలు తెలిపారు.



# జిల్లాలో మత్తు పదార్థాల నిర్మూలనకు సమగ్ర చర్యలు

## కలెక్టర్, పోలీసు కమిషనర్ సమీక్ష

**విశాఖ దక్షిణం,పెన్ పవర్ ,అక్టోబర్ 15** :విశాఖపట్నం జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందర్ ప్రసాద్,, జిల్లా పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి, ఆధ్వర్యంలో కలెక్టర్ కార్యాల యంలో జిల్లా స్థాయి సమన్వయ సమావేశం ఎన్‌కార్డ్ సమావేశం నిర్వహించారు.

ఈ సమావేశం ప్రధాన లక్ష్యం జిల్లాలో గంజాయి, సింథటిక్ మత్తు పదార్థాలు మరియు ఇతర మాదక ద్రవ్యాల రవాణా, వ్యాప్తిని పూర్తిగా అరికట్టడం.సమావేశంలో రెవెన్యూ, పోలీస్, మాదకద్రవ్య నియంత్రణ శాఖ ఎన్‌సీబీ, విద్యా, కస్టమ్స్, పోర్ట్, రైల్వే, రవాణా తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు. అధికారులు మత్తు పదార్థాల వ్యాపారం మూలాలను నిర్మూలించేం దుకు సమన్వయ చర్యలు చేపట్టాలని నిర్ణయిం చారు.పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులలో అవగాహన కల్పించేందుకు ఈగిల్ బృందాలు మరియు ఈగిల్ క్లబ్బులు ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. విద్యార్థులలో మత్తు పదా ర్థాలపై అవగాహన పెంచడమే ఈ కార్యక్రమాల ఉద్దేశ్యం అని తెలిపారు.

పోలీసు కమిషనర్ డాక్టర్ శంఖబ్రత బాగ్చి మాట్లాడుతూ నగరంలోని వ్యసన విముక్తి కేంద్రాలు సమర్థవంతంగా పనిచేయేలా పర్యవే క్షణ బలోపేతం చేయాలని సూచించారు. అదేవిధంగా నగర రైల్వే స్టేషన్ల వద్ద లగేజీ పరిశీలన యంత్రాలు ఏర్పాటు చేయడం, నిర్మానుష్య ప్రదేశాల్లో పొదలు తొలగించడం, తగిన లైటింగ్ ఏర్పాట్లు, అనుమానాస్పద ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు వంటి చర్యలు చేపట్టాలని సూచించారు.

ఈ సమావేశంలో పాల్గొన్న అధికారులు డ్రగ్ వ్యసనం నిరోధానికి సమన్వయంగా కృషి చేయాలని, జిల్లాను మత్తు రహితంగా నిలిపేం దుకు ప్రజల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తీర్మానించారు.

# ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి గా పాంగి మత్స్య కొండ బాబు

**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 15 :**బుధవారం ఆత్మ నిర్భర భారత్ సంకల్ప అభియాన్ హుకుంపేట మండల ఇంచార్జి గా బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి పాంగి మత్స్య కొండ బాబు నియమితులయ్యారు, మంగళవారం పాడేరు లో నిర్వహించిన జిల్లా కార్యసాల లో ఇంచార్జి బాధ్యతలు బీజేపీ జిల్లా అధ్యక్షులు మఠం శాంత కుమారి, అరకు పార్లమెంట్ ఇంచార్జి పుట్ట గంగయ్య ప్రకటించారు,మత్స్య కొండ బాబు తో పాటు హుకుంపేట మండల సహకార బ్యాంకు డైరెక్టర్ వంతల గాసన్న, అరకు మార్కెట్ కమిటీ డైరెక్టర్ జన్ని చిన్న తల్లి నీ సభ్యులు గా నియమించారు, ఈ సందర్బంగా ఆత్మ నిర్భర భారత్ అభియాన్ ఇంచార్జి పాంగి మత్స్య కొండ బాబు మాట్లాడుతూ స్వదేశీ వస్తువుల వినియోగంతో దేశ ఆర్థిక సుస్థిరత, దేశ బలోపేతం, చేతి వృత్తిదారులకు కలిగే భరోసా గురించి మండలంలోని కళాశాల, పాఠశాలలు, పంచాయతీ గ్రామాలలో మండల అధ్యక్షులు, మండల నాయకులతో కలిసి విస్తృత ప్రచారం అవగాహనా కల్పించడం జరుగుతుంధని పేర్కొన్నారు,గౌరవ ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ పిలుపు మేరకు సెప్టెంబర్ 25 పండిట్ దీన్ దయల్ ఉపాధ్యాయ జయంతి సందర్బంగా ప్రారంభం అయినా ఈ కార్యక్రమం లో ప్రతి ఇంటా స్వదేశీ –ఇంటింటా స్వదేశీ నినాదం తో డిసెంబర్ 25 దివంగత ప్రధాన మంత్రి అటల్ బీహార్ వాజ్ పాయ్ గారి జయంతి వరకు కార్యక్రమం మండలం లో కొనసాగుతుందని అన్నారు,మండల నాయకులు, కార్యకర్తలు ఈ కార్యక్రమం లో భాగస్వామ్యం అయ్యి కార్యక్రమం విజయవంతం చెయ్యడానికి కృషి చెయ్యాలని ఒక ప్రకటన లో కోరారు.



# బిజెపి నియంతృత్వ పోకడలు ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు.

- కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు.



**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్ 15 పెన్ పవర్.**ఓట్ చోర్.గద్ది ఛోడ్ కాంగ్రెస్ పార్టి దేశ వ్యాప్త ఉద్యమంలో భాగంగా,కురుపాం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సంతకాల సేకరణ కార్యక్రమం బుధవారం గుమ్మలక్ష్మీపురం మండల కేంద్రం వద్ద గల వైఎస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహం వద్ద చేపట్టారు.ఈ కార్యక్రమంలో పాల్గొన్న కురుపాం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ కో–ఆర్డినేటర్ అడ్డాకుల చిన్నారావు మాట్లడుతూ.కేంద్రంలో గల నరేంద్ర మోడీ–అమిత్ షా,రాజేంద్రనాథ్ ల సమక్షంలో గల త్రిసభ్య కమిటీ సారథ్యంలోనే బిజెపి ప్రభుత్వం కులములు–మతములంటూ,విభజించు–పాలించు అజెండాతో ముందుకు సాగుతోందని,ఈ వైఖరి ప్రజాస్వామ్య విలువలకు గొడ్డలి పెట్టు వంటిదని ఆందోళన వ్యక్తపరిచారు.కాగా,విశాఖ ఉక్కు,అనంతగిరి,బొడ్డవరం వంటి గిరిజన ప్రాంతాలలో పవర్ ప్లాంట్స్ నిర్మాణాల పేరిట విలువైన సంపదను కార్పొరేట్ పెద్దలు అనిల్ అంబానీ,ముఖేష్ అంబానీ లకు దోచి పెట్టేలా గిరిజన చట్టాలను సైతం సవరణల పేరిట హక్కులను హరిస్తుందని ఆయన మండిపడ్డారు.ఇందుకు రాష్ట్రంలో గల కూటమి ప్రభుత్వ అధినేత సీఎం చంద్రబాబు సైతం ప్రధాని మోదీ అడుగులకు మడుగులొత్తుతున్నారని,ఈ నియంతృత్వ పోకడలను అడ్డుకునేలా ఆల్ ఇండియా కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు రాహుల్ గాంధీ–ఖర్గే లా నాయకత్వంలో సాగిస్తున్న పోరాటానికి అన్ని వర్గాల ప్రజలు చేయూతనివ్వాలని ఈ సందర్భంగా చిన్నారావు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో కురుపాం,గుమ్మలక్ష్మీపురం మండల కాంగ్రెస్ అధ్యక్షులు మీసాల ఫ్రాన్సిస్,కోలక జయరాం,పలువురు కాంగ్రెస్ ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

# దీపావళి బాణసంచా విక్రయానికి అనుమతులు తప్పనిసరి: సీఐ వరప్రసాద్



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 15:** దీపావళి పండుగ సందర్భంగా బాణసంచా విక్రయం కోసం దుకాణదారులు తప్పనిసరిగా సంబంధిత శాఖల నుండి అనుమతులు పొందాలని గూడెం కొత్త వీధి సీఐ వరప్రసాద్ హెచ్చరించారు.అక్రమంగా అనుమతులు లేకుండా బాణసంచా విక్రయం జరిపితే సంబంధిత వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఆయన స్పష్టం చేశారు. ప్రజల భద్రత దృష్ట్యా ప్రభుత్వం నిర్దేశించిన నిబంధనలు, భద్రతా ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని సూచించారు. బాణసంచా అమ్మకందారులు ముందుగానే అనుమతులు పొందడం ద్వారా ఎటువంటి ఇబ్బందులు ఎదుర్కోకుండా చట్టబద్ధంగా విక్రయాలు జరపవచ్చని సీఐ వరప్రసాద్ తెలిపారు.

## అధికారుల ఆదేశాల కాఫీ రైతులకు నష్టపరిహారం చెల్లింపు!

- రిలే నిరాహార దీక్షను విరమించుకోవాలన్నా ఎమ్మార్వో
- నష్టపరిహారం తగ్గింపుతో ఆందోళనలో రైతులు




**గూడెం కొత్త వీధి, పెన్ పవర్,అక్టోబర్ 15:** పెదవలస–రంపుల ప్రాంతాల్లో ఎన్ హెచ్ 516ఈ రహదారి నిర్మాణం కారణంగా తమ కాఫీ తోటలను కోల్పోతున్న కాఫీరైతులు గత కొద్ది రోజులుగా చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరం వద్దకు గూడెం కొత్త వీధి తహసీల్దార్ హెచ్ అన్నాజీ రావు వెళ్లి రైతులతో మాట్లాడారు.గత నెల 8వ తేదీన ఇచ్చిన హామీ మేరకు ఐటీడీఏ పీవో పాడేరు వారు రైతుల కాఫీ మొక్కలు,చెట్ల నష్టపరిహారం చెల్లింపుకు సంబంధించి డిమాండ్ నోటీసులను రైజ్ చేసి, నేషనల్ హైవేస్ అధికారులకు పంపించారు. ఈ మేరకు త్వరలోనే రైతులకు పరిహారం చెల్లింపులు జరగనున్నాయని వెల్లడించాయి.ఈ పరిణామాల నేపథ్యంలో, సదరు విషయాన్ని రైతులకు తెలియజేసి, నిరాహార దీక్షను విరమించుకోవాలని తహసీల్దార్ విజ్ఞప్తి చేశారు. రహదారి నిర్మాణం వలన భూములు, కాఫీ తోటలు కోల్పోయిన రైతుల సమస్య పరిష్కార దిశగా అడుగులు వేయడం జరిగిందని తెలిపారు. అయితే కాఫీ తోటల రైతులకు నష్టపరిహారం గతంలో ప్రకటించిన మాదిరిగా కాకుండా నష్టపరిహారం తగ్గించటంతో రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వాణిజ్య పంట అయిన కాఫీ మొక్కలకు తక్కువ పరిహారం అందించటం భావ్యం కాదని రైతులు వాపోతున్నారు.ఈ కార్యక్రమంలో కాఫీ తోటలను కోల్పోతున్న పెదవలస చాపరాతి పాలెం గ్రామస్తులు,రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# బురదలో దిగబడిపోయిన ఎరువుల లారీ



**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ :15** మండలంలోని కొమ్మిక వెళ్లే రహదారి అధ్వానంగా తయారైంది. ఈమధ్య కురిసిన వర్షాలకు రహదారి ఎక్కడికక్కడ గుంతలు ఏర్పడి, బురదమయంగా మారిందని స్థానికులు తెలిపారు. బుధవారం కొమ్మిక రైతు సేవా కేంద్రానికి యూరియా ఎరువు తరలిస్తున్న లారీ రహదారి మధ్యలో కూరుకుపోయింది. దీంతో తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. స్థానికుల సహకారంతో లారీని బయటకు లాగేటందుకు ప్రయత్నాలు చేస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు చొరవ తీసుకొని రహదారి మరమ్మతులు చేపట్టాలని గ్రామస్తులు కోరుతున్నారు.

# జీఎస్టీ సవరణతో ప్రజలకు మేలు

## జీఎస్టీ సవరణతో పెరిగిన అమ్మకాలు మరియు కొనుగోళ్లు



**పెన్ పవర్ హుకుంపేట అక్టోబర్ 15:** అల్లూరి సీతారామరాజు జిల్లా హుకుంపేట మండలం మండల కేంద్రంలో గల మెయిన్ రోడ్డులో ఉన్న అన్ని కిరాణా షాపులు లకు జీఎస్టీ సవరణతో ఉన్న సూచికలు ఏర్పాటు చేయాలని మరియు జరిగిన మేలు ని వివరించారు జీఎస్టీ సవర్ణలతో అన్ని తరగతుల వారికి బహుళ ప్రయోజనం ఏ వస్తువుకి ఎంత మేరకు జీఎస్టీ రూపంలో ప్రజలకు ప్రయోజనం చేకూరుస్తుందని తెలియజేశారు ఈ సందర్భంగా హుకుంపేట తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శతక బొంజు బాబు మాట్లాడుతూ జీఎస్టీ సవరణల వల్ల పేద మధ్యతరగతి ప్రజలకు అత్యధిక ప్రయోజనం కలిగిందన్నారు గత వైఎస్ఆర్ కాంగ్రెస్ ప్రభుత్వంలో గతంలో 17 రకాల జీఎస్టీ స్లాబుతో ప్రజలకు తీవ్ర ఇబ్బంది గురి చేసింది కానీ ఈరోజు ప్రజల కష్టాలను తెలుసుకొని టీడీపీ ప్రభుత్వం జీఎస్టి సవరణలకు శ్రీకారం చేపట్టింది కేవలం రెండే రెండు స్లాబులకు తీసుకొచ్చి ప్రజలకు మేలు చేస్తుందన్నారు ముఖ్యంగా మధ్యతరగతి పేద ప్రజలకు ఉపయోగించే ఎక్కువ వస్తువులపై జీఎస్టి ఐదు శాతనికి తీసుకొచ్చారు నిత్యవసర సరుకులను కూడ ఐదు శాతం లేదా జీరో జీఎస్టీ కి తెచ్చారని ప్రజలందరికీ ఉపయోగపడే మెడిసన్ ఐదు శాతం స్లాబ్లతో ఉంచారని లేదా కొన్నింట్లోకి జీఎస్టి లేకుండా చేసిన ఘనత ఈ టిడిపి ప్రభుత్వం దక్కుతుందన్నారు ఈ యొక్క కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు కార్యకర్తలు భారీగా పాల్గొని ప్రతి ఒక్క కిరాణా షాప్ లకు, మెడికల్ షాపులకు అవగాహన కల్పించారు ఎక్కువ రేటుకి అమ్మకూడదని షాపు యాజమాన్యానికి హెచ్చరించడం జరిగింది ఇందులో భాగంగా బాకూరు సర్పంచ్ బాకురు వెంకటరమణ రాజు పాడి బాలన్న, కమ్మిడి రాంబాబు, లక్కీ నాగేశ్వరావు మజ్జి పట్టే బోయిని. శంకర్ నాయుడు గాసన్న తామర్ల సుబ్బారావు కుడేలి నూకరాజు కొర్ర నాగు మాతే అప్పలకొండ సిదరి లచ్చన్న ఏడే చిట్టిబాబు కొర్ర.వాసుదేవ్ సంతోష్ కుమార్ పరదాని సురేష్ కుమార్, దలై లక్ష్మణ్,, బొడ్డ.శ్యాం తదితరులు పాల్గొన్నారు

# కాకినాడలో రెండు స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్లు రద్దు

## జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు చర్యలు - డా. జి. నరసింహా నాయక్

**కాకినాడ, పెన్ పవర్,అక్టోబర్ 15:**జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కాకినాడ జిల్లాలోని రెండు అల్ట్రాసౌండ్ స్కానింగ్ సెంటర్లపై వచ్చిన ఆరోపణల నేపథ్యంలో వాటి పీసీ %ూ% పి ఎన్ డి టి చట్టం, 2000 ప్రకారం నమోదులను రద్దు చేసినట్లు జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. జి. నరసింహా నాయక్ తెలిపారు.రద్దు చేయబడిన స్కానింగ్ సెంటర్లు:1.డా. పి. నమ్రతా, యూ.ఎస్, ఉమెన్ కేర్ సెక్యూరిటీ క్లినిక్ , డోర్ నెంబర్ 2-24-6/1, శ్రీనగర్, జన్మభూమి పార్క్ సమీపంలో, కాకినాడ %-% పిసి అండ్ పి ఎన్ డి టి రిజి. నెం: 541.2.డా. ఐ. వెంకట రత్నం, వెంకటేశ్వర స్కాన్ సెంటర్,6-1-11, నూకలమ్మ దేవాలయం సమీపం, జవహర్ స్ట్రీట్, కాకినాడ %-%పిసి%ూ% పి ఎన్ డి టి రిజి. నెం: 5ఈ రెండు స్కానింగ్ సెంటర్ల రిజిస్ట్రేషన్లు అక్టోబర్ 14, 2025 నుండి రద్దు అమలులోకి వచ్చినట్లు తెలిపారు.డా. నరసింహా నాయక్ మాట్లాడుతూ, గర్భస్థ శిశు లింగ నిర్ధారణ పరీక్షలు చట్టవ్యతిరేకమని హెచ్చరించారు. ఈ విధమైన చట్టవిరుద్ధ కార్యకలాపాలు చేస్తున్న స్కానింగ్ కేంద్రాలు, నమోదు కాని డయాగ్నోస్టిక్ సెంటర్లు లేదా అర్హత లేని వైద్యుల గురించి సమాచారం లభించిన పక్షంలో, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. పౌరులు ఈ వివరాలను టోల్ ఫ్రీ నంబర్: 1800-425-3355 లేదా వాట్సాప్ నంబర్: 9494113365 ద్వారా తెలియజేయవచ్చని ఆయన సూచించారు.జిల్లాలో పి సి పి ఎన్ డి టి యాక్ట్ మరియు ఏఆర్టి సరోగసీ యాక్ట్ చట్టాలను కఠినంగా అమలు చేయడంలో ఆసుపత్రుల యజమానులు, డయాగ్నోస్టిక్ సెంటర్ల నిర్వాహకులు ప్రభుత్వం సూచనలను పాటిస్తూ సహకరించాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి విజ్ఞప్తి చేశారు.

# ఇళ్ల నిర్మాణాలు వేగవంతం చేయాలి...!



## హౌసింగ్ పీడీ బాబు నాయక్ సూచన

**కొయ్యూరు, పెన్ పవర్ అక్టోబర్ :15:**పీఎం జన్ మన్ ఇళ్ల నిర్మాణాలు త్వరితగతిన పూర్తి చేయాలని హౌసింగ్ పీడీ బాబు నాయక్ లబ్దిదారులకు సూచించారు. బుధవారం ఆయన కొయ్యూరు మండలంలోని డౌనూరు పంచాయతీ బచ్చింత గ్రామంలో హౌసింగ్ ఏఈ పొత్తూరు ఉమామహేశ్వరరావు, వర్క్ ఇన్స్పెక్టర్ గిరీశ్ తో కలిసి పర్యటించారు. నిర్మాణంలో ఉన్న ఇళ్లను పరిశీలించారు. అనంతరం లబ్ధిదారులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. నిర్మాణాలు వేగవంతం చేయాలని, బిల్లులు వెంటనే చెల్లిస్తామని లబ్ధిదారులకు తెలిపారు.

# కల్తీ మద్యం విషప్రచారంతో జగన్ ప్రజలను తప్పుదారి పట్టించే ప్రయత్నం చేస్తున్నాడు : కిడారి శ్రావణ్ కుమార్



**పాడేరు,పెన్ పవర్,అక్టోబర్ 15:**కల్తీ మద్యం ఘటనలపై జగన్ చేస్తున్న విషప్రచారం తన స్వప్రయోజనాలు, కుత్సిత రాజకీయాల్లో భాగమని రాష్ట్ర గిరిజన సహకార సంస్థ చైర్మన్, మాజీ మంత్రి, అరకు పార్లమెంట్ అధ్యక్షులు కిడారి శ్రావణ్ కుమార్ గారు తీవ్రంగా విమర్శించారు. జగన్మోహన్ రెడ్డి తన ఐదేళ్ల పాలనలో రైతు, రైతుకూలీలు, నిరుద్యోగుల ఆత్మహత్యలపై ఒక్కసారైనా స్పందించలేదని ఆయన ప్రశ్నించారు. 2022లో జంగారెడ్డిగూడెంలో జరిగిన కల్తీ మద్యం మరణాలపై కూడా జగన్ ఎటువంటి చర్యలు తీసుకోలేదని, అసెంబ్లీలో ఆ మరణాలను సహజ మరణాలుగా చూపించి ప్రజలను మోసం చేశాడని ఆయన అన్నారు. తన స్వప్రయోజనాల కోసం జగన్ ప్రతి అంశాన్ని రాజకీయం చేస్తూ ప్రజలను తప్పుదారి పట్టిస్తున్నాడని, అయితే ప్రస్తుత కూటమి ప్రభుత్వం ప్రజల సంక్షేమానికి ప్రాధాన్యం ఇస్తోందని ఆయన పేర్కొన్నారు. ప్రజలకు హాని చేసే ఏ ఘటన జరిగినా, ప్రభుత్వం వేగంగా స్పందిస్తోందని ఆయన అన్నారు. తాజాగా అన్నమయ్య జిల్లా ములకలచెరువు కల్తీ మద్యం ఘటనపై ప్రభుత్వం తక్షణ చర్యలు తీసుకుందని, 14 మంది ప్రమేయం ఉన్నట్లు గుర్తించి 10 మందిని అరెస్ట్ చేసిందని తెలిపారు. ఆరోపణలు ఎదుర్కొంటున్న నేతలపై ప్రభుత్వం స్వయంగా దర్యాప్తు ఆదేశించి, వారి పేర్లు బయటకు రావగానే పార్టీ వారిని సస్పెండ్ చేసిందని ఆయన గుర్తుచేశారు. జగన్ తన అవకాశవాద, విద్వేష రాజకీయాలు వదలకుండా ప్రజలను తప్పుదారి పట్టించేందుకు ప్రయత్నించడం విచారకరమని ఆయన మండిపడ్డారు. ప్రజల ప్రాణాలను బలి తీసుకున్న జగన్ పాలనను చరిత్ర ఎప్పటికీ క్షమించదని ఆయన అన్నారు.

# వికలాంగుడికి వీల్ చైర్ పంపిణీ చేసిన దుమంతి సత్యనారాయణ



**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 15:** అల్లూరి జిల్లా గూడెం కొత్త వీధి గ్రామ పంచాయతీ పరిధిలోని పనసపల్లి గ్రామానికి చెందిన కొర్ర బాలయ్య ప్రమాదంలో రెండు కాళ్లు విరిగిపోవడంతో మంచానికే పరిమితమయ్యాడు.ఈ విషయం తెలుసుకున్న గ్రామస్థుడు కొరాబు కన్నబాబు విజ్ఞప్తి మేరకు, గూడెం కొత్త వీధి మండల డిప్యూటీ తహసిల్దార్ దుమంతి సత్యనారాయణ బుధవారం బాలయ్యకు వీల్ చైర్‌ను అందజేశారు.ఈ కార్యక్రమంలో వీఆర్వో అశోక్ గ్రామస్థులు కోరాబు కన్నబాబు, లక్ష్మణరావు తదితరులు పాల్గొన్నారు. వికలాంగుడికి వీల్ చైర్ అందజేయడం ద్వారా తన ఉదారతను చాటుకున్న డిప్యూటీ తహసిల్దార్ సత్యనారాయణకు గ్రామస్థులు అభినందనలు తెలిపారు.

# బధిరులకు సైన్ లాంగ్వేజ్ ద్వారా నైపుణ్యం




జాయింట్ కలెక్టర్ %�…% ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ



పాడేరు, పెన్ పవర్,అక్టోబర్ 15: విభిన్న సామర్థ్యాలు కలిగిన వ్యక్తులను, ముఖ్యంగా వినికిడి లోపం ఉన్న వారిని, నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తీర్చిదిద్దడం ఎంతైనా అవసరమని జాయింట్ కలెక్టర్ %ఐ% ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ అన్నారు. సమాజంలో బధిరుల కోసం ప్రత్యేకమైన సైన్ లాంగ్వేజ్ ఉంటుందని, వారిని పూర్తి నైపుణ్యం కలిగిన వ్యక్తులుగా తయారు చేయవచ్చని బుధవారం స్థానిక కాఫీ క్లబ్ లో నిర్వహించిన జాతీయ ప్రపంచ సంకేతిక దినోత్సవ కార్యక్రమానికి జాయింట్ కలెక్టర్ %ఐ% ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ %ఐ% ప్రాజెక్ట్ అధికారి తిరుమణి శ్రీపూజ మాట్లాడుతూ సైన్ లాంగ్వేజ్ అనేది ఒక నాట్యం లాంటిదని వివరించారు. పూర్వకాలంలో భరతనాట్యంలో మాటలు లేకుండా, కేవలం ముఖ కవళికలు, చేతుల సంజ్ఞల ద్వారానే మహాభారతం, రామాయణం వంటి కథాంశాలను చెప్పేవారని ఉదహరించారు. సైన్ లాంగ్వేజ్‌కు యూనిఫామ్ లాంగ్వేజ్ ఉందని, ఇది ఒక ఆర్టిస్టిక్ టాలెంట్ అని, ఆసక్తి ఉన్నవారు దీనిని నేర్చుకోవచ్చన్నారు.

సినీ రంగంలో వినికిడి, మాట లోపం ఉన్న నటి అభినయను ఉదాహరణగా పేర్కొన్నారు. ఆమె 'సీతమ్మ వాకిట్లో సిరిమల్లె చెట్టు' వంటి సినిమాల్లో అద్భుతంగా నటించారని తెలిపారు. ఆర్టిస్టిక్ ఫీల్డ్‌లో ఆసక్తి ఉన్నవారికి కాంటాక్ట్‌లు ఏర్పాటు చేయడానికి తాము బాధ్యత తీసుకుంటామని వక్త హామీ ఇచ్చారు.

ఉపాధి అవకాశాల గురించి మాట్లాడుతూ, కొన్ని ప్రముఖ సంస్థలైన కేఎఫ్‌సీలు, మెక్‌డొనాల్డ్స్ వంటివి కంప్లీట్‌గా సైన్ లాంగ్వేజ్ బేస్డ్‌గా డెలివరీలు, ఆర్డర్స్ తీసుకుంటున్నాయని తెలిపారు. ఈ తరహా విధానాన్ని ఐటీడీఏ ప్రాంతంలో కూడా ఏర్పాటు చేసేందుకు ఆసక్తి ఉంటే, సైన్ లాంగ్వేజ్ ఆధారంగా ఆర్డర్లు ఇవ్వడం, తీసుకోవడం వంటి కార్యకలాపాలను నిర్వహించవచ్చన్నారు. ఇంట్లో ఉన్న బధిరులకు ఈ సైన్ లాంగ్వేజ్ నేర్పిస్తే, వారు తమ భావాలను వ్యక్తపరచడానికి వీలవుతుందని, కాబట్టి అందరూ దీనిని నేర్పించాలన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న ముఖ్య అతిథులు బధిరుల కోసం ప్రత్యేకమైన సైన్ లాంగ్వేజ్ (చిహ్నాలతో ఉన్న) గోడ ప్రతిని విడుదల చేశారు.

ఈ కార్యక్రమంలో సహాయ కలెక్టర్ సాహిత్, మాజీ శాసన సభ్యులు గిడ్డి ఈశ్వరి, విభిన్న ప్రతిభావంతుల సహాయ సంచాలకులు కవిత, వివిధ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## భోగాపురం విమానాశ్రయ రహదారి పనులు వేగవంతం చేయాలి

- వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ ఆదేశం




విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 15 : విశాఖ నగర అభివృద్ధికి కీలకమైన బృహత్తర ప్రణాళిక రహదారుల పనులు వేగవంతం చేయాలని వీఎంఆర్‌డీఏ చైర్మన్ ఎం.వి. ప్రణవ్ గోపాల్ అధికారులను, గుత్తేదారులను ఆదేశం చారు. వీఎంఆర్‌డీఏ సమావేశ మందిరంలో ఈ రోజు నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయ న మాట్లాడుతూ, ముఖ్యమంత్రి నారా చంద్రబా బు నాయుడు మరియు మానవ వనరుల శాఖ మంత్రి శ్రీ నారా లోకేశ్ భోగాపురం అంతర్జాతీ య విమానాశ్రయాన్ని అనుసంధానించే రహదా రులపై ప్రత్యేక దృష్టి సారించారని తెలిపారు.

నిర్దేశించిన కాలపరిమితిలోనే పనులను పూర్తి చేసి భోగాపురం విమానాశ్రయాన్ని ప్రజల వినియోగానికి అందుబాటులోకి తేవాలని సూచిం చారు. జీవీఎంసీతో సమన్వయం చేస్తూ, టీడీ ఆర్ లబ్ధిదారులకు సత్వరంగా చెల్లింపులు చేయాలని, అలాగే క్లియర్‌గా ఉన్న ప్రాంతాల్లో పెగ్ మార్కింగ్ పూర్తి చేసి వెంటనే పనులు ప్రారంభించాలని అధికారులకు ఆదేశించారు.

అటవీ శాఖ పరిధిలో ఉన్న భూములపై రహ దారి పనులకు సంబంధించి అనుమతులు త్వరగా లభించేలా సంబంధిత అధికారులతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేయాలని సూచించారు.ప్రతి 15 రోజులకు ఒకసారి పనుల పురోగతిని సమీక్షిస్తామని చైర్మన్ తెలిపారు. నాణ్యత విషయంలో ఎటువంటి రాజీకి తావు ఇవ్వకుండా పనులు పూర్తి చేయాలని గుత్తేదారులకు హెచ్చరిక జారీ చేశారు.

ఈ సమావేశంలో వీఎంఆర్‌డీఏ జాయింట్ కమిషనర్ రమేష్, కార్యదర్శి మురళీ కృష్ణ, ప్రధాన ఇంజనీర్ వినయ్ కుమార్, ఎస్టేట్ అధికారి దయానిధి, పర్యవేక్షక ఇంజనీర్లు భవానీ శంకర్, మధుసూదనరావు, కార్యనిర్వా హక ఇంజనీర్లు రామరాజు, రాంబాబు, సుధీర్, వరుణ్ కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ సేవలకు బండారు వీరభద్రరావుకు పదోన్నతి



గూడెం కొత్తవీధి,పెన్ పవర్,అక్టోబర్ 15: అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని గిరిజన సహకార సంస్థలో గోడౌన్ ఇన్‌చార్జ్‌గా విధులు నిర్వహిస్తున్న బండారు వీరభద్రరావుకు సీనియర్ అసిస్టెంట్‌గా పదోన్నతి లభించింది.తన విధుల్లో నిజాయితీగా, అంకితభావంతో సేవలందించినందుకు గిరిజన సహకార సంస్థ ఎండీ కల్పనకుమారి ఈ పదోన్నతి మంజూరు చేశారు. ఈ సందర్భంగా వీరభద్రరావు మాట్లాడుతూ, "నా సేవలను గుర్తించి పదోన్నతి ఇచ్చిన సంస్థకు కృతజ్ఞతలు. అంకితభావంతో పనిచేస్తే గుర్తింపు, పదోన్నతులు సహజంగానే వస్తాయి" అని తెలిపారు.ఈ సందర్భంగా స్థానిక జీసీసీ సిబ్బంది మరియు పలువురు ఆయనను అభినందించారు.

## గూగుల్ తో విశాఖ అభివృద్ధి గంటా రవితేజ నేతృత్వంలో భారీ బైక్ ర్యాలీ






భీమిలి,పెన్ పవర్, అక్టోబర్ 15 : విశాఖలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటుతో నగరం, రాష్ట్రం అభివృద్ధికి కొత్త పుంతలుగా మారుతుందని భీమిలి ఎమ్మెల్యే కుమారుడు, టీడీపీ యువ నాయకుడు గంటా రవితేజ తెలిపారు.బుధవారం ఆయన ఆనందపురం జంక్షన్ నుంచి తర్లువాడ గూగుల్ డేటా సెంటర్ ప్రాంతం వరకు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. సభలో మాట్లాడుతూ,ఈ ప్రాజెక్ట్ ఒక్క విశాఖ మాత్రమే కాదు, ఆంధ్రప్రదేశ్ మొత్తం ఆర్థిక వ్యవస్థను ప్రభావితం చేస్తుంది. రాబోయే రోజుల్లో 1.88 లక్షల యువతకు ఉపా ధి అవకాశాలు కల్పిస్తుంది, అని వివరించారు.

గ్లోబల్ స్థాయి ప్రాజెక్ట్ రవితేజ మాట్లాడుతూ, రూ. 87,000 కోట్లు పెట్టుబడితో 1 గిగా బైట్ హైపర్ స్కేల్ డేటా సెంటర్ నిర్మాణం విశాఖను ప్రపంచంలోనే గుర్తింపు పొందే నగరంగా మార్చబోతోంది. ఇది రావడానికి కారణం సీఎం చంద్రబాబు నాయుడు బ్రాండ్. ప్రాజెక్ట్ కోసం ఐటీ మంత్రి నారా లోకేష్, ప్రధాని మోదీ, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చేసిన ప్రయత్నాలకు విశాఖ ప్రజల తరఫున కృతజ్ఞతలు.బైక్ ర్యాలీ ఘట్టాలు ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు సమర్పించి ప్రారంభమైన ర్యాలీ ఆనందపురం, భీమిలి రూరల్, పద్మనాభం మండలాలను, 1 నుంచి 8, 98వ వార్డులను కలుపుతూ 7 కిమీ దూరం సాగింది.

సీఎం, ప్రధాని చిత్రపటాలకు పాలాభిషేకం ర్యాలీ అనంతరం ముఖ్యమంత్రి చంద్రబాబు, ప్రధాని నరేంద్ర మోదీ, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. పాల్గొన్న వారు "థాంక్యూ సర్" అంటూ ప్లకార్డులు ఎత్తి నినాదాలు చేశారు. భారీ బాణా సంచాలతో ఉల్లాసం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో స్థానిక టీడీపీ నాయకులు, కూటమి నేతలు, సర్పంచ్‌లు, జెడ్పీటీసీ సభ్యులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

## గూడెం కొత్త వీధిలో టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవం



అల్లూరి జిల్లా,పెన్ పవర్,గూడెం కొత్త వీధి,అక్టోబర్ 15:అల్లూరి జిల్లా గూడెం కొత్తవీధి మండలంలోని టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో ప్రపంచ విద్యార్థుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఇటీవల మరణించిన కీర్తిశేషులు అమ్మవారి దారకొండ మాజీ సర్పంచ్ మురళి, నీలకంఠం, దేవరపల్లి పంచాయతీ యువ నాయకుడు కిలో గోపాల్ ల జ్ఞాపకార్థంగా పూజారిపాక ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు నోట్‌బుక్స్, పెన్నులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా టీఎన్ఎస్ఎఫ్ కార్యదర్శి ముక్కలే కళ్యాణి, గూడెం కొత్త వీధి మండల టీఎన్ఎస్ఎఫ్ అధ్యక్షుడు గుంట బుజ్జిబాబు, పలువురు టీడీపీ మరియు టీఎన్ఎస్ఎఫ్ నాయకులు పాల్గొన్నారు.

## చేతుల పరిశుభ్రతే ఆరోగ్య రక్షణకు మూలం

- విశాఖ జిల్లా పరిషత్ సందేశం
- అంతర్జాతీయ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా అవగాహన కార్యక్రమం





విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 15 :

అంతర్జాతీయ చేతులు కడుక్కునే దినోత్సవం సందర్భంగా విశాఖపట్నం జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం ఘనంగా జరిగింది. "పరిశుభ్రమైన చేతులు ఇంకా ఎందుకు ముఖ్యం" అనే ఇతివృత్తంతో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అధికారులు చేతి పరిశుభ్రత ప్రాముఖ్యతను ప్రజలకు తెలియజేశారు.

జిల్లా పరిషత్ సీఈఓ పి. నారాయణమూర్తి మాట్లాడుతూ, చేతులు కడుక్కోవడం కేవలం ఒక ఆచారం కాకుండా రోజువారీ జీవితంలో తప్పనిసరి అలవాటుగా మార్చుకోవాలని సూచించారు. మన సమాజ ఆరోగ్యం మరియు శ్రేయస్సు పరిశుభ్రత పట్ల మన నిబద్ధతపై ఆధారపడి ఉంటుంది. ఈ సందేశం ప్రతి ఇంటికి, పాఠశాలకు, కార్యాలయానికి చేరేలా చర్యలు తీసుకుంటాం" అని ఆయన తెలిపారు.

గ్రామీణ నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య ఆర్డబ్ల్యూఎస్ %ఐ% ఎస్ శాఖ ఆధ్వర్యంలో సరైన విధంగా చేతులు కడుక్కునే విధానంపై ఆచరణాత్మక ప్రదర్శన జరిగింది. పర్యవేక్షక ఇంజనీర్ ఎ.ఎస్.ఎ. రామస్వామి స్వయంగా డబ్ల్యూహెచ్ఓ సూచించిన ఆరు దశల్లో చేతులు కడుక్కునే విధానాన్ని ప్రదర్శించారు. అరచేతు లు, వేళ్ళ మధ్య భాగం, గోళ్ల కింద భాగాలను పూర్తిగా శుభ్రం చేయడం, కనీసం 20 సెకన్ల సబ్బుతో రుద్దడం ఎంత ముఖ్యమో వివరిం చారు.ఈ సందర్భంగా సూపరింటెండెంట్ ఇంజనీర్ రామస్వామి మాట్లాడుతూ, గ్రామీణ ప్రాంతాల్లో కూడా పరిశుభ్రత సాధ్యమయ్యేలా నీటి సరఫరా మరియు పారిశుద్ధ్య మౌలిక వసతులను విస్తరిస్తున్నామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఉప ముఖ్య కార్యని ర్వాహణాధికారి కె. రాజ్ కుమార్, జిల్లా పంచాయతీ అధికారులు ఎం.వి.ఎ. శ్రీనివాసరావు విశాఖపట్నం, సందీప్ అనకాపల్లి, సంఘనాయకులు ఎస్. సత్తిబాబు, పి.వి.వి.యన్. మూర్తి, ఎ. మన్మోహన్ తదితరులు పాల్గొన్నారు.

పాల్గొన్న అధికారులు, సిబ్బంది అందరూ చేతుల పరిశుభ్రతపై అవగాహన పెంపొందించ డంలో భాగస్వాములవుతామని, అన్ని మండల ప్రజా పరిషత్‌లు మరియు గ్రామ సచివాలయా ల్లో చేతులు కడుక్కునే సౌకర్యాలు అందుబా టులో ఉండేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.

ఈ కార్యక్రమం చివరలో హాజరైన వారందరూ "ఆరోగ్యకరమైన సమాజం కోసం పరిశుభ్ర మైన చేతులే మొదటి అడుగు" అనే ప్రతిజ్ఞ తీసుకున్నారు.

# కూటమి నాయకుల ఘన ర్యాలీ

పద్మనాభం నుంచి భారీ బైక్ ర్యాలీ

పద్మనాభం,పెన్ పవర్, అక్టోబర్ 15. :పద్మనాభం: మండలంలోని 22 గ్రామ పంచాయతీల నుండి జనసేన, తెలుగుదేశం పార్టీ (టీడీపీ) నాయకులు, కార్యకర్తలు బుధవా రం భారీ ఎత్తున ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని టీడీపీ మండల అధ్యక్షుడు కోరాడ రమణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు.

రాష్ట్ర ప్రభుత్వం విజ్ఞప్తి మేరకు ఆనందపురం మండలం తోర్లవాడ గ్రామంలో గూగుల్ డేటా సెంటర్ ఏర్పాటు ఆమోదం పొందిన సందర్భాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ స్థాయిలో నిర్వహించిన వేడుకకు పద్మనాభం మండల నుంచి వాహనాలపై కార్యకర్తలు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి అభినందనలు తెలియజేస్తూ నాయకులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. గ్రామాలనుంచి వచ్చిన కార్యకర్తల ఉత్సాహం ఈ కార్యక్రమానికి ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.



# అభివృద్ధి సింహం చంద్రబాబు, సున్నా జగన్

## నజీర్ ఘాటు వ్యాఖ్యలు



**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 15 :**ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి దిశగా దూసుకుపోతూ పెట్టుబడులకు అత్యంత అనుకూల రాష్ట్రంగా అవతరించిందని టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మహమ్మద్ నజీర్ అన్నారు.16 నెలల్లోనే రూ.6.5 లక్షల కోట్ల విలువైన పెట్టుబడి ఒప్పం దాలు కుదిరాయని తెలిపారు. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీలు ఆంధ్రప్రదేశ్‌లో పెట్టుబడులు పెట్టడాని కి ఆసక్తి చూపుతున్నాయని, అందులో భాగంగా విశాఖకు గూగుల్ డేటా సెంటర్ రావడం గర్వకా రణమని పేర్కొన్నారు.డేటా సెంటర్‌లు ఆధునిక యుగంలో కీలక పాత్ర పోషిస్తాయని, బ్యాంకు లు, బ్లడ్ బ్యాంకులు ఎలా సమాచారాన్ని నిల్వ ఉంచుతాయో, అలాగే డేటాను నిల్వ చేసేది డేటా సెంటర్" అని వివరించారు. అమెరికా కంటే మూడు రెట్లు ఎక్కువ డేటా మన దేశంలో వినియోగించబడుతోందని, ఇప్పటివరకు ఆ లాభాలు అమెరికాకు వెళ్తున్నాయని అన్నారు.

ఇప్పుడు లక్ష ముప్పై వేల కోట్ల పెట్టుబడులు రాష్ట్రానికి రాబోతున్నాయి. ప్రస్తుతం దేశంలోని అన్ని డేటా సెంటర్లు కలిపి 1000 మెగావాట్ల డేటా ఉత్పత్తి చేస్తున్నాయి. ఇలాంటి విప్లవాత్మ క మార్పులకు శ్రీకారం చుట్టిన వ్యక్తి చంద్రబాబు అని నజీర్ పేర్కొన్నారు.

జగన్ హయాంలో అభివృద్ధి సున్నా కాగా, చం ద్రబాబు,లోకేశ్ నాయకత్వంలో రాష్ట్రం అన్ని రంగాల్లో ముందుకు సాగుతోందని నజీర్ అన్నా రు. వైఎస్ఆర్‌సీపీ నేతలు నకిలీ మద్యం వ్యాపా రాల్లో మునిగిపోయి, ప్రజలకు మోసం చేస్తున్నా రని విమర్శించారు.రాజకీయాలు ప్రజల కోసం చేయాలి. స్వప్రయోజనాల కోసం కాదు. దేశం లోని పెద్ద కంపెనీలు చంద్రబాబు నాయకత్వంపై విశ్వాసం ఉంచి ఆంధ్రప్రదేశ్ వైపు చూస్తున్నా యి. అదే ఆయన ఇమేజ్‌కి నిదర్శనం అని నజీర్ పేర్కొన్నారు.

గతంలో వైఎస్ఆర్‌సీపీ నేత గుడివాడ అమ ర్నాద్ గూగుల్ డేటా సెంటర్ తమ కృషితో వచ్చిందని చెప్పినా, చివరికి ఫలితం ఏమీ లేక పోయిందని అన్నారు. అదానీకి 180 ఎకరాలు ఎండాడలో కేటాయించి, కోట్ల రూపాయలకు ఎకరానికి అమ్ముకున్నది వైఎస్ఆర్‌సీపీనేనని ఆరోపించారు.

## ఏయూ ఇంజనీరింగ్ గ్రౌండ్‌లో పార్టనర్ షిప్ సమ్మిట్, గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాట్ల పరిశీలన





**విశాఖ దక్షిణం, పెన్ పవర్, అక్టోబర్ 15 :** నవంబర్ 14, 15 తేదీలలో ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా నిర్వహించబోయే పార్టనర్ షిప్ సమ్మిట్ ఏర్పాట్లను జిల్లా కలెక్టర్ ఎం.ఎన్. హరేందిర ప్రసాద్ బుధవారం పరిశీలించారు. సమ్మిట్ సందర్భంగా కేంద్ర, రాష్ట్ర మంత్రులు, డెలిగేట్స్, ఇతర ప్రముఖులు పాల్గొనబోయే మార్గాలు, వాహనాల పార్కింగ్, ట్రాఫిక్ నియం త్రణ వంటి ఏర్పాట్లపై కలెక్టర్ అధికారులు సమగ్ర సూచనలు జారీ చేశారు.అదే సమ యంలో, జిల్లా కలెక్టర్ గ్రేట్ వైజాగ్ షాపింగ్ ఫెస్టివల్ ఏర్పాట్లను కూడా పరిశీలించారు. జీఎస్టీ 2.0 సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ కార్యక్రమాల భాగంగా నవంబర్ 16 నుంచి 19 వరకు నాలుగు రోజుల పాటు ఏయూ ఇంజనీ రింగ్ కళాశాల మైదానంలో జరుగనున్న ఈ షాపింగ్ ఫెస్టివల్‌లో 60 పైగా షాపు ఏర్పాటు కానున్నాయి. ఉదయం 10 నుంచి రాత్రి 10 వరకు నిర్వహించబడే ఈ ఫెస్టివల్‌లో మార్కెట్ కంటే తక్కువ ధరలకు వస్తువులు లభిస్తాయని కలెక్టర్ హరేందిర ప్రసాద్ విశాఖ ప్రజలకు ఆకర్ష ణీయంగా వినియోగించమని సూచించారు.

వివిధ రంగాలకు చెందిన వ్యాపార సంస్థల సౌజన్యంతో ఏర్పాట్లు జరుగుతున్న స్టాళ్లను కలెక్టర్ పరిశీలించి, జీఎస్టీ అవగాహన శిబిరం నిర్వహణపై కూడా జీఎస్టీ అధికారులు సారవం తమైన సూచనలు ఇచ్చారు. దీపావళి ఫెస్టివల్ సందర్భంగా బాణసంచా సామగ్రి విక్రయించడా నికి మైదానం రోడ్డుకు అవతల ఉన్న విస్తారమై న స్థలాన్ని ఉపయోగించుకునేలా అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

ఈ కార్యక్రమంలో స్టేట్ జీఎస్టీ అదనపు కమిష నర్ ఎస్. శేఖర్, టూరిజం అధికారిణి జె. మాధ వి, జీవీఎంసీ, రెవెన్యూ, పోలీస్, సిఐఐ తదితర అధికారులు పాల్గొన్నారు.

## మండలంలో గ్లోబల్ హ్యాండ్ వాషింగ్ డే.





**గుమ్మలక్ష్మీపురం అక్టోబర్, 15.పెన్ పవర్.** మండల కార్యాలయంలో ఆవరణలో మండల ప్రత్యేక అధికారిణి కనకదుర్గ ఆధ్వర్యంలో గ్లోబల్ హ్యాండ్ వాష్ డే కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. విద్యా వాహిని చారిటబుల్ మరియు మహిళ శిశు సంక్షేమ శాఖ సమన్వయంతో గ్లోబల్ అండ్ వాషింగ్ డే 2025 కార్యక్రమాన్ని నిర్వహించామని అన్నారు. అలాగే సబ్బుతో చేతులు కడుక్కోవడం అనేది చిన్న చర్య అయినా అతి పెద్ద ఆరోగ్య ఫలితాలను ఇస్తుందని ప్రతి కుటుంబము ఈ అలవాటుగా పాటిస్తే అనేక వ్యాధులను నివారించవచ్చని ఆమె పేర్కొన్నారు. అనంతరం గ్లోబల్ అండ్ వాషింగ్ డే థిమ్ పై నిర్వహించిన చిత్రలేఖనం మరియు వ్యాసరచన పోటీల్లో విజేతులైన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.అంగన్వాడీలు,ఉపాధ్యాయులు చేతులు శుభ్రపరుచుకునే అలవాటును విస్తృతంగా విద్యార్థులలోకి తీసుకెళ్లాలని సూచించారు. పరిశుభ్రంగా ఉండకపోతే కలిగే అనర్థాలను వారికి తెలియపరచాలన్నారు. ఆమె అన్నారు.ఈ కార్యక్రమానికి కూటమి ఏఎంసీ చైర్మన్ కళావతి.ఎంపీడీవో. శ్రీనివాస్.మండల పరిషత్ అధ్యక్షులు ఎంపీపీ, ఎంపీటీసీ సభ్యులు మరియు సర్పంచులు పాల్గొన్నారు.ద

# గోపాలపట్నం సిహెచ్ సి ఆసుపత్రిలో హెచ్ డి ఎస్ సమావేశం





**రోగుల భద్రత, సేవల అభివృద్ధికి కార్యాచరణ సమీక్ష సమావేశానికి అధ్యక్షత వహించిన పశ్చిమ ఎమ్మెల్యే గణబాబు**

**గోపాలపట్నం, పెన్ పవర్, అక్టోబర్ 15 :** ప్రభుత్వ ప్రసూతి 30 పడకల ఆసుపత్రి, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, గోపాలపట్నం హాస్పిటల్ లో హాస్పిటల్ డెవలప్మెంట్ సొసైటీ సమావేశం గణనీయంగా జరిగింది. ఈ సమావేశానికి ప్రభుత్వ విప్ మరియు ఆసుపత్రి హెచ్ డి ఎస్ చైర్మన్ గణబాబు అధ్యక్షత వహించారు. సమావేశంలో ఆసుపత్రి నిర్వహణ, రోగులకు మెరుగైన వైద్యం అందించడంపై ముఖ్యమైన అంశాలు చర్చకు వచ్చాయి. రోజూ సగటున సుమారు 350 ఔట్ పేషెంట్లు ఈ ఆసుపత్రిని సందర్శిస్తున్నారని గణబాబు పేర్కొన్నారు. ఇందులో భాగంగా, హార్ట్ ఎటాక్ వంటి అత్యవసర పరిస్థితుల్లో 'గోల్డెన్ అవర్' వైద్యం కీలకమని, వెంటనే స్పందించాల్సిన సందర్భాల్లో ఉపయోగించే తేనెక్టెప్లస్ ఇంజక్షన్‌ను రూ. 45 వేలు విలువతో అందుబాటులో ఉంచినట్లు ఆయన తెలిపారు. ఇది ప్రాణాధారమైన వైద్యం అందించడంలో ఆసుపత్రి తీసుకున్న ముందడుగని అన్నారు. అలాగే, ఆసుపత్రిలో నెలకు సగటున 30 నుంచి 35 ప్రసవాలు జరుగుతున్నాయని, మాతృమృత్యుదర్శకాలను తగ్గించేందుకు అవసరమైన వసతుల కల్పనపై దృష్టి పెట్టాలని సూచించారు. ఐసిడిసి హెచ్ఐవి, టీవీ విభాగాన్ని ఏర్పాటు చేయాలని, దీని ద్వారా హెచ్ఐవి మరియు క్షయవ్యాధితో బాధపడుతున్న రోగులకు ప్రత్యేక చికిత్స అందించవచ్చని ప్రతిపాదించారు. తాగునీటి నాణ్యత విషయంలో కూడా ఆసుపత్రిలో ఆరో ప్లాంట్ ఏర్పాటు చేయాలని నిర్ణయించబడింది. దీని ద్వారా రోగులకు శుద్ధమైన తాగునీరు అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ఈ సమావేశంలో డిసిహెచ్ డాక్టర్ శంకర్ ప్రసాద్, సూపరింటెండెంట్ డాక్టర్ సుజాత, జోనల్ కమిషనర్ శంకరరావు, కమిటీ డైరెక్టర్లు మజ్జురి శ్రీనివాస్, చి.కవిత, ఎస్.నాగమణి

తదితర వైద్య సిబ్బంది, ఆసుపత్రి సిబ్బంది హాజరయ్యారు. సమావేశం విజయవంతంగా ముగియగా, ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం తీసుకునే చర్యలు త్వరితగతిన అమలులోకి రానున్నాయని అధికారులు తెలిపారు.

# హైటెక్ సిటీకి దీటుగా విశాఖ నగరం





- టిడిపి హయాంలోరాష్ట్రానికి మహర్దశ
- గాజువాక నియోజకవర్గం తెలుగుయువత సంబరాలు

**గాజువాక :పెన్ పవర్ ,అక్టోబర్ 15:** విశాఖపట్నం నగరంలో గూగుల్ సంస్థ 1,40,000 కోట్ల భారీ పెట్టుబడితో డేటా సెంటర్ను ఏర్పాటు చేయనుండటం రాష్ట్రానికి ఒక చారిత్రాత్మక పరిణామం.

ఈ ప్రాజెక్టుకు సంబంధించి ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి, గూగుల్ సంస్థకు మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది.

ఈ చారిత్రాత్మక ఒప్పందం పట్ల గాజువాక యువత హర్షం వ్యక్తం చేసింది. పాత గాజువాక కూడలిలో బాణాసంచాలు పేల్చి యువత సంబరాలు చేసుకున్నారు .రాష్ట్రానికి ఈ భారీ ప్రాజెక్టును తీసుకురావడంలో చొరవ చూపిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు, ఐటీ శాఖా మంత్రి నారా లోకేష్,ఉప ముఖ్యమంత్రి శ్రీ పవన్ కళ్యాణ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఏపీఐఐసీ డైరెక్టర్ ప్రసాదుల శ్రీనివాస్, ఏపీ గ్రీనింగ్ అండ్ బ్యూటిఫికేషన్ డైరెక్టర్ మొల్లి పెంట్రాజు, కార్పొరేటర్ పల్లా శ్రీనివాసరావు , మార్కెటింగ్ డైరెక్టర్ రంబాయ్, రాష్ట్ర కార్యదర్శి పుచ్చ విజయ్, జనసేన సీనియర్ నాయకుడు గంధం వెంకట్రావు, కరణం కనకారావు, బిజెపి నాయకులు కృష్ణంరాజు, గాజువాక తెలుగు యువత అధ్యక్షుడు ఎం.గణపతి, ప్రధాన కార్యదర్శి బియ్యపు నరేష్ , మహిళలు, యువత, కూటమి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు .

# "ఆంధ్రప్రదేశ్‌ను గ్లోబల్ ఇన్వెస్ట్‌మెంట్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు అడుగులు వేస్తున్న ప్రభుత్వం"




**కాకినాడ, అక్టోబర్ 15 ,పెన్ పవర్:**ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాన్ని ప్రపంచ పెట్టుబడిదారుల గమ్యస్థానంగా తీర్చిదిద్దే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం, భారత పరిశ్రమల సమాఖ్య (సి ఐ ఐ) సహకారంతో "భాగస్వామ్య సమావేశం 2025" కార్యక్రమాన్ని నవంబర్ 14, 15 తేదీలలో నిర్వహించనుంది.ఈ నేపథ్యంలో, రాష్ట్ర పరిశ్రమలు మరియు వాణిజ్య శాఖ ఆధ్వర్యంలో ఏపీఐఐసీ ఇండస్ట్రీ పార్ట్‌నర్‌షిప్ డ్రైవ్" అనే ప్రత్యేక కార్యక్రమం మంగళవారం ప్రారంభమైంది. ఈ డ్రైవ్ అక్టోబర్ 15 నుండి నవంబర్ 15 వరకు నెల రోజుల పాటు కొనసాగనుంది. కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశ్యంఈ కార్యక్రమం ద్వారా రాష్ట్రంలోని అన్ని పారిశ్రామిక పార్కులను ఆధునిక ప్రమాణాలకు అనుగుణంగా అప్‌గ్రేడ్ చేయడం, భద్రతా ప్రమాణాలను మెరుగు పరచడం, పరిశుభ్రత, పచ్చదనం, నీరు మరియు ఇంధన సామర్థ్యాన్ని పెంచడం, రోడ్లు, డ్రైయిన్లు మరియు ప్రాథమిక మౌలిక సదుపాయాల అభివృద్ధిపై దృష్టి సారించడం ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం నిర్ణయించింది.జిల్లా స్థాయి ప్రారంభంకాకినాడ, డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో ఈ కార్యక్రమాన్ని బుధవారం కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ పోస్టర్ విడుదలలతో ప్రారంభించారు.కాకినాడ జోన్‌లో కార్యక్రమ వివరాలు

కాకినాడ జోన్ పరిధిలోని పారిశ్రామిక వాడలలో ప్రస్తుతం జరుగుతున్న ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ నిర్మాణాల ప్రగతిని సమీక్షించడంతో పాటు, పారిశ్రామిక పార్కుల మౌలిక సదుపాయాల బలోపేతం, పెట్టుబడుల ఆకర్షణ, యువ పారిశ్రామికవేత్తలకు అవగాహన కల్పించడం వంటి అంశాలపై సెమినార్లు, అవగాహన కార్యక్రమాలు నిర్వహించనున్నారు.అదేవిధంగా, ప్రభుత్వం ఇటీవల ప్రకటించిన ఆంధ్రప్రదేశ్ ఇండస్ట్రియల్ డెవలప్‌మెంట్ పాలసీ (4.0) 2024%-%29 మరియు ప్రైవేట్ ఇండస్ట్రియల్ పార్క్ పాలసీ (4.0) 2024%-%29 మార్గదర్శకాలపై పెట్టుబడి దారులకు వివరణ ఇవ్వనున్నారు. పెట్టుబడులు %-% ఉపాధి ద్వంద లక్ష్యం.రాష్ట్ర ప్రభుత్వం 'ఒక కుటుంబం – ఒక పారిశ్రామిక యూనిట్' నినాదంతో ముందుకు సాగుతోంది. ప్రతి నియోజకవర్గంలో కనీసం ఒక పారిశ్రామిక పార్కు లేదా ప్లాటెడ్ ఫ్యాక్టరీ కాంప్లెక్స్ అభివృద్ధి లక్ష్యంగా పెట్టుకుంది. దీనివల్ల రాష్ట్రవ్యాప్తంగా ఉపాధి అవకాశాలు పెరుగుతాయని, పెట్టుబడుల సమీకరణ వేగవంతమవుతుందని ఏపీఐఐ సి కాకినాడ జోనల్ మేనేజర్ తెలిపారు.

# లబ్బూరు ఏకలవ్య సమస్యలు పరిష్కరించాలి





- సమస్యలు పరిష్కరించకపోతే ఆందోళన బాటచేపడతాం
- విద్యార్థుల తల్లిదండ్రులు

**ముంచంగిపుట్టు, పెన్ పవర్, అక్టోబరు 15.** మండలంలోని జోలపుట్టు గ్రామపంచాయతీ పరిధిలో వల్ల లబ్బూరు గ్రామ సమీపంలో నూతన ఏకలవ్య పాఠశాల, కళాశాలలో తలెత్తిన రన్నింగ్ వాటర్, త్రాగునీరు, మరుగుదొడ్లు, ప్రహరి గోడ నిర్మాణాలతో పాటు, విద్యుత్ సమస్యలు ఉన్నాయని విద్యార్థిని , విద్యార్థులు తమ తల్లిదండ్రులకు ఫిర్యాదు చేయగా పాఠశాల ఎస్ఎంసి కమిటీ చైర్మన్ రామదాసు ఏకలవ్య ప్రిన్సిపల్ తో పాటు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులతో ప్రత్యేక సమావేశాన్ని బుధవారం నిర్వహించారు. ఈ సమావేశంలో హాజరైన విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ వారం రోజులు గడుస్తున్న స్నానాలకు నీళ్లు లేవని, విద్యార్థినిలు నెలసరి సమస్యలకు నీళ్లు లేక అనేక అవస్థలను ఎదుర్కొంటున్నారని, త్రాగునీటి సమస్యతో వ్యాధిల బారిన విద్యార్థిని విద్యార్థులు పడుతున్నారని, సరైన మరుగుదొడ్లు లేకపోవడంతో ఆరుబయటన వెళ్ళవలసిన దుస్థితి ఏర్పడిందని ప్రిన్సిపల్ సుమన్ కు తెలిపారు. పాఠశాలలో తలెత్తిన సమస్యలు బహిర్గతం చేయవద్దని, బహిర్గతం చేసిన విద్యార్థులకు కఠిన చర్యలు ఉంటాయని చెబుతూ ప్రిన్సిపాల్ భయభ్రాంతులకు గురి చేస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఏకలవ్య పాఠశాల భవనాలు పూర్తిగా నిర్మాణాలు కాకుండానే హుటాహుటిన పాఠశాల తరలింపు కార్యక్రమాలను చేపట్టిన జిల్లా కలెక్టర్, ఐటీడీఏ పీవో, ప్రజా ప్రతినిధులు విద్యార్థిని విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. పాఠశాల ప్రిన్సిపల్ సుమన్ మాట్లాడుతూ తలెత్తిన సమస్యలపై పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకుంటామని ఉన్నత అధికారులకు నివేదికలు పంపుతామని హామీ ఇచ్చి తీర్మానం చేశారు. అనంతరం ఎస్ఎంసి చైర్మన్ రామదాసు మాట్లాడుతూ పాఠశాలలో ప్రహరీ గోడ నిర్మాణాలు లేకపోవడంతో పాటు, విద్యుత్ సమస్యలు తలెత్తడం, నైట్ వాచ్మెన్ లేకపోవడం విచారకార మన్నారు. ఉపాధ్యాయులు సమ్మె కారణంగా అందుబాటులో లేకపోవడంతో పూర్తిస్థాయిలో విద్యార్థులకు సంరక్షణ లోపించిందని అన్నారు . సమస్యల పరిష్కారానికి ఈనెల 25వ తారీఖున మెగా పేరెంట్స్ మీటింగ్ లో తీర్మానం చేసి ఉన్నత అధికారులకు నివేదిక పంపించ చర్యలు చేపట్టే విధంగా బాధ్యత వహించాలని ప్రిన్సిపాల్ కు సూచించారు. లబ్బూరు ఏకలవ్య పాఠశాలలో తలెత్తిన సమస్యలు పరిష్కారం దిశగా జిల్లా కలెక్టర్ ద , ఐటీడీఏ పీవో , ప్రజా ప్రతినిధులు తక్షణమే స్పందించాలని లేనిపక్షంలో విద్యార్థిని విద్యార్థులతో ర్యాలీలు, రాస్తారోకోలు, విద్యాశాఖ అధికారి కార్యాలయంతో పాటు జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయం, ఐటీడీఏ ముట్టడికి వెనకాల భమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ సమావేశంలో పి కృష్ణారావు, పి రతన్, పి బాబురావు, కే మోహన్, ఎస్ గాసి, ఎన్ బాసు, ఎన్ కృష్ణ, కే ఆనందరావు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# కొనసాగుతున్న “కాఫీ” రైతుల రిలే నిరాహార దీక్షలు!

**గూడెం కొత్త వీధి,పెన్ పవర్,అక్టోబర్ 15** అల్లూరి సీతారామరాజు జిల్లా గూడెం కొత్త వీధి మండలంలోని పెదవలస గ్రామం లో కాపీ రైతుల రిలే నిరాహార దీక్షలు కొనసాగుతున్నాయి.దీనికి సంబంధించి ఎమ్మార్వో రైతులతో సమావేశం నిర్వహించిన రైతులు తమ రిలే నిరాహార దీక్షలను విరమించలేదు.జాతీయ రహదారి నిర్మాణంలో తమ కాఫీ తోటలు తీవ్రంగా నష్టపోయిన అధికారులు సకాలంలో నష్టపరిహారాన్ని అందించడంలో నిర్లక్ష్యం వహించారని తాము రిలే నిరాహార దీక్షలు విరమిస్తే మళ్లీ సమస్య మొదటికే వస్తుందని ఒకవైపు జాతీయ రహదారి నిర్మాణం వేగవంతంగా జరుగుతుందని ఇటువంటి సమయంలో సమస్య పరిష్కారం జరిగే వరకు రిలే నిరాహార దీక్షలు విరమించేది లేదని రైతులు తెలియజేశారు.అధికారులు సకాలంలో స్పందించి తమ సమస్య పరిష్కరిస్తే తప్ప రిలే నిరాహార దీక్షలో విరమించబోమని రైతులు తెలిపారు.ఇప్పటికైనా అధికారులు వేగవంతంగా చర్యలు తీసుకొని కాపీ తోటలో నష్టపోయిన రైతులకు నష్టపరిహారాన్ని ఇప్పించే విధంగా చూడాలని రైతులు కోరారు.లేదంటే రిలే నిరాహార దీక్షలను కొనసాగిస్తామని వారు తెలిపారు.



# పేకాట స్థావరంపై పోలీసులు దాడులు



**11 మంది అరెస్ట్-రూ 50,000 నగదు స్వాధీనం**

**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 15:** తూర్పుగోదావరి జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు సీతానగరం మండలంలోని కాటవరం గ్రామ శివారులో మంగళవారం రాత్రి పేకాట ఆడుతున్నారన్న పక్కా సమాచారంతో సీతానగరం ఎస్సై డి.రామ్ కుమార్ పర్యవేక్షణలో ట్రైనింగ్ ఎస్సై బి. సురేష్ సిబ్బందితో దాడి చేసి 11 మంది వ్యక్తులను వారి వద్ద నుండి 50 వేల రూపాయలు నగదు స్వాధీనం చేసుకుని అరెస్టు చేశారు. వారిపై కేసు నమోదు చేశామన్నారు. మండలంలో చుట్టుప్రక్కల గ్రామాల్లో గాని ఎవరైనా గ్యాంబ్లింగ్ పేకాట నిర్వహించిన జూదం, అడినా అలాంటి వారి పై చట్ట పరంగా కఠిన చర్యలుతీసుకొనబడునని తెలిపారు. అసాంఘిక కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం ఇలాంటి సంఘటనలు ఎక్కడైనా జరుగుతూ ఉంటే మా పోలీస్ స్టేషన్కు సమాచారం ఇవ్వాలని తెలిపారు. సమాచారం ఇచ్చిన వారి పేరును గోప్యంగా ఉంచుతామని తెలిపారు.

# ఉచిత బస్సుల కోసం మహిళలు పడిగాపులు



**సీతానగరం, పెన్ పవర్, అక్టోబర్ 15:** ఉచిత బస్సు పథకానికి మహిళల నుండి విశేష ఆదరణ లభిస్తున్న తరుణంలో వారికి సరిపడా బస్సులు సీతానగరం మండలంలోని సీతానగరం బస్టాండ్ లో లేకపోవడంతో గంటలకొద్దీ మహిళా ప్రయాణికులు బస్సుల కోసం పడి కాపులు పడవలసి వస్తూ ఉన్నది. గోకవరం డిపో రాజమహేంద్రవరం డిపోలో నుండి పది బస్సులను మహిళల కోసం ఉచితంగా ఆర్టీసీ వారు నడుపుతున్నారు. అయితే పెరిగిన మహిళ ప్రయాణికుల సంఖ్యకు అనుగుణంగా ఆర్టీసీ సర్వీసులు డిపో యాజమాన్యం ఉచిత పథకం తరువాత సరిపడ బస్సులు ఏర్పాటు చేయకపోవడంతో సీతానగరం - బొబ్బిలంక- రాజమహేంద్రవరం- తొర్రేడు-ముగ్గళ్ళ-తదితర ప్రాంతాలకు వెళ్లే మహిళా ప్రయాణికులు సీతానగరం డిపోలో బస్సుల కోసం ఎదురుచూస్తూ ఉన్నారు. డిపోలో మహిళా ప్రయాణికులతో కిటకిటలాడుతూ కనిపిస్తూ ఉన్నది. మహిళా ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా ఉచిత బస్సులను మరిన్ని ఏర్పాటు చేసి ప్రయాణికుల గమ్యస్థానానికి వెళ్లే విధంగా ఆర్టీసీ అధికారులు తగు చర్యలు తీసుకోవాలని మహిళా ప్రయాణికులు కోరుతున్నారు. గోకవరం రాజమహేంద్రవరం డిపో నుండి ఆర్టీసీ ఉచిత సర్వీసులు మహిళల కోసం మరిన్ని ఏర్పాటు చేయాలని మహిళా ప్రయాణికులు ఆర్టీసీ ఉన్నతాధికారులను కోరుతూ ఉన్నారు.

# కలలు కనండి, ఆ కలలు సాకారం చేసుకోండి



- ఏలూరు ఎంపీ పుట్ట మహేష్ కుమార్

**ఏలూరు అక్టోబర్ 15 పెన్ పవర్ :** కలలు కనండి, ఆ కలలు సాకారం అయ్యేవరకూ పట్టువదలకుండా ప్రయత్నించండి అని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఉద్బోధించారు. ఏలూరు శనివారం పేటలో ని ఆయన క్యాంపు కార్యాలయంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు. బుధవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ కలలు కనండి, ఆ కలలు సాకారం అయ్యేవరకూ పట్టువదలకుండా ప్రయత్నించండి అంటూ యువతలో స్ఫూర్తి నింపిన మహనీయుడు అబ్దుల్ కలాం అన్నారు. దేశానికి ఆయన చేసిన సేవలు వెలకట్టలేనివని, తమిళనాడులోని రామేశ్వరం లో ఒక సాధారణ కుటుంబంలో జన్మించి కృషితో పట్టుదలతో అత్యున్నత శిఖరాలకు ఎదిగిన అబ్దుల్ కలాంని యువత ఆదర్శంగా తీసుకోవాలన్నారు. అబ్దుల్ కలాం స్ఫూర్తితో రాష్ట్రంలో విద్యారంగంలో ఉన్నత ప్రమాణాలు నెలకొల్పే దిశగా యువనేత నారా లోకేష్ నాయకత్వంలో సంస్కరణలు అమలు చేస్తున్న విషయాన్ని గుర్తు చేస్తూ, అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా ఆయనకు ఘనంగా నివాళి అర్పించారు.కార్యాలయ సిబ్బంది, పలువురు పార్టీ నేతలు పాల్గొన్నారు.

# డా.ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు



**తాళ్ళపూడి, పెన్ పవర్, అక్టోబర్ 15:** డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలామ్ జయంతి పురస్కరించుకుని అన్నదేవరపేటలోని డా.ఏపీజే అబ్దుల్ కలామ్ స్కూల్లో జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులు కార్యక్రమంలో పాల్గొని, పాఠశాలకి సమీపంలో ఉన్న గర్నమెంట్ హాస్పిటల్లోని రోగులకు, సిబ్బందికి పండ్లు, బిస్కెట్ ప్యాకెట్లు, చాక్లెట్లు అందజేయడం జరిగింది. ఈ నేపథ్యంలో డా.బి.నవ్యశ్రీ, సిబ్బంది విద్యార్థులను అభినందించారు. అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు ఘనంగా జరిగిన సందర్భంలో స్కూల్ కరెస్పాండెంట్ డి.ఉదయ్ కిరణ్ మాట్లాడుతూ అబ్దుల్ కలామ్ భారతీయ అంతరిక్ష శాస్త్రవేత్త అని, భారతదేశ 11వ రాష్ట్రపతిగా పనిచేశారని పేర్కొన్నారు. ఆయనను “మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా” అని కూడా పిలుస్తారని, ఆయన క్షిపణి, అణు కార్యక్రమాల అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని తెలిపారు. అనంతరం ప్రపంచ విద్యార్థి దినోత్సవ శుభాకాంక్షలు విద్యార్థులకు డి.ఉదయ్ కిరణ్ తెలియజేశారు.

# లమ్మసింగిహాస్పటల్ ని సందర్శించినజిల్లా స్టైకర్ డైరెక్టర్

కూడాకృష్ణారావు





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 15:-** చింతపల్లి మండలం లంబశింగి పి ఎస్ సి హాస్పటల్ ని సందర్శించిన స్టైకర్ డైరెక్టర్ కూడాకృష్ణారావు మాట్లాడుతూ జిల్లా ప్రభుత్వ హాస్పిటల్లో పనిచేసే డాక్టర్స్ సమ్మెలో ఉండడం కారణంగా హాస్పటల్ కు వచ్చిన రోగులకు మెరుగైన వైద్యం అందట్లేదని ఆయన వాపోయారు కావున రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్య కుమార్ యాదవ్ తక్షణమే స్పందించి వైద్యుల సమస్యలను సత్వరమే పరిష్కరించి గిరిజన ప్రాంతా రోగులకు వైద్యులను అందుబాటులో ఉంచాలని విన్నవించారు, లంబసింగి ఆరోగ్య కేంద్రంలో అత్యవసర సమయంలోనే రోగులను వేరే హాస్పటల్ కి రిఫర్ చేసే సమయంలో హాస్పటల్లో ఫోన్ సిగ్నల్ అందుబాటు లేకపోవడం వల్ల సకాలంలో అంబులెన్స్ కు ఫోన్ చేయాలన్న సిగ్నల్ ఉన్న ప్రాంతంలోకి వచ్చి వైద్య సిబ్బంది ఫోన్ చేయాల్సిన దుస్థితి ఏర్పడుతుంది మొబైల్స్ సిగ్నల్స్ అందుబాటులోకి తీసుకోని రావాలని కోరారు అలాగే హాస్పటల్లో ఎక్సరే టెక్నీషియన్ ఏర్పాటు చేయాలని లంబసింగి ప్రాంతం పర్యాటక ప్రాంతం కావడంతో నిత్యం రద్దీగా ఉండే ఈ హాస్పిటల్ కి సెక్యూరిటీ గార్డు కూడా లేకపోవడంతో మద్యం సేవించి రోగాలతో ప్రమాదాలతో అనేకమంది వైద్యం కోసం హాస్పిటల్ కి రావడం సిబ్బందితో దురుసుగా ప్రవర్తించటం మొదలైనటువంటి సమస్యలను గుర్తించారు అధికారులు ఈ సమస్యలను పరిష్కరించాలని ఆయన కోరారు ఈ సమావేశంలో బీజేపీ పార్టీ అరకు పార్లమెంట్ కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి దుక్కేరి.ప్రభాకరరావు మరియు జనసేన పార్టీ నాయకులు పోటుకూరి దొరబాబు తదితర కూటమి నాయకులు పాల్గొన్నారు

# బెన్నవరం పంచాయతీలో వీధి దీపాల ఏర్పాటు

సర్పంచ్ బచ్చలి సన్యాసమ్మ





**చింతపల్లి పెన్ పవర్ అక్టోబర్ 15 :** చింతపల్లి మండలం బెన్నవరం పంచాయతీలో సర్పంచ్ బచ్చలి సన్యాసమ్మ ఆధ్వర్యంలో బుధవారం రోజున వీధి దీపాలను ఏర్పాటు చేశారు. పంచాయతీ పరిధిలోని ఆయా గ్రామాల్లో స్థానిక కూటమి నాయకులతో కలిసి ఆమె స్వయంగా పనులను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆమె వీధి దీపాల ఆవశ్యకతను వివరించారు. పంచాయితీని అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నామన్నారు. గ్రామాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పనే లక్ష్యంగా పనిచేస్తున్నామని, ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. వీధి దీపాల ఏర్పాటుతో తమ పిల్లలు, వృద్ధులు రాత్రివేళల్లో సురక్షితంగా నడవగలరని, దొంగతనాలకు భయపడాల్సిన అవసరం ఉండదని గ్రామస్తులు సంతోషం వ్యక్తం చేశారు. ?బెన్నవరం పంచాయతీలో వెలిగిన ఈ దీపాలు.. కేవలం వీధులకు మాత్రమే కాదు, అభివృద్ధి పట్ల స్థానిక నాయకత్వానికి ఉన్న నిబద్ధతకు కూడా వెలుగునిచ్చాయనీ పలువురు గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు టీడీపీ అరుకు పార్లమెంటు ఉపాధ్యక్షులు పూజారి నారాయణమూర్తి, బీజేపీ నాయకులు ఉల్లి రమణ, సాంబశివ, టీడీపీ నాయకులు మరిగల చంటిబాబు, పూజారి నాగేశ్వరరావు, డిప్పల రాజు, వంతల సతీష్, జర్త రాజేంద్ర, ముర్ల త్రినాద్, మువ్వల సత్తిబాబు, తామర్ల రమేష్, జనసేన నాయకులు కరేగి మత్స్యరాజు, వంతల రాజు, మువ్వల నాగేశ్వరావు, శోభ నూకరాజు, వంతల రాత్రినాద్, పిసా ఉపాధ్యక్షుడు రమణ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మారుమూల ప్రాంతంలో అల్లూరి జిల్లా కలెక్టర్ పల్లెనిద్ర...





**అడ్డతీగల, పెన్ పవర్, అక్టోబర్ 15:** అడ్డతీగల మండలం లో మారుమూల గ్రామమైన చాకిరేవుల గ్రామంలో మంగళవారం రాత్రి అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ పల్లెనిద్ర చూశారు. ముందుగా అడ్డతీగల గ్రామ శివారు ఏకలవ్య మోడల్ స్కూల్ ను సందర్శించారు. విద్యార్థులతో మాట్లాడిన అనంతరం ప్రతి విద్యార్థికి అర్థమయ్యే రీతిలో విద్యాబోధనలు ఉండాలని కలెక్టర్ ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం వీరవరం ఆశ్రమ పాఠశాలను సందర్శించారు విద్యార్థులకు విద్యాబోధనపై పలు సూచనలు ఇచ్చారు. మెనూ ప్రకారం పిల్లలకు ఆహారం అందజేయాలని సిబ్బందికి కలెక్టర్ సూచించారు. సుమారు రాత్రి 9 గంటల ప్రాంతంలో చాకిరేవుల గ్రామానికి చేరుకున్న జిల్లా కలెక్టర్ కు గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు, గ్రామంలో మహిళలు గ్రామానికి విచ్చేసిన జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ కు హారతులు ఇచ్చి పూలమాలలతో సత్కరించారు. బిజెపి జిల్లా కార్యదర్శి ఈ. స్వప్న కుమారి జిల్లా కలెక్టర్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. జిల్లా కలెక్టర్ కు శాలువా కప్పి స్వప్న కుమారి స్వాగతం పలికారు, అనంతరం గ్రామసభ నిర్వహించారు. గ్రామస్తులు వారి గ్రామానికి కావలసిన కనీస అవసరాలు గురించి కలెక్టర్ కు వివరించారు.త్రాగునీరు, వ్యవసాయానికి నీరు అందక ఇబ్బందులు పడుతున్నామని ,వైద్యం విషయంలో సంతృప్తిగా ఉన్నదని కలెక్టర్ దృష్టికి తీసుకువచ్చారు. చాకిరేవుల గ్రామానికి దగ్గరలో ఉన్న నక్కల మెట్ట గ్రామానికి సరి అయిన రోడ్డు సదుపాయం, విద్యుత్ సదుపాయం కల్పించాలని కోరారు. అలాగే ప్రతి ఇంటికి మంచి నీటి కుళాయి కల్పించాలని అలాగే కొద్దిపాటి వర్షానికి కరెంటు లేక ఇబ్బంది పడుతున్నామని, గ్రామంలో ఉన్న స్కూల్ బిల్డింగ్ శిథిలావస్థకు చేరుకుందని వర్షం వస్తే స్కూల్ మొత్తం తడిసి ముద్దవుతుందని దీనివలన పిల్లలు ఇబ్బంది పడుతున్నారని, చాకిరేవుల గ్రామాన్ని ఆనుకుని 25 గ్రామాలు ఉన్నాయని వీటి మధ్యలో ఒక వాగు ప్రవహిస్తుందని, ఆ వాగుపై వంతెన నిర్మాణం చేపట్టాలని జిల్లా కలెక్టర్ కు విన్నవించారు, గ్రామంలో ఉన్న ప్రతి సమస్యను గ్రామస్తులు వివరించారు. అనంతరం కలెక్టర్ ఆ సమస్యలకు సంబంధించిన అధికారులను పిలిచి వారి సమస్యలను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం డ్వాక్రా మహిళలతో కలెక్టర్ ముచ్చటించారు. ఈ కార్యక్రమం సుమారు రాత్రి 11 గంటల వరకు కొనసాగింది. అనంతరం స్కూల్ బిల్డింగ్ లో జిల్లా కలెక్టర్ పల్లెనిద్ర చేశారు. ఈ కార్యక్రమంలో రంపచోడవరం ప్రాజెక్టు అధికారి బి. స్మరణ్ రాజ్, రంపచోడవరం సబ్ కలెక్టర్ శుభం నోక్వాల్ అన్ని శాఖల అధికారులు, మరియు గ్రామ సర్పంచ్ వార్డు మెంబర్లు గ్రామ పెద్దలు గ్రామస్తులు మరియు బలగాలను మోహరించి పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## కనకదుర్గ అమ్మవారి మహా అన్నదానం .

- అన్నదానం లో ఏడు వేలమంది స్త్రీలు .





**రౌతులపూడి పెన్ పవర్ అక్టోబర్ 15 .** స్థానిక రౌతులపూడి గ్రామంలో వెలసిన కనకదుర్గ అమ్మవారి విజయదశమిని పురస్కరించుకుని దేవి నవరాత్రులు తొమ్మిది రోజులు అంగరంగ వైభవంగా వేడుకలు నిర్వహించారు. మండలంలోనే అతి వైభవంగా రోజుకో సాంఘిక సంస్కృతిక పౌరాణిక నాటకాలతో అతి సుందరమైన విద్యుత్ కాంతులతోదేవి నవరాత్రులను ఘనంగా నిర్వహించారు. కనకదుర్గ అమ్మవారి ప్రియ పాత్రులైన ఆలయ కమిటీ వారు అమ్మవారి ఆశీస్సులుతో బుధవారం ఉదయం 11 గంటల నుండి ఆలయం వద్ద అమృత మహా అన్నదాన కార్యక్రమాన్ని అతి భారీ ఎత్తున గ్రామ పెద్దల సహకారంతో ప్రారంభించారు. ఈ అన్నదానం లో
మండల చుట్టుప్రక్కల గ్రామాల నుండి అమ్మవారి ప్రసాదాన్ని స్వీకరించడానికి సుమారు ఏడు వేలమంది స్త్రీలు పాల్గొనడం అమ్మవారి మహిమగా కనువిందుచేసింది. అన్నదాన ఏర్పాటులో భాగంగా భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఆలయ కమిటీ వారు అన్ని ఏర్పాట్లు చేశారు.
స్త్రీలకు, పురుషులకు వేరు వేరు
కౌంటర్లను ఏర్పాటు చేసి ,అమ్మవారి అన్నదానప్రసాదాన్ని భక్తజన సందోహానికి అందించారు. ప్రతి ఒక్కరు కనకదుర్గ అన్న ప్రసాదాన్ని స్వీకరించి ఇంతటి భక్తిశ్రద్ధలతో ముందు ఉంటున్న ఆలయ కమిటీ వారికి స్థానిక గ్రామస్తులే గాక మండల స్థాయి భక్తులు కూడా శ్రీ కనకదుర్గ అమ్మవారి దీవెనలు మెండుగా ఉండాలని అమ్మవారిని కోరారు.

## రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ కమిషనర్ గా రాహుల్ మీనా బాధ్యతలు స్వీకరణ





**రాజమహేంద్రవరం, "పెన్ పవర్, అక్టోబర్,15:**రాజమహేంద్రవరం నగరపాలక సంస్థ (ఆర్ఎంసి) కమిషనర్ గా రాహుల్ మీనా బుధవారం బాధ్యతలు స్వీకరించారు. కాకినాడ జిల్లా జాయింట్ కలెక్టర్ గా పనిచేస్తున్న ఆయనను రాజమహేంద్రవరం మునిసిపల్ కార్పొరేషన్ కు కమిషనర్ గా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు ఆర్ఎంసి కార్యాలయంలో కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించారు. తొలుత కార్యాలయ ఆవరణలోని శ్రీశ్రీశ్రీ అభయ కనకదుర్గాదేవి అమ్మవారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాహుల్ మీనా మాట్లాడుతూ, ప్రజా ప్రతినిధులు, ఇతర ప్రభుత్వ శాఖల సమన్వయంతో నగరపాలక సంస్థ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. నగర ప్రజలకు అందుబాటులో ఉంటానని, సమస్యలుంటే తనను సంప్రదించాలని కోరారు. నగర ప్రజలకు మెరుగైన పారిశుద్ధ్యం, మౌలిక సదుపాయాలు కల్పిస్తామని వెల్లడించారు. సాంకేతికత సాయంతో గోదావరి పుష్కరాలను వైభవంగా నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తామని వివరించారు. కార్పొరేషన్ ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు అధికారులు, సిబ్బంది సహకరించాలని కోరారు. అనంతరం పలువురు అధికారులు కమిషనర్ కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ పి.వి.రామలింగేశ్వర్, డిప్యూటీ కమిషనర్ ఎస్.వెంకటరమణ, సెక్రటరీ జి.శైలజ వల్లి, ఎస్ఈ(ఇంఛార్జి) రీటా, ఎంహెచ్ఓ వినూత్న, డిప్యూటీ సిటీ ప్లానర్ నాయుడు, రెవెన్యూ అధికారులు సీహెచ్ శ్రీనివాసరావు, రవికుమార్, మేనేజర్ ఎండి అబ్దుల్ మలిక్, ఈఈ మదర్షా అలీ, సీఓసీ ఇంఛార్జి రవితేజ, అకౌంటెంట్ నాగమణి, సీఎంఎం రామలక్ష్మి, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.
మర్యాదపూ ర్వకంగా జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలసిన కమిషనర్ రాజీవ్ మీనా
నగరపాలక సంస్థ నూతన కమిషనర్ రాహుల్ మీనా బుధవారం జిల్లా కలెక్టర్ కీర్తి చేకూరిని కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కమిషనర్గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు కలెక్టర్ కీర్తి చేకూరి శుభాకాంక్షలు తెలియజేశారు.
నగరపాలక సంస్థ పరిధిలోని పలు అభివృద్ధి అంశాలు, ప్రజా సౌకర్యాల మెరుగుదల, శానిటేషన్, మౌలిక సదుపాయాల కల్పన పై అంశాలపై ఇరువురు చర్చించారు.

## 43వ వార్డులో ఆయేషా మసీదు షెడ్డుకు ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ శంకుస్థాపన



**రాజమహేద్రవరం , పెన్ పవర్, అక్టోబర్,15:**గత ఎన్నికల్లో తమ ఘన విజయానికి కారకులైన ముస్లిం వర్గాల సంక్షేమానికి, వారి అభివృద్ధికి తాము సహాయ సహకారాలు అందిస్థామని సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు) అన్నారు. సుమారు రూ.10 లక్షల వ్యయంతో 43వ వార్డులోని ఆయేషా మసీదు లో షెడ్డు నిర్మాణానికి బుధవారం ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ సమయంలో తొలుత ఈ మసీదులో ఇఫ్తార్ విందు ఇచ్చి మిగతా వాటిని సందర్శించడం తమకు సెంటిమెంటు అని చెప్పారు. 2019 ఎన్నికల లో తన సతీమణి ఆదిరెడ్డి భవానీకి, 2024 ఎన్నికల్లో తనకు మద్దతు ఇచ్చి ఈ మసీదు పెద్దలు, నాయకులు ఘన విజయం సాధించడంలో కీలక పాత్ర పోషించారన్నారు. తమ భవానీ చారిటబుల్ ట్రస్టు ద్వారా ఈ షెడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశామని, 45 రోజుల్లో దీన్ని పూర్తి చేస్తామని ఆయన చెప్పారు. రాజేంద్రనగర్ మసీదుకు పొజిషన సర్టిఫికెట్ గురించి కృషి చేశామని తమ భవాని చారిటబుల్ ట్రస్టు ద్వారా రూ.లక్ష ఇచ్చామని, తన మిత్రులు రూ.50 వేలు ఇచ్చారని ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు చెప్పారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి కాశీ నవీన్ కుమార్, వి శంకర్, ముస్లిం మైనారిటీ నాయకులు చాన్ బాషా, ఎస్ కె బషీర్, అస్లాం, ఎండీ బాబా ఖాన్ (ఖాన్ భాయ్), అప్సరీ, రఫీ, ఎండీ షాజన్,అహ్మద్ ఉనిషా, మసీదు కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## కల్తీ మద్యం పాపం వైసీపీదే



**వై రామవరం,పెన్ పవర్, అక్టోబర్ 15 :** కల్తీ మద్యం పాపం ఆనాడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం దే నని వై రామవరం మండల టిడిపి అధ్యక్షుడు పొత్తూరు కాంతారెడ్డి ఆరోపించారు. మండల కేంద్రమైన వైరామవరం లో బుధవారం పార్టీ కార్యకర్తలతో సమావేశం నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కాంతరెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలో మాజీ ఎమ్మెల్యే ధనలక్ష్మి, ఎమ్మెల్సీ అనంతబాబు ఆధ్వర్యంలో ఏజెన్సీలో జే బ్రాండ్ మద్యం ఏరులై పారించిన సంగతి మర్చిపోయారా అని ప్రశ్నించారు. ఆన్లైన్ అమ్మకాలు చేస్తున్నామని అధిక ధరలకు అమ్మి ఆఫ్ లైన్ అమ్మకాలు సంగతి మర్చిపోయారా అన్నారు. దసలవారీగా మద్యాన్ని నిషేధిస్తామని చెప్పి జే బ్రాండ్ మద్యం అమ్మకాలు సాగించిన సంగతి ప్రజలకు గుర్తే వుండే ఉందని అన్నారు. ప్రస్తుతం నకిలీ మద్యం తయారు చేస్తూ పట్టుబడిన మధుసూదన్ రావు వైసీపీ మాజీ మంత్రి జోగి రమేష్ అనుచరుడని గుర్తు చేశారు. ఇటువంటి తప్పులు చేస్తూ కూటమి ప్రభుత్వంపై బురద చల్లడం ఎంతవరకు సమంజసం అని ప్రశ్నించారు. ఈ సమావేశంలో మండల ప్రధాన కార్యదర్శి కే చిన్నాలు దొర, యూనిట్ ఇంచార్జ్ కుప్ప శ్రీను, ఇంచార్జ్ ఎం వెంకటేశ్వర్లు, కే లక్ష్మణరావు, కే సుబ్బన్న దొర,సిహెచ్ బుల్లి దొర, కే నాగేశ్వరరావు, పి గంగరాజు పాల్గొన్నారు.

## అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్లో సిపిఆర్ పై అవగాహన కార్యక్రమం..






**అడ్డతీగల ,పెన్ పవర్, అక్టోబర్15:** అడ్డతీగల కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో బుధవారం సిపిఆర్ ఎలా చేయాలి అన్నదానిపై అవగాహన సదస్సు నిర్వహించారు.ఎవరైనా ప్రమాదవశాత్తు ఏదైనా ప్రమాదం జరిగినప్పుడు ఎటువంటి,నివారణ చర్యలు తీసుకోవాలి అనే అంశంపై అవగాహనకల్పించారు.కార్యక్రమంలో డాక్టర్ శ్రీహర్ష సి పి ఆర్ ఎలా చేయాలో ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారికి నేర్పించారు.ఈ కార్యక్రమంలో హాస్పిటల్ కౌన్సిలర్ నారే. వాసు మాట్లాడుతూ, సిపిఆర్ యొక్క అవస్యకతను వివరించారు.ప్రమాదం జరిగినప్పుడు ఎలాంటి నివారణ చర్యలు తీసుకోవాలి, వాటిని ఎలా అధిగమించాలి అనే వాటి గురించి వివరించారు. అనంతరం అవగాహనా ర్యాలీ హాస్పిటల్ ఆవరణలో చేసారు. ఈ కార్యక్రమం లో హాస్పిటల్ స్టాఫ్, హెడ్ సిస్టర్, దేవుడు, ఊహ, సునీత, విజయ, శానిటేషన్ స్టాఫ్, గ్రామస్తులు పాల్గొన్నారు.

# డైమండ్స్ లయన్స్ ఆధ్వర్యంలో అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**తాడేపల్లిగూడెం, పెన్ పవర్ అక్టోబర్ 15 :**భారత దేశపు మాజీ రాష్ట్రపతి, లి“మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా”లిగా ప్రసిద్ధి పొందిన డాక్టర్ ఏ.పి.జె. అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా, తాడేపల్లిగూడెం డైమండ్స్ లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో, పేరిచర్ల ఫౌండేషన్ సహకారంతో స్థానిక గర్ల్స్ హైస్కూల్‌లో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి లయన్ ఇంద్రవాణి అధ్యక్షత వహించారు.

ఈ సందర్భంగా లయన్ పేరిచర్ల మురళీ కృష్ణరాజు మాట్లాడుతూ, డాక్టర్ అబ్దుల్ కలాం భారత రక్షణ రంగంలో క్షిపణి సాంకేతికత అభివృద్ధిలో కీలక పాత్ర పోషించారని, అలాగే భారతదేశపు తొలి ఉపగ్రహ ప్రయోగ వాహన రూపకల్పనలో ముఖ్యమైన సేవలు అందించారని తెలిపారు. పృథ్వీ, అగ్ని వంటి బాలిస్టిక్ క్షిపణుల అభివృద్ధిలో ఆయన చేసిన కృషి దేశ చరిత్రలో చిరస్మరణీయమని చెప్పారు. ఆయన జీవితం భావి తరాల విద్యార్థులకు స్ఫూర్తిదాయకమని, అందుకే ఆయనను లి“మిస్సైల్ మ్యాన్ ఆఫ్ ఇండియా”లిగా కీర్తిస్తున్నామని అన్నారు.

లయన్ ఇంద్రవాణి మాట్లాడుతూ, డాక్టర్ కలాం గారు భారతదేశ 11వ రాష్ట్రపతిగా సేవలందించారని, తన వినయం, అంకితభావం, దేశాభివృద్ధి పట్ల నిబద్ధతతో ప్రజల మన్ననలు పొందారని తెలిపారు. ఆయన రచించిన “వింగ్స్ ఆఫ్ ఫైర్” వంటి పుస్తకాలు విద్యార్థులకు ప్రేరణగా నిలుస్తాయని అన్నారు.

అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా విద్యార్థుల కోసం వ్యాసరచన పోటీలు నిర్వహించామని, అదేవిధంగా గ్లోబల్ హ్యాండ్ వాష్ డే సందర్భంగా విద్యార్థులకు శుభ్రత ప్రాముఖ్యతను తెలియజేసి చేతులు శుభ్రం చేసే విధానం గురించి అవగాహన కల్పించామని ఆమె తెలిపారు.

ఈ కార్యక్రమంలో లయన్ మద్దూకూరి మెహర్ ప్రసాద్, తమ్ముబత్తుల సత్యనారాయణ, పాఠశాల ఉపాధ్యాయులు వి. సుబ్బలక్ష్మి, కె. రామకృష్ణ, కె. రత్నకుమారి, శశికళ, కె. కృష్ణరాజు, కె. కారుణ్య, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

# జగన్ అభివృద్ధి వికేంద్రీకరణ విధానాలను కాపీ కొడుతున్న చంద్రబాబు, లోకేష్ లు

- రాష్ట్రంలోని ప్రాజెక్టులను ప్రైవేటు పరం చేయడం, అమ్మడం సంపద సృష్టా ?
- కల్తీ మద్యం దందా పై సిబిఐతో విచారణ జరిపించాలి
- మీడియా సమావేశంలో మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ విమర్శలు




**రాజమహేంద్రవరం, పెన్ పవర్,అక్టోబరు15:** గతంలో రాష్ట్ర అభివృద్ధిలో భాగంగా వైసిపి ప్రభుత్వం, జగన్ అనుసరించిన అభివృద్ధి వికేంద్రీకరణ విధానాలను(పాలసీ ) నేటి ప్రభుత్వంలో చంద్రబాబు నాయుడు, లోకేష్ లు కాపీ కొడుతున్నారని వైఎస్ఆర్సిపి రాష్ట్ర అధికార ప్రతినిధి, మాజీ ఎంపీ మార్గాని భరత్ రామ్ ఎద్దేవా చేసారు. జగన్ చేసిన పనులను, చర్యలను విమర్శించిన చంద్రబాబు, లోకేష్ లు వారు ప్రభుత్వంలో చేస్తున్నదేమిటని భరత్ రామ్ ప్రశ్నించారు. స్థానిక మార్గాని ఎస్టేట్స్ లోని వైసిపి కార్యాలయంలో బుధవారం మీడియా సమావేశంలో భరత్ మాట్లాడుతూ, హైదరాబాద్ అభివృద్ధి కేవలం తొమ్మిది సంవత్సరాల చంద్రబాబుపాలన వల్లనే కాలేదని, ఆయన ముందు, తర్వాత ముఖ్యమంత్రుల పాత్ర ఉందని గుర్తు చేశారు. 1991లోనే ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ఐటీ వచ్చిందన్నారు. చంద్రబాబు హయాంలో హైటెక్ సిటీ బిల్డింగ్ కట్టి, ఆయన సామాజిక వర్గాలు, బినామీల అభివృద్ధికి దోహద పడ్డారని వ్యాఖ్యానించారు. నేడు రాష్ట్రంలో మాల్స్ పేరుతో విశాఖ, విజయవాడలో కోట్ల విలువైన భూములను, మెడికల్ కాలేజీలను ప్రైవేటు పరం చేస్తూ రాష్ట్రాన్ని అమ్మేస్తున్నారని భరత్ విమర్శించారు.

చంద్రబాబు పాలన లో విభజిత ఏపీలోను ఎటువంటి అభివృద్ధి లేదని, సీపోర్ట్ లు, 9 ఫిషింగ్ హార్బర్స్ కు శ్రీకారం చుట్టింది జగన్ అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి ని ప్రచారం చేసుకోవడంలో వైఫల్యం చెందామని ఆయన అన్నారు.

గూగుల్ డేటా సెంటర్ ఏపీకి రావడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. పి పి పి విధానంలో పబ్లిక్ ప్రాపర్టీ ఉండదని భరత్ అన్నారు. సుమారు రూ .4 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే మెడికల్ కళాశాలలు ప్రైవేటుపరం కాకుండా ఉంటాయని, నాబార్డ్ , ఇతర పథకాల ద్వారా నిధులు లభ్యతను జగన్ సిద్ధం చేసారన్నారు. పేద విద్యార్థులకు వైద్య విద్య, పేద ప్రజలకు ఆధునిక వైద్యం అందించాలనే చిత్త శుద్ధి ఈ ప్రభుత్వానికి ఉన్నట్లయితే కేవలం రూ.2 వేల కోట్లు ఖర్చు చేస్తే సరిపోతుందని ఆయన అన్నారు. వేల కోట్లు విలువైన ప్రభుత్వ భూములను, ఆస్తులను ప్రైవేటు పరానికి దారదత్తం చేస్తున్న కూటమి ప్రభుత్వ పెద్దలు నిధులు లేవని తప్పించుకోవడం శోచనీయమన్నారు. వందల కోట్లు ప్రజా ధనం, పర్యావరణం నాశనమైందని రిషికొండ నిర్మాణాన్ని విమర్శించి, ఇప్పుడు అమ్మేయడానికి సిద్ధపడటం ప్రభుత్వ ద్వంద్వనీతికి అర్థం పడుతుందని విమర్శించారు. నకిలీ మద్యం కేసులో ప్రధాన నిందితుడు జయచంద్రారెడ్డి వైసీపీ కోవర్ట్ అంటున్నారని అయితే, ఎమ్మెల్యే టికెట్ ఎలా ఇచ్చారో చంద్రబాబు సమాధానం చెప్పాలని భరత్ డిమాండ్ చేసారు. ములకల చెరువు, ఇబ్రహీంపట్నం లు మాత్రమే కాదని, 16 నెలలుగా కాలంగా రాష్ట్ర ప్రజలతో నకిలీ మద్యం తాగిస్తున్నారని ఆయన ఆందోళన వ్యక్తంచేసారు. ఈ దందా పై సిబిఐ విచారణ చేయించాలని, అన్ని అంశాలు బయటకు వస్తాయని ఆయన అన్నారు. సిట్ వల్ల ఎటువంటి ఉపయోగం ఉండదని, టిడిపి నేతలపై సిట్ కేసు నమోదు చేస్తుందా అని భరత్ ప్రశ్నించారు. ఈ సమావేశంలో వైసిపి నాయకులు పాల్గొన్నారు.

# భారత క్షిపణి పితామహుడు అబ్దుల్ కలాం జయంతి



**అంబాజీపేట, పెన్ పవర్,అక్టోబర్15:**ప్రతీ విద్యార్థి అబ్దుల్ కలాం జీవితాన్ని స్ఫూర్తిగా తీసుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని హెచ్ ఎం. కె. సాయిరామ్ అన్నారు.

అంబాజీపేట ఉన్నత పాఠశాల లో అబ్దుల్ కలామ్ జయంతి వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. భారత క్షిపణి పితామహుడు, భారతరత్న , మాజీ రాష్ట్రపతి డా. ఏ. పి.జె.అబ్దుల్ కలాం చిత్రపటానికి పాఠశాల హెచ్ ఎం. పూలమాల వేసి నివాళు లు అర్పించారు. ఉపాధ్యాయులు పుష్పగుచ్ఛాలు ఉంచి వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో బి.ఎస్.ఎన్. మూర్తి, స్టాఫ్ సెక్రటరీ రామలింగేశ్వర రావు, సైన్స్ ఉపాధ్యాయులు రాంబాబు, సత్తిబాబు, అరుణ జ్యోతి, పూర్ణిమ, అంజిబాబు పిఈటి ఆదిలక్ష్మి, విద్యార్థిని విద్యార్థినులు పాల్గొన్నారు.

## మండల ఎంఆర్పీఎస్,ఎంఎస్పీ కమిటీల నియామకం



ఎమ్మార్పీఎస్ ,ఎంఎస్పి వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు మండల ఎంఆర్పిఎస్ గ్రామ కమిటీల పర్యవేక్షకులు గరభారపు శ్రీనివాస్ మాదిగ ఆధ్వర్యంలో మంగళవారం స్థానిక రజక కమ్యూనిటీ హాల్ నందు ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి అనుబంధ సంఘాల సమావేశం జరిగింది.

ఈ సమావేశానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇంచార్జ్ బయ్యవరపు రాజేశ్వరరావు మాదిగ,ఎమ్మెస్ పి జిల్లా అధ్యక్షులు కొడమంచిలి వెంకట్రావు మాదిగ ,ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు గడ్డం వినోద్ మాదిగ హాజరై ఎమ్మార్పీఎస్ , ఎంఎస్పి ఎం ఈ ఎఫ్ నూతన కమిటీలను ప్రకటించారు.ఎం ఎస్పి మండల కమిటీ అధ్యక్షులుగా గరభారపు శ్రీనివాస్ మాదిగ ములపర్తి నాగేశ్వరరావు మాదిగ ,రామవరపు రాజేష్ మాదిగలు ఉపాధ్యక్షులుగాను, ప్రధానకార్యదర్శిగా ములపర్తి భూషణం మాదిగ, కార్యదర్శిగా పులిగుర్తి రాములు మాదిగ పైడిమల్ల అప్పారావు మాదిగ కోశాధికారిగా,చిడిపి ప్రసాద్ మాదిగ ,ఇండిగమెల్లి సురేష్ మాదిగలు ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా నియమితులయ్యారు.ఎమ్మార్పీఎస్ మండల కమిటీ అధ్యక్షులుగా చాపల సూరిబాబు మాదిగ, మద్దాల శ్రీను మాదిగ

జగ్గారపు చిరంజీవి మాదిగ ఉపాధ్యక్షులుగాను , ప్రధాన కార్యదర్శిగా కుందేటి గగాధర్, కొల్లి మునలయ్య మాదిగ కార్యదర్శిగా,లంక డానియల్ మాదిగ కోశాధికరిగా,ఎంఈఎఫ్ మండల అధ్యక్షులు పైడిమల్ల లక్ష్మణరావు మాదిగలను ఎన్నిక చేయడం జరిగింది .ఈ కమిటీల నిర్మాణానికి అనపర్తి నియోజకవర్గం ఎమ్మార్పీఎస్ ఇంచార్జ్ దాసరి రవికుమార్ మాదిగ, సీతానగరం మండల ఎమ్మార్పీఎస్ ఇన్చార్జ్ కొమ్ముకూరు వీరబాబు మాదిగ, కొవ్వూరు ఇంఛార్జి ముప్పిడి డానియల్ మాదిగ , నిడదవోలు ఇంఛార్జి గాలంకి రాము మాదిగ , ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు, స్థానిక సీనియర్ మాదిగ నాయకులు పెద్ద ఎత్తున మాదిగ మహిళలు పాల్గొన్నారు.

# శ్రీవల్లి సుబ్రమణ్యేశ్వర స్వామి వారి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం.

- భారీ ఎత్తున అన్నసమారాధన ..
- మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజాకు చిరు సత్కారం





**కోరుకొండ,పెన్ పవర్, అక్టోబర్ 15:** కోరుకొండ మండల%శీ% బూరుగుపూడి గ్రామంలో చెరువుగట్టు వద్ద నూతనంగా నిర్మించిన ఆలయంలో శ్రీవల్లి దేవసేన సుబ్రహ్మణ్యేశ్వర స్వామి విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్థంభం స్థాపన మహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించారు. బుధవారం ఉదయం నుంచి ఆలయ ప్రాంగణంలో స్వామివారికి వేద పండితులు, ఆలయ ప్రధాన అర్చకుల సారధ్యంలో ప్రత్యేక పూజ కార్యక్రమాలు, యజ్ఞాలు, యాగాలు శాస్త్రోక్తంగా జరిపారు. మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా, ఆలయ కమిటీ సభ్యులు యాగశాలలో ప్రత్యేక పూజ కార్యక్రమం జరిపారు. ఆలయ కమిటీ సభ్యులు రాజాకు చిరు సత్కారం చేశారు. ఉదయం నుండి కొనసాగిన హెూమాలు, ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో జిల్లా వ్యవసాయ శాఖ మాజీ డైరెక్టర్ కంటే వినయ్ తేజ దంపతులు చేతుల మీద వివిధ ఆద్యాత్మిక కార్యక్రమాలు చేపట్టారు. అలాగే హెూమాల్లో చింతల వెంకటేశ్వరరావు దంపతులు, మానేపల్లి సుబ్బారావు దంపతులు, అడపా కిట్టయ్య, నంది సూరిబాబు, కమిటీ నిర్వాహకులు తదితరులు పాల్గొన్నారు. స్వామి వారికి వివిధ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా బూరుగుపూడి పరిసరాల నుంచి తరలి వచ్చిన భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. గ్రామానికి చెందిన ఆడబిడ్డలు, మహిళలు పెద్ద ఎత్తున స్వామి వారిని దర్శించుకున్నారు. తమ మొక్కలు చెల్లించుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# విశాఖలో గూగుల్ డేటా సెంటర్‌తో రెండు లక్షల ఉద్యోగాలు

- రాష్ట్ర అభివృద్ధికి నాంది పలికే చారిత్రక నిర్ణయం - టీడీపీ నేతలు




**కాకినాడ, అక్టోబర్ 15 ,పెన్ పవర్:**
విశాఖపట్నంలో ప్రపంచ ప్రఖ్యాత గూగుల్ సంస్థ ఏర్పాటు చేయబో తున్న భారీ డేటా సెంటర్ రాష్ట్రానికి అపూర్వమైన ఉపాధి అవకాశాల ను తీసుకువస్తుందని తెలుగుదేశం పార్టీ నేతలు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా ప్రత్యక్షంగా లక్ష మందికి, పరోక్షంగా మరో 80 వేల మందికి ఉపాధి లభిస్తుందని వారు పేర్కొన్నారు.బుధవారం కాకినాడ జిల్లా పార్టీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో జిల్లా టీడీపీ అధ్యక్షుడు జ్యోతుల నవీన్ కుమార్, ఎంపీ సానా సతీష్ బాబు, ఎమ్మెల్సీ కర్రి పద్మశ్రీ, మాజీ ఎమ్మెల్యే ఎస్.వి.ఎస్.ఎన్. వర్మ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ “గూగుల్ సంస్థను విశాఖకు తీసుకురావడం కూటమి ప్రభుత్వానికి చారిత్రక విజయమే. సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్ 13 నెలలుగా నిరంతరం శ్రమించడంతో ఈ కల సాకారం అవుతోంది,” అని తెలిపారు.వారు మరోసారి స్పష్టం చేశారు.రూ. 1.35 లక్షల కోట్ల పెట్టుబడితో ఏర్పడ నున్న ఈ డేటా సెంటర్ ఆసియా ఖండంలోనే అతిపెద్దది. దీని ద్వారా రాష్ట్రానికి కొత్త ఆర్థిక దిశ దక్కుతుంది.”నేతలు గత ప్రభుత్వంపై విమర్శలు చేస్తూ “మునుపటి జగన్ పాలనలో కక్షపూరిత నిర్ణయాల వల్ల పరిశ్రమలు రాష్ట్రం దాటాయి, అప్పులు మాత్రం పెరిగాయి. కానీ సీఎం చంద్రబాబు తన దూరదృష్టి, అంతర్జాతీయ పరిచయాలతో పెట్టుబడులను తిరిగి రాష్ట్రంలోకి తెస్తున్నారు,” అన్నారు.మంత్రి లోకేష్ చొరవతో రాష్ట్రంలో ఇప్పటివరకు 10 లక్షల కోట్ల పెట్టుబడులు ఆమోదం పొందాయని, పరిశ్రమల విస్తరణతోపాటు ఉపాధి సృష్టి దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని పేర్కొన్నారు.ఈ సందర్భంగా నేతలు సీఎం చంద్రబాబు, మంత్రి లోకేష్‌ల నాయకత్వాన్ని ప్రశంసిస్తూ “వారి ప్రయత్నాల ఫలితంగా ఆంధ్రప్రదేశ్ ఐటీ మ్యాప్‌లో కొత్త దశలోకి ప్రవేశించింది” అని అభిప్రాయపడ్డారు.సమావేశంలో టీడీపీ నాయకులు వాసిరెడ్డి ఏసుదాసు, నురుకుర్తి వెంకటేశ్వరరావు, సుంకర పావని, ఎండి జహీరుద్దీన్ జిలానీ, చప్పిడి వెంకటేశ్వరరావు, బోళ్ళ కృష్ణమోహన్, కాకరాపల్లి చలపతి, మేకా లక్ష్మణమూర్తి, ఆళ్ల బాలకృష్ణ, దేవు వెంకన్న, తలాటం హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ పంపిణీలో డీలర్లు నిబంధనలు పాటించాలి

- జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్



**ఏలూరు అక్టోబర్ 15 పెన్ పవర్ :** రేషన్ పంపిణీలో నిబంధనలు పాటించి రేషన్ డీలర్లు కూటమి ప్రభుత్వానికి మంచి పేరు తేవాలని జిల్లా జాయింట్ కలెక్టర్ అభిషేక్ గౌడ్ రేషన్ డీలర్లకు సూచించారు. బుధవారం సివిల్ సప్లయస్ జాయింట్ కలెక్టర్ ను ఏలూరు జిల్లా డీలర్స్ యూనియన్ తరుపున రాజులపాటి గంగాధర్ గౌడ్, అధ్యక్షతన కలిసిపూల బొకే తో స్వాగతించారు. ఈ కార్యక్రమంలో నాయకులు
కృష్ణం రాజు, వెంకట్రావు నాగేశ్వరావు, వెంకటేశ్వరావు పలువురు డీలర్లు పాల్గొన్నారు.

# జిల్లాకలెక్టర్,కు వివిధసమస్యలపై వినతిపత్రం అందజేత

- వై.యస్.ఆర్.సి.పి.మండలనాయకులు కార్యకర్తలు



**వి.ఆర్.పురం పెన్.పవర్.అక్టోబర్.15**
చింతూరులో బుధవారం జరిగినఐటీడీఏ,గ్రీవెన్స్,కు జిల్లాకలెక్టర్,రావడంతో వి.ఆర్.పురం వై.యస్.ఆర్.సి.పి. జిల్లాఅధికార ప్రతినిధి చిక్కాల బాలకృష్ణ,ఆర్టిఐ విభాగం జిల్లాఅధ్యక్షులు బొడ్డుసత్యనారాయణ,రేఖపల్లి ఎంపీటీసీ బంధం విజయలక్ష్మి,జిల్లాకలెక్టర్,కలసిపోలవరం ప్రాజెక్టు కారణంగా సర్వం కోల్పోతున్న నిర్వాసితులసమస్యలను వినతిపత్రంద్వారా తెలియజేయడం జరిగింది.వినతిప త్రంలో తెలియజేయబడిన వివరాలు18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికీ ఆర్.అండ్.ఆర్.ప్యాకేజీ ఇవ్వాలని, గృహాల స్ట్రక్చర్,విలువలు పెండింగ్,లోఉన్న సమస్యలు, గత ప్రభుత్వహయాంలో మంజూరైన రహదారులు మండ లంలోని అన్నవరం బ్రిడ్జి నిర్మాణాన్ని చేపట్టాలని,బ్రిడ్జి లేకపోవడంతో ప్రజలు,వృద్ధులు,వికలాంగులు,ప్రభుత్వ పాఠశాలకు వెళుతున్న విద్యార్థులు నానా ఇబ్బందులు పడుతున్నారని,బాలింతలు,గర్భిణిస్త్రీలుకొరకు108,104అంబులెన్స్,లు రహదారిలేక వెళ్లలేని పరిస్థితిలో ఉన్నా యని,అంబులెన్స్,లు రాకపోవడంతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతూ వైద్యశాలకు వెళ్లుతున్నారని, తెలిపారు.గతప్రభుత్వ హయాంలో మంజూరు అయిన వరదల రహదారులు వెంటనే నిర్మాణం చేపట్టాలని, వి.ఆర్.పురం నుండి బీసీ కాలనీ మీదుగా తహసీల్దార్, కార్యాలయవరకు,నిర్మాణం చేపట్టాలని,రేఖపల్లి అటవీ శాఖ కార్యాలయం నుండి సద్దుగూడెం మీదుగా మంజూరై న రహదారునుత్వరగా పూర్తి చేయాలని,రైతులకు యూరి యాకొరత లేకుండా చూడాలని,ఇటీవల గోదావరివరదలు ఐదుసార్లురావడంతో రైతులు పంటపొలాలో వేసుకున్న పంటలుపూర్తిగా మునిగిపోవడంతో రైతులు నష్టపోవడం జరిగిందని,రైతులకు వెంటనే నష్టపరిహారం ఇవ్వాలని, సమస్యలతో కూడినవినతిపత్రాన్ని జిల్లాకలెక్టర్,కు బుదవారం వై.సి.పి.మండల అధ్యక్షులు మాదిరెడ్డి సత్తిబాబు,చిన్న మట్టపల్లి సర్పంచ్,పిట్టా రామారావు, మండలనాయకులు పొడియం గోపాలరావు,కోటం జయరాజు,బంధంరాజు,ఎస్సీ సెల్,నాయకులు చీమల కాంతారావు,మాచర్ల వెంగళరావు,ముత్యాలరాజు,వై.సి. పి.మండలనాయకులు అందజేశారు.

# మారుజాతి కలప పట్టివేత...






**అడ్డతీగల, పెన్ పవర్ ,అక్టోబర్ 15:** అడ్డతీగల మండలం డి.రామవరం జంక్షన్ లో మంగళవారం రాత్రి అడ్డతీగల రేంజ్ ఆఫీసర్ షహేన్నా కు బోలోరా వాహనంపై కలప రవాణా జరుగుతుందన్న,ముందస్తు సమాచారం మేరకు తమ సిబ్బందితో డి.రామవరం జంక్షన్ లో కాపు కాయడం జరిగింది అని రేంజ్ ఆఫీసర్ తెలిపారు. అయితే వచ్చిన సమాచారం మేరకు ఏపీ5 టి.సి 38 24 నంబర్ గల బొలెరో వాహనంలో బర్ణికల .రమణ బాబు అనే వ్యక్తి రాజవొమ్మంగి మండలం సంజీవనగరకు చెందిన వ్యక్తి 18 బిళ్ళ కర్ర దుక్కలను రవాణా చేస్తూ పట్టుబడ్డాడని, అడ్డతీగల రేంజ్ ఆఫీసర్ తెలిపారు .వీటి విలువ సుమారు 26,355 రూపాయల గా గుర్తించి కేసు నమోదు చేశామని రేంజ్ ఆఫీసర్ తెలిపారు. అక్రమముగా ఎవరైనా కలప రవాణా చేస్తే కఠినమైన చర్యలు తీసుకుంటామని రేంజ్ ఆఫీసర్ తెలిపారు. ఎవరైనా కలప అక్రమ రవాణా సాగిస్తే వారి సమాచారాన్ని తమకు తెలపాలని, తెలిపిన వారి పేర్లను గోప్యంగా ఉంచుతామని ఆయన తెలిపారు .

# కేరళ డిజిపి రావాడ ఆజాద్ చంద్రశేఖర్‌కు స్వగ్రామంలో ఘన సన్మానం





**భీమవరం, పెన్ పవర్ అక్టోబర్ 15 :**పశ్చిమగోదావరి జిల్లా వీరవాసరం గ్రామ ముద్దుబిడ్డ, కేరళ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ రావాడ ఆజాద్ చంద్రశేఖర్ కి స్వగ్రామంలో ఘన సన్మానం నిర్వహించారు. ఈ సన్మాన మహోత్సవం వీరవాసరంలోని ఎం.ఆర్.కె. జెడ్‌పీహెచ్ స్కూల్ ప్రాంగణంలో బుధవారం జరిగింది.

కార్యక్రమానికి జిల్లా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి. ముఖ్య అతిథిగా హాజరై, డిజిపి ని సత్కరించి అభినందనలు తెలిపారు.

ఈ సందర్భంగా ఎస్పీ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ, " రావాడ ఆజాద్ చంద్రశేఖర్ తమ స్వగ్రామానికి, జిల్లాకు, రాష్ట్రానికి గర్వకారణం. కేంద్ర ప్రభుత్వంలోని ఇంటెలిజెన్స్ బ్యూరో లో స్పెషల్ డైరెక్టర్‌గా సేవలందించి, ఇప్పుడు కేరళ రాష్ట్ర పోలీస్ శాఖ అధిపతిగా బాధ్యతలు నిర్వర్తించడం గొప్ప గౌరవం," అని అన్నారు. ఆయన క్రమశిక్షణ, నిబద్ధత, సమర్థత యువతకు, పోలీసు అధికారులకు ఆదర్శంగా నిలుస్తాయని తెలిపారు.

"ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకుని కష్టపడి పనిచేస్తే ఎవరికైనా విజయాన్ని సాధించడం సాధ్యమే అని రావాడ ఆజాద్ చంద్రశేఖర్ గ మరోసారి నిరూపించారు" అని ఎస్పీ పేర్కొన్నారు.

కార్యక్రమంలో భీమవరం శాసన సభ్యులు పులపర్తి రామాంజనేయులు, జిల్లా కలెక్టర్ శ్రీమతి సి. నాగరాణి., అదనపు ఎస్పీ వి. భీమారావు (అడ్మిన్), రాజకీయ నాయకులు, అధికారులు, వీరవాసరం గ్రామ ప్రజలు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమాజానికి స్ఫూర్తినిచ్చే విధంగా జరిగిన ఈ సన్మాన మహోత్సవం సందర్భంగా ప్రజలు తమ అభినందనలు తెలియజేశారు.

# గుర్తేడు మండలం గా జీవో 377 విడుదల

**వై రామవరం, పెన్ పవర్, అక్టోబర్ 15:** గుర్తేడు మండల కేంద్రంగా జీవో ఎంఎస్ నెంబర్ 377 విడుదల చేసిన స్పెషల్ చీఫ్ సెక్రటరీ జి జయలక్ష్మి బుధవారం ఉత్తర్వులు విడుదల చేశారని వై.రామవరం ఎంపీడీవో కే బాపన్న దొర తెలిపారు.

వై రామవరం మండలాన్ని పరిపాలన సౌలభ్యం కోసం రెండు భాగాలుగా విభజించడం జరిగిందని తెలిపారు. 59 గ్రామాలతో గుర్తేడు మండలం గాను, మండల కేంద్రం గుర్తేడు లో ఉండే విధంగానూ ఉత్తర్వులు జారీ చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా వై. రామవరం మండలంలో 78 గ్రామాలు ఉండగా, మండల కేంద్రంగా వైరామవరం ఉంటుందని తెలిపారు.

# ప్రభుత్వం ప్రధానోపాధ్యాయుల సమస్యలను వెంటనే పరిష్కరించాలి



ఏ.పి.రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘ అధ్యక్షులు చెవ్వూరి రవి

**అంబాజీపేట, పెన్ పవర్, అక్టోబర్15:**స్కూల్ అసిస్టెంట్లలను మండల విద్యాశాఖాధికారిగా నియమించి, జిల్లా పరిషత్ ప్రధానోపాధ్యాలను అవమాన పరుచుట సరికాదని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘ అధ్యక్షులు చెవ్వూరి రవి అన్నారు. మండల విద్యా కేంద్రం లో ప్రధానోపాధ్యాయుల సంఘ సమావేశం బుధవారం జరిగింది. ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధానోపాధ్యాయ సంఘ అధ్యక్షులు చెవ్వూరి రవి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ పాఠశాల విద్యాసమస్యలపై వారు ఎదుర్కొంటున్న సమస్యలు చర్చించారు. ప్రధానోపాధ్యాయుల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో మండల లోని ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులతో సమావేశం జరిగింది.

సమస్యలపై ప్రభుత్వం స్పదించి సనుకూలంగా పరిష్కరించాలని అన్నారు. ఈ సమావేశంలో పలు డిమాండ్ లను తీర్మానం చేసారు. ప్రభుత్వ, జిల్లా ప్రజాపరిషత్ ఉపాద్యాయ లకు ఉమ్మడి సీనియారిటీ సమస్య సుమారు 30 సం?లుగా అపరిష్కృతంగా ఉండడంతో పదోన్నతులకు ప్రతిభందకాంగా తయారైనదని, దీన్ని వెంటనే పరిష్కరించి ప్రధాన ఉపాధ్యాయులకు, స్కూల్ అసిస్టెంట్లకు ప్రమోషన్ కాల్పించాలన్నారు. విద్యా బోధనలో అసలు అనుభవం లేని అసిస్టెంట్ డైరెక్టర్ల (ఎ.డి)లను విద్యాశాఖాధికారులుగా నియ మించుట దారుణ మని వెంటనే ఈ నిర్ణయం ప్రభుత్వం ఉపసంహరించు కోవాలని డిమాండ్ చేసారు. హైస్కూల్ ప్లస్ స్కూళ్ళలోని ప్రధానో పాధ్యాయులు మరియ మండల విద్యాశాఖాధికారులను ప్రిన్సిపాల్ గా కల్పించాలన్నారు. యితర కార్యక్రమాలను తగ్గించి ఉపాధ్యాయులకు తగినంత బోధన సమయం ఇవ్వాలన్నారు. ఆరవతరగతి నుండి పదోవతరగతి వరకు గల విద్యార్థులకు ట్యాబ్స్ స్థానే ప్రతి పాఠశాలకు 20 కంప్యూటర్లు మరియు ఫ్యాకల్టీని నియమించాలని, తద్వారా విద్యార్థులలో నైతిక విలువలు పెంపొందిచాలని అన్నారు. ఈ సమావేశంలో తీర్మానించిన పలు అంశాలను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేసారు. అనంతరం రవిని ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుల సంఘం జిల్లా అధ్యక్షులు మోకా ప్రకాష్, ప్రధానోపాధ్యాయులు కె. సాయిరామ్, సిహెచ్. గోపాలకృష్ణ, ఎ.ఎల్. వరప్రసాద్, ఎన్. దుర్గాప్రసాద్, ఎన్.ఎస్.ఆర్. మూర్తి, ఎ. సాయి లు పాల్గొన్నారు.

# యుద్ధ ప్రాతిపదికన పోలవరం ప్రాజెక్టును పూర్తి చేయాలి






- లక్షల ఎకరాలకు సాగునీరు, తక్కువ ధరకు విద్యుత్తు లభ్యత
- ప్రభుత్వం మరింతగా వేగంగా పనిచేయాలి
- మాజీ ముఖ్యమంత్రి, బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్ 15**

ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిలో కీలక భాగస్వామ్యం అయిన పోలవరం ప్రాజెక్టును కూటమి ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మాజీ ముఖ్యమంత్రి, బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యులు నల్లారి కిరణ్ కుమార్ రెడ్డి అన్నారు. మూడు దశాబ్దాల క్రితం పూర్తి కావాల్సిన ఈ ప్రాజెక్టు ఎన్నో సమస్యలు ఎదుర్కొంటూ ఎన్డీఏ ప్రభుత్వం హయాంలో నిర్మాణ దశకు చేరుకుందన్నారు. కేంద్ర ప్రభుత్వ సహకారంతో ఈ ప్రాజెక్టును పూర్తి చేసి, రాష్ట్ర ప్రజలకు అందుబాటులోకి తేవాలన్నారు. స్థానిక బిజెపి కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ సోము వీర్రాజుతో కలిసి ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, ఈ ప్రాజెక్టు నిర్మాణం పూర్తి చేయడం వల్ల రాష్ట్రంలో 7.20 లక్షల చాలా ఎకరాలకు సాగునీరు అందుతుందని, 2 .20 లక్షల ఎకరాలు స్థిరీకరణ జరుగుతుందని, 960 మెగావాట్ల విద్యుత్తు ఉత్పత్తి కేంద్రం అందుబాటులోకి వస్తుందని, 20 పైసలకే విద్యుత్తు లభిస్తుందని అన్నారు. కృష్ణా జలాల పంపిణీకి సంబంధించి 1976 నుండి వరసగా వచ్చిన బచావత్ ట్రిబ్యునల్, బ్రిజేష్ కుమార్ ట్రిబ్యునల్ సూచించిన కేటాయింపులను ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం సాధించుకోవాలన్నారు. అంతరాష్ట్ర సమస్యలు ఎదురైనప్పటికీ కోర్టుల ద్వారా సాధించుకోవాలన్నారు. ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ నీటి వాడక కేటాయింపులపై స్టే ఉందన్నారు. తెలంగాణ రాష్ట్రంతో ఉన్న నీటి ప్రాజెక్టుల సమస్యలను చర్చల ద్వారా సామరస్యంగా పరిష్కరించుకోవాలని, అవసరమైతే కేంద్ర ప్రభుత్వ సహకారం తీసుకోవాలన్నారు. ఈ ప్రాజెక్టు నిరాశ్రయులకు పునరావాస ప్రయోజనాలను అమలు చేయాలన్నారు.

కేంద్రంలో మోడీ ప్రభుత్వం సహకారం తీసుకొని కూటమి ప్రభుత్వం రాష్ట్రంలోని రాజధాని నిర్మాణం తో సహా ఇతర భారీ ప్రాజెక్టులను పూర్తి చేయడంలోను, అభివృద్ధిని పరిగెత్తించడంలోనూ మరింత వేగంగా పనిచేయాలని అన్నారు. రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలను సమాన అభివృద్ధి సాధించాలని, ఇందుకు ప్రభుత్వం ప్రణాళిక బద్ధంగా ముందుకు వెళ్లాలన్నారు. దేశంలో జమిలి ఎన్నికలు విలువైన సమయం, వేల కోట్ల రూపాయలు మిగులుతాయిన్నారు. దేశంలో రెండవ దశ జీఎస్టీ సంస్కరణలు అమలు జరుగుతున్నాయని వీటి వల్ల సామాన్య ప్రజలకు ఆర్థిక లబ్ధి చేకూరుతుందన్నారు. మద్యం కేసులో నిందితుడు రాజంపేట ఎంపీ మిధునరెడ్డిని కేంద్రం ఐక్యరాజ్యసమితికి పంపించడం పై మాట్లాడుతూ పార్లమెంటరీ పని విధానం స్వతంత్రత కలిగి ఉందన్నారు. సోము వీర్రాజు జన్మదిన సందర్భంగా ఆయనకు కిరణ్ కుమార్ రెడ్డి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు నాగేంద్ర ఇతర నాయకులు బొమ్మల దత్తు, రేలంగి శ్రీదేవి, ఎనమల రంగబాబు, గోపి ఆకుల శ్రీధర్, అడబాల రామకృష్ణ కొల్లివేరసి హారిక పాల్గొన్నారు అనంతరం పార్టీ కేడరు సోము వీర్రాజు కు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు

# బోదిరెడ్డి వెంకటేశ్వర్లను చంపిన వారిని కఠినంగా శిక్షించాలి.



**మా నాన్న మర్డర్లో కుట్ర కోణం దాగివుంది: కుటుంబ సభ్యుల ఆరోపణ.**

**నా భర్త బలవంతుడు, హత్యలో ఒక్కరు కాదు మరి కొంతమంది ఉండొచ్చు: భార్య సత్యవతి.**

**ఏలేశ్వరం, పెన్ పవర్, అక్టోబర్ 15:** స్థానిక నర్సీపట్నం రోడ్డు 17వ వార్డులో నివాసముంటున్న బోదిరెడ్డి వెంకటేశ్వర్లును హత్య చేసినట్లు రాజా రమేష్ పోలీసుల సమక్షంలో అంగీకరించాడు. ఈ మేరకు పోలీసులు వల్లూరి రాజా రమేష్ పై కేసు పెట్టి మంగళవారం రిమాండ్ నిమిత్తం కోర్టుకు తరలించిన విషయం తెలిసిందే. అయితే మృతుడు బోదిరెడ్డి వెంకటేశ్వర్లు కుటుంబ సభ్యులు తమ నివాసంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో వెంకటేశ్వర్లు మరణం పట్ల కుటుంబ సభ్యులు రోధిస్తూ పలు సందేహాలు వ్యక్తం చేశారు.వెంకటేశ్వర్లను చంపిన వారిని చట్టపరంగా కఠినంగా శిక్షించి, న్యాయం చేయాలని ఆవేదన చెందారు. మృతున భార్య బోదిరెడ్డి సత్యవతి మాట్లాడుతూ నా భర్త వృద్ధుడైనప్పటికీ బలవంతుడని, రాజా రమేష్ ఒక్కడే చంపి ఉండడని, అతనితో కలిసి మరి కొంతమంది చంపి ఉంటారని అనుమానం వ్యక్తం చేశారు. తన భర్త సౌమ్యుడని, ఎప్పుడు ఎవరితోనూ గొడవ పెట్టుకోలేదని కన్నీటిపర్యంతం అయ్యారు. నా భర్త పై ఆధారపడి బ్రతుకుతున్నాం, పెద్ద దిక్కును కోల్పోయామన్నారు. మృతుడు వెంకటేశ్వర్లు కుమారుడు బోదిరెడ్డి ఆంజనేయులు, కుమార్తె కరణం వెంకటలక్ష్మి లు మాట్లాడుతూ మా కుటుంబాలను నాన్నే చూసేవారిని, తాతయ్య లేక మనవళ్లు బెంగ పెట్టుకున్నారన్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో రైతులకు సేద్యానికి ముందుగా పెట్టుబడి పెట్టి, వారికి పంటలు చేతికి అందిన తర్వాత రైతుల తిరిగి చెల్లించేవారన్నారు. అపరాల వ్యాపారంతో పాటు గిరిజన ప్రాంతాల్లో రేకుల ఇల్లు నిర్మించే పని చేసేవారు అన్నారు. ఈ వ్యవహారంలోనే వల్లూరి రాజా రమేష్, వెంకటేశ్వర్లు మధ్య స్నేహం పెరిగిందని గత రెండు మూడు సంవత్సరాలుగా దుశ్చర్తి, కొత్తూరు, వీరంపాలెం తదితర ప్రాంతాల్లో రేకుల ఇల్లు నిర్మించారని అన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో మా నాన్న వెంకటేశ్వర్లు ను రాజా రమేష్ హత్య చేయాల్సిన అగత్యం ఏమిటని ప్రశ్నించారు? అక్టోబర్ రెండో తేదీన రాజా రమేష్ ఫోన్ చేసి మా నాన్నను కారులో తీసుకువెళ్లాడన్నారు. ఆ సమయంలో తన దగ్గర కొంత సొమ్ము ఉన్నప్పటికీ, రైతులకు ఇవ్వాలని ఇంట్లో నుండి 50 వేల రూపాయల సొమ్ము పట్టుకెళ్లారన్నారు. ఆ సమయంలో వెంకటేశ్వర్లు ఒంటిపై ఆరు కాసుల బంగారు ఆభరణాలు ధరించి ఉన్నారన్నారు. వాటి కోసమే రాజా రమేష్ ఒక్కడే మా నాన్నను చంపాడు అనడం అనుమానాలకు తావిస్తుందన్నారు. వెంకటేశ్వర్లు హత్యలో ఏదో కుట్ర కోణం దాగి ఉంటుందని, పోలీసులు ఈ విషయమై మరింత లోతుగా దర్యాప్తు చేపట్టి హత్యా కుట్ర దారులను పట్టుకోవాలని, చట్టరీత్యా కఠినంగా శిక్షించి, తమ కుటుంబానికి న్యాయం చేయాలని మీడియా ముఖంగా అన్నారు.

# జిల్లా ఎస్పీని మర్యాదపూర్వకంగా కలిసిన నూతన కమిషనర్

**రాజమహేంద్రవరం, పెన్ పవర్, అక్టోబర్,15:** నగరపాలక సంస్థ నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన రాహుల్ మీనా బుధవారం జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్(ఎస్పీ) డి. నరసింహ కిశోర్ ను కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి మొక్కను అందజేశారు. నూతన కమిషనర్ గా బాధ్యతలు స్వీకరించిన ఆయనకు ఎస్పీ శుభాకాంక్షలు తెలియజేశారు



# ఎమ్మెల్సీలు సేఫ్...

**విశాఖపట్టణం, అక్టోబరు 15 పెన్ పవర్:** వైసీపీ అధికారంలో ఉండగా ఎమ్మెల్సీగా ఎన్నికయిన వారు ఇద్దరు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. అయితే వీరిద్దరూ ఏ పార్టీ వైపు ఉన్నారంటే వైసీపీకి మద్దతుదారులుగానే ఉన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ వీరిపై అనర్హత వేటు పడలేదు. దీంతో వీరు సస్పెండ్ అయినా వైసీపీ నేతలుగానే శాసనమండలిలో కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా అనంతబాబులను గత వైసీపీ హయాంలో ఎమ్మెల్సీ పదవి వరించింది. వారు పార్టీ కోసం చేసిన పనితీరును గమనించి నాడు జగన్ వీరిద్దరికీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్ అయితే టెక్కలి సీటు కూడా కేటాయించారు.. రంపచోడవరంలో పట్టున్న నాయకుడిగా పేరున్న అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో నిందితుడిగా మారి కొన్నాళ్ల పాటు జైలులో ఉండి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే డ్రైవర్ ను హత్య చేసి ఇంటికి పార్సిల్ చేశారన్న ఆరోపణలను గతంలో టీడీపీ చేసిన విమర్శలు జనంలోకి వెళ్లాయి. ఈ ఘటన కూడా గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణమయిందని చెప్పాలి. అందుకే వెంటనే వైసీపీ నష్టనివారణ చర్యల్లో భాగంగా అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే సస్పెండ్ చేసి ఇన్నేళ్లవుతున్నా పదవి మాత్రం పదిలంగానే ఉంది. దీంతో ఆయన అనధికారికంగా వైసీపీ నేతగానే చలామణి అవుతున్నారు. . ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయా? టెక్కలి నుంచి పోటీ చేసి... ఇక మరొకనేత దువ్వాడ శ్రీనివాస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ నేత, ప్రస్తుత మంత్రి అచ్చెన్నాయుడు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. దువ్వాడ జీవితంలోకి దివ్వెల మాధురి ఎంట్రీతో ఆయన ఫ్యామిలీ ట్రబుల్స్ లో ఇరుక్కున్నారు. ఈ విషయం మీడియాలో హైలెట్ కావడంతో వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను కూడా వైసీపీ సస్పెండ్ చేసింది. అయితే ఆయన కొన్నాళ్ల నుంచి రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. వ్యాపారాలకు పరిమితమయ్యారు. హైదరాబాద్ లోనే ఎక్కువ సమయం ఉంటున్నారు. ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. అయితే బహిరంగంగా ఇద్దరూ వైసీపీకి మద్దతు పలకపోతున్నప్పటికీ ఇద్దరు ఎమ్మెల్సీలు పరోక్షంగా వైసీపీకి అండగా నిలుస్తుండటం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

# ఆల్ ఈజ్ వెల్ కాదే...

**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:**)ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే తాను 1995 ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. అయితే టీడీపీ కార్యకర్తలు మాత్రం మళ్లీ తమ కథ మొదటికే వచ్చిందని సోషల్ మీడియాలో బాధను వెళ్లగక్కుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్యకర్తలకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. తమకు పదవుల విషయంలోనూ, ఇతర పనుల అంశంలోనూ అన్యాయం జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు ఆక్రోశిస్తున్నారు. ఎమ్మెల్యేలు తమకు లాభం వచ్చిన వారికే అన్ని రకాలుగా ప్రయోజనాలు అందిస్తున్నారని, గత ఐదేళ్లు జెండా పట్టుకుని వైసీపీ ప్రభుత్వంలో తెగించి పోరాటం చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా పట్టించుకోవడం లేదంటున్నారు. . అనేక మంది తెలుగు తమ్ముళ్లు సోషల్ మీడియాలో ఇదే రకమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ లు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా అక్కడ నేతలు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. కానీ తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు అవసరమైె సమయాన్ని ఇవ్వకపోవడంతో తాము నిజాలు వెల్లడించలేకపోతున్నామని కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను ప్రాణంలా చూసుకుంటానని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పార్టీ నాయకత్వం మర్చిపోయిందని కొందరు తెలుగు తమ్ముళ్లు సూటిగా పార్టీ సోషల్ మీడియా వేదిక ద్వారానే ప్రశ్నిస్తున్నారు. . ఇటీవల కాలంలో ప్రభుత్వం అనేక అంశాల విషయంలో వివాదాలు ఎదుర్కొన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా యాక్టివ్ గా లేకపోవడం అందుకు నిదర్శనమని చెబుతున్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో చేసిన ప్రకటన విషయంలో గాని, ములకలచెరువు కల్తీ మద్యం కేసులో టీడీపీ కార్యకర్తల నుంచి పార్టీకి అండగా స్పందన లేకపోవడాన్ని గుర్తించాలంటున్నారు. ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గతంలో మాదిరిగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆల్ ఈజ్ వెల్ అనుకుంటే వచ్చే ఎన్నికల్లో ఇబ్బందులు పడతామని, గ్రౌండ్ లెవెల్ రియాలిటీని తెలుసుకోవాలనుకుంటే కార్యకర్తల మనోభిప్రాయాన్ని తెలుసుకోవాలని వారు సూచిస్తున్నారు. మరి పార్టీ నాయకత్వం క్యాడర్ గోడు పట్టించుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# కూటమి మధ్య ఫిలిం కార్పొరేషన్ రచ్చ

**అనంతపురం, అక్టోబరు 15, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణల మధ్య మరో వివాదం తలెత్తినట్లు కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో మళ్లీ మెలిక పడినట్లే కనిపిస్తుంది. టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేన నేత కందుల దుర్గేష్ ఉన్నారు. అందులోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినిమా రంగానికి చెందిన వారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నప్పటికీ ఇప్పటి వరకూ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎవరినీ నియమించకపోవం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇది ఇద్దరి మధ్య నెలకొన్న వివాదమే కారణమని తెలుస్తోంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నామినేటెడ్ పదవిని హోల్డ్ లో పెట్టినట్లు పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి.అనుకుంటున్నట్లు మరోసారి ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణల మధ్య విభేదాలు తల్తెయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి పవన్ కల్యాణ్ పేరును ఎప్పుడో ఖరారు చేశారు. బహిరంగంగా కూడా చెప్పారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవుతారని ఆయన బహిరంగంగానే వెల్లడించారు. పవన్ కల్యాణ్ ప్రకటన తర్వాత అది కార్యరూపం దాల్చకపోవడానికి నందమూరి బాలకృష్ణ మెలిక పెట్టడమే కారణమన్న వార్తలు పార్టీ వర్గాల్లో హల్ చల్ చేస్తున్నాయి. దీంతో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకంలో ఆచితూచి వ్యవహారించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. బాలకృష్ణ వ్యతిరేకించడంతో... నిర్మాత ఎ.ఎం రత్నం పేరును నందమూరి బాలకృష్ణ వ్యతిరేకించినట్లు తెలిసింది. అదే సమయంలో తాను ఒక పేరును అధినాయకత్వం ముందుంచినట్లు సమాచారం. అయితే పవన్ కల్యాణ్ కు చెందిన జనసేన పార్టీ నేత సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం జరగకపోవడం ఈ ఊహాగానాలను బలపరుస్తున్నాయి. అదే సమయంలో నందమూరి బాలకృష్ణ కూడా ఇటీవల అసెంబ్లీలో ఫ్రస్టేషన్ కు లోనయింది అందుకేనంటున్నారు. అదే సమయంలో ఇటీవల జరిగిన మంత్రివర్గ సమావేశంలో లూలూ గ్రూపు విషయంలో తన అభ్యంతరాలను పవన్ కల్యాణ్ కుండ బద్దలు కొట్టినట్లు తెలిసింది. దీంతో ఇటు పవన్ కల్యాణ్, అటు నందమూరి బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం విషయంలో పట్టుబట్టడం వల్లనే నియామకం ఇప్పటి వరకూ జరగలేదంటున్నారు. విజయవాడ దుర్గ గుడి దేవస్థానం కమిటీ ఛైర్మన్ పదవిని తన మనిషికే ఇప్పించుకోవడంలో నందమూరి బాలకృష్ణ సక్సెస్ అయ్యార. మరి ఈ విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

# దిశా, దశ మార్చే నవంబర్ నెల

**విశాఖపట్టణం, అక్టోబరు 15, పెన్ పవర్:**
నవంబర్ నెల.. ఏపీకి అత్యంత ప్రతిష్టాత్మకంగా మారింది. ఆంధ్రప్రదేశ్ దశ, దిశ మార్చేలా నవంబర్ నెలలో అడుగులు పడనున్నాయి. ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు పలు సంస్థలు ముందుకు వస్తున్న సంగతి తెలిసిందే. అయితే అన్నింటికంటే ముందుగా టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు కోసం ఏపీ ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకుంది. విశాఖలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు ప్రారంభం కానున్నాయి. అలాగే కాగ్నిజెంట్ కూడా క్యాంపస్ ఏర్పాటు చేస్తోంది.
ఆంధ్రప్రదేశ్ పారిశ్రామిక రంగ అభివృద్ధిలో నవంబర్ నెల కీలకంగా మారనుంది. నవ్యాంధ్రకు పెట్టుబడులను ఆకర్షించేందుకు ఏపీ ప్రభుత్వం అనుసరిస్తున్న పారిశ్రామిక విధానాలు సత్ఫలితాలను ఇస్తున్నాయి. దీంతో దిగ్గజ సంస్థల చూపు ఏపీ వైపు మళ్లుతోంది. ఈ క్రమంలోనే ప్రముఖ ఐటీ దిగ్గజ సంస్థలు గూగుల్, టీసీఎస్, కాగ్నిజెంట్, యాక్సెంచర్ వంటి సంస్థలు ఏపీలో పెట్టుబడులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయి. అందులో కొన్ని ప్రాజెక్టులు వేగంగా అడుగులు పడుతున్నాయి కూడా. అయితే నవంబర్ నెల ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం దశ, దిశను మార్చేలా కనిపిస్తోంది. రెండు కీలక ప్రాజెక్టులకు నవంబర్ నెలలో శ్రీకారం చుట్టనున్నారు. విశాఖపట్నంలో క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు అన్నింటికంటే మ్నుందుగా ఆసక్తి చూపించింది టీసీఎస్.. ఆ తర్వాతనే ఒక్కొక్క కంపెనీ ఏపీవైపు, అందులోనూ విశాఖవైపు దృష్టి సారిస్తూ వచ్చాయి. ఈ క్రమంలోనే నవంబర్ నెలలో టీసీఎస్ తన కార్యకలాపాలు ప్రారంభించే అవకాశాలు ఉన్నాయి.విశాఖపట్నంలో టీసీఎస్ క్యాంపస్ ఏర్పాటు చేస్తున్న సంగతి తెలిసిందే. ఎన్డీఏ కూటమి ప్రభుత్వంతో తొలుత ఒప్పందం చేసుకున్నది కూడా టీసీఎస్ కావటం విశేషం. ఇక టీసీఎస్ కోసం రుషికొండ సమీపంలోని ఐటీహిల్స్‌పై భవనాన్ని కూడా ఏపీ ప్రభుత్వం కేటాయించింది. హిల్-3లోని మిలీనియం టవర్స్ లీజు ప్రాతిపదికన కేటాయించింది. ఈ భవనంలో ఉద్యోగులు పనిచేసేలా ఏర్పాట్లు చేస్తున్నాయి. ఈ ఏర్పాట్లు కూడా తుది దశకు చేరుకున్నాయి. నవంబర్ నెలలో విశాఖ వేదికగా టీసీఎస్ కార్యకలాపాలు మొదలుపెట్టనుంది. ఈ విషయాన్ని ఏపీ ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ కూడా తెలిపారు.టీసీఎస్ క్యాంపస్‌లో తొలిదశలో 2 షిఫ్టులలో 2000 మంది ఉద్యోగులు పనిచేస్తారు. ఆ తర్వాత ఉద్యోగుల సంఖ్యను క్రమంగా ఆరు వేలకు పెంచాలనే ఆలోచనలో ఉన్నారు. అందుకు తగ్గట్లుగా మిలీనయం టవర్స్‌లో ఏర్పాట్లు చేస్తున్నారు. మరోవైపు ఈ భవనం నుంచి తాత్కాలికంగా కార్యకలాపాలు సాగిస్తూనే.. టీసీఎస్ శాశ్వత క్యాంపస్ ఏర్పాటు చేయనుంది. రూ.1,370 కోట్లతో 12000 మందికి ఉపాధి కల్పించనుంది. టీసీఎస్ క్యాంపస్ కోసం ఏపీ ప్రభుత్వం ఐటీహిల్-3పై 22 ఎకరాలను కేటాయించింది. ఎకరా 99 పైసలకు చొప్పున కేటాయింపులు చేశారు.మరోవైపు టీసీఎస్ బాటలోనే మరో ఐటీ కంపెనీ కాగ్నిజెంట్ కూడా విశాఖలో పెట్టుబడులు పెట్టనుంది. రూ.1,582 కోట్లతో విశాఖలో కాగ్నిజెంట్ క్యాంపస్ ఏర్పాటు చేసేందుకు ఆసక్తి చూపుతోంది. కాగ్నిజెంట్ క్యాంపస్ ద్వారా సుమారుగా 8000 మందికి ఉద్యోగాలు రానున్నాయి.. ఈ నేపథ్యంలో కాగ్నిజెంట్ సంస్థకు కూడా ఎకరా భూమి 99 పైసలకు కేటాయించాలని ఏపీ ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. కాపులుప్పాడ వద్ద 21.31 ఎకరాల భూమి కేటాయించింది. మరోవైపు కాగ్నిజెంట్ టెక్నాలజీ సొల్యూషన్స్ సీఈవో రవి కుమార్ వచ్చే నవంబర్‌లోనే విశాఖపట్నం పర్యటించనున్నారు. ఈ పర్యటనలోనే ఆయన విశాఖ కాగ్నిజెంట్ క్యాంపస్ ప్రారంభంపై నిర్ణయం తీసుకోనున్నారు. ఇవి కాకుండా గూగుల్ డేటా సెంటర్.. రూ.లక్ష కోట్లతో టీసీఎస్ డేటా సెంటర్ ఏర్పాటు కానున్నాయి.

# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?

**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీ మంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్థన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్థన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్థన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది.ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్థన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్థన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్థన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్థన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్థన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్థన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు.ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్థన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చన్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్థన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్థన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.



**చాట్ లీక్... కలకలం**
ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

**చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు**
వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు.తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, “టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు” అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు.వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు.జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

**జోగి రమేష్ స్పందన..**
ఈ వ్యవహారంపై జోగి రమేష్ మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు.ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటు చేయబడింది. సిట్ అధికారులు ఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

**రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన**
మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది.నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు%-%జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

# నాగబాబు మౌనం దేనికి సంకేతం



**విజయవాడ, అక్టోబరు 15, పెన్ పవర్:**జనసేన ఎమ్మెల్సీ కొణిదల నాగబాబు ఎప్పుడూ యాక్టివ్ గా ఉంటారు. అయితే గత కొద్ది రోజుల నుంచి ఆయన మౌనంగా ఉంటున్నారు. ఆంధ్రప్రదేశ్ రాజకీయాల గురించి పెద్దగా ప్రస్తావించడం లేదు. ఎక్స్ లోనూ పోస్టు కనిపించడం లేదు. దీనికి ప్రధాన కారణం తన అన్న చిరంజీవిపై అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ చేసిన వ్యాఖ్యలే కారణమని అంటున్నారు. సహజంగా నాగబాబు తన సోదరులు ఎవరిపైనా విమర్శలు వస్తే అసలు ఊరుకోరు. ఆయన వెంటనే కౌంటర్ ఇస్తారు. కానీ కూటమి ప్రభుత్వంలో ఉండటంతో పాటు తాను పార్టీ ఎమ్మెల్సీగా ఉండటంతో నాగబాబు కొంత తనను తాను సంబాళించుకుని సంయమనంతో వ్యవహరిస్తున్నారని అంటున్నారు. నిజానికి చిరంజీవి ఫ్యాన్స్ హైదరాబాద్ లో మీటింగ్ పెట్టినప్పుడు కూడా నాగబాబుకు తెలిసే జరిగిందంటారు. ఆయనను సంప్రదించిన తర్వాతనే చిరంజీవి బ్లడ్ బ్యాంకులో మీటింగ్ వారు పెట్టుకున్నారని, అయితే తాను మాత్రం పెదవి విప్పకుండా కొంత సంయమనం పాటించారని చెబుతున్నారు. అసెంబ్లీలో నందమూరి బాలకృష్ణ మాట్లాడిన దానికి మెగాస్టార్ చిరంజీవి ఒక ప్రకటన చేసి ఊరుకున్నారు. అయితే మెగా ఫ్యాన్స్ మాత్రం ఇప్పటికీ సోషల్ మీడియాలో నందమూరి బాల కృష్ణకు వ్యతిరేకంగా పోస్టులు పెడుతూనే ఉన్నారు. దీనిని కూడా నాగబాబు కానీ, పవన్ కల్యాణ్ కానీ ఎవరూ ఖండించలేదు. అసలు ఆ విషయాన్ని ఇద్దరూ ఇంతవరకూ ప్రస్తావించలేదు. గతంలో బాలకృష్ణ పై నాగబాబు చేసిన విమర్శలు ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. పవన్ కల్యాణ్ అంటే ఉప ముఖ్యమంత్రిగా ఉన్నారు కాబట్టి మౌనంగా ఉన్నారని భావించినా నాగబాబు సైలెంట్ గా ఉండటానికి మాత్రం కారణం రాజకీయ కారణమేనని అంటున్నారు. అయితే మౌనంగా ఉన్నప్పటికీ తన కోపాన్ని సన్నిహితుల వద్ద నాగబాబు ప్రస్తావిస్తున్నట్లు సమాచారం. నాగబాబు విదేశాల నుంచి వచ్చిన చిరంజీవితో భేటీ అయిన సందర్భంలోనూ ఈ ప్రస్తావన రావడంతో చిరంజీవి కూడా ఆ విషయాన్ని వదిలేయాలని సూచించడంతో నాగబాబు మౌనంగా ఉన్నారని అంటున్నారు. అయితే తన అన్న చిరంజీవిపై చేసిన వ్యాఖ్యల నుంచి ఇంకా తేరుకోలేని నాగబాబు మాత్రం ప్రస్తుతం ఏపీ రాజకీయాల విషయంలో మాత్రం పెద్దగా స్పందించడం లేదని ఆయన సన్నిహితులు చెబుతున్నారు.

# కుల్దీప్ ఏడు స్థానాలు ముందుకు.. అగ్ర స్థానంలోనే బుమ్రా.. టాప్-5లోకి జైశ్వాల్



**హైదరాబాద్ పెన్ పవర్:** ఐసీసీ బుధవారం (అక్టోబర్ 15) ప్రకటించిన లేటెస్ట్ టెస్ట్ ర్యాంకింగ్స్ లో టీమిండియా ప్లేయర్స్ మెరుగైన స్థానాల్లో నిలిచారు. ఇటీవలే వెస్టిండీస్ తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో అదరగొట్టిన టీమిండియా ప్లేయర్స్ ర్యాంకింగ్స్ లో మంచి ఫలితాలను రాబట్టారు. విండీస్ తో సిరీస్ కు ముందు ఏడో స్థానంలో ఉన్న జైశ్వాల్.. ఐదో ర్యాంక్ కు చేరుకున్నాడు. విండీస్ తో జరిగిన రెండు మ్యాచ్ ల టెస్ట్ సిరీస్ లో 219 పరుగులు చేసి ఈ సిరీస్ లో అత్యధిక పరుగులు చేసిన ఆటగాడిగా నిలిచాడు. ఢిల్లీ వేదికగా అరుణ్ జైట్లీ స్టేడియంలో జరిగిన రెండో టెస్టులో జైశ్వాల్ 175 పరుగులతో చెలరేగాడు.

ఇంగ్లాండ్ స్టార్ ఆటగాడు జో రూట్ అగ్ర స్థానంలోనే కొనసాగుతున్నాడు. బ్రూక్, విలియంసన్, స్మిత్ వరుసగా రెండు, మూడు, నాలుగు స్థానాల్లో కొనసాగుతున్నారు. వెస్టిండీస్ సిరీస్ ఆడకపోయినా పంత్ 8 వ ర్యాంక్ లో కొనసాగుతున్నాడు. గిల్ 13 వ స్థానంలో ఉండగా.. రాహుల్ రెండు ర్యాంక్ లు మెరుగుపర్చుకొని 33 వ స్థానానికి చేరుకున్నాడు. బౌలింగ్ లో బుమ్రా టాప్ ర్యాంకు నిలబెట్టుకున్నాడు. బుమ్రా మినహాయిస్తే టీమిండియా బౌలర్లు ఎవరూ టాప్-10 లో స్థానం దక్కించుకోలేకపోయారు. విండీస్ తో జరిగిన సిరీస్ లో తన స్పిన్ మ్యాజిక్ తో రాణించిన కుల్దీప్ యాదవ్ ఏడు ర్యాంక్ లు ఎగబాకి 14 వ స్థానానికి చేరుకున్నాడు.

ఫాస్ట్ బౌలర్ మహమ్మద్ సిరాజ్ 12 ర్యాంక్ లో ఉన్నాడు. రబడా, హెన్రీ, కమ్మిన్స్, హేజాల్ వుడ్ వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. జడేజా ఒక స్థానం దిగజారి 18 ర్యాంక్ తో సరిపెట్టుకున్నాడు. ఆల్ రౌండర్ విభాగానికి వస్తే జడేజా ఎవరికి అందనంత దూరంలో అగ్ర స్థానంలో ఉన్నాడు. మెహదీ హసన్ మిరాజ్, స్టోక్స్, ముల్డర్, కమ్మిన్స్ వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు స్థానాల్లో నిలిచారు. టెస్ట్ టీం ర్యాంకింగ్స్ లో ఆస్ట్రేలియా టాప్ లో ఉంది. సౌతాఫ్రికా, ఇంగ్లాండ్ వరుసగా రెండు, మూడు స్థానాల్లో ఉంటే.. ఇండియా నాలుగో స్థానంతో సరిపెట్టుకుంది.

# కమర్షియల్ కాంట్రాక్ట్ రిజెక్ట్ చేసిన కోహ్లీ.. RCB ని వీడుతున్నాడా.. లేక IPL కు గుడ్ బై చెబుతాడా..?




**హైదరాబాద్ పెన్ పవర్:** కింగ్ కోహ్లీ ఆర్సీబీ కమర్షియల్ కాంట్రాక్ట్ రిజెక్ట్ చేయడం తీవ్ర గందరగోళానికి దారి తీసింది. ఇప్పటికే టెస్టులు, టీ20 లకు రిటైర్మెంట్ ప్రకటించిన కోహ్లీ.. అటు వన్డే కెరీర్ అగమ్యగోచరంగా ఉందనే వాదనలు వినిపిస్తున్నాయి. వచ్చే వరల్డ్ కప్ ఆడతాడా లేదా బీసీసీఐ పక్కన పెడుతుందా అనే చర్చలు నడుస్తున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో కోహ్లీ తన కాంట్రాక్ట్ రిజెక్ట్ చేయడం టాక్ ఆఫ్ ద క్రికెట్ వరల్డ్ గా మారింది.

ఐపీఎల్ హిస్టరీలో ఒకే ఫ్రాంచైజీకి ఆడుతున్న కొద్ది మంది ప్లేయర్లలో కోహ్లీ ఒకరు. మొదటి నుంచీ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు (%=జదీ%) కి ఆడుతున్నాడు. నెక్ట్స్ ఐపీఎల్ కోసం ఆక్షన్ దగ్గరపడుతున్న టైమ్ లో కోహ్లీ నిర్ణయంపై ఫ్యాన్స్ ఆందోళన చెందుతున్నారు. ఆర్సీబీని వీడుతున్నాడా.. అనే డౌట్స్ ఇప్పుడు సోషల్ మీడియలో చక్కర్లు కొడుతున్నాయి.

సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న ఈ టాపిక్ పై మహమ్మద్ కైఫ్ క్లారిటీ ఇచ్చాడు. బెంగళూరు ఫ్రాంచైజీ కి ఆడటానికి కోహ్లీ కట్టుబడి ఉన్నాడని కైఫ్ తెలిపాడు. అదే విధంగా కొత్త కాంట్రాక్ట్ పై సంతకం చేయలేదని కూడా చెప్పాడు. కోహ్లీ ఫస్ట్ అండ్ లాస్ట్ మ్యాచ్ బెంగళూరుకే ఆడతానని ప్రామిస్ చేశాడు. అదే మాట మీద ఉంటాడు.. అని ఇన్ స్టాలో వీడియో పోస్ట్ చేశాడు కైఫ్.ఆర్సీబీ కాంట్రాక్ట్ కు సైన్ చేయకపోవడానికి కారణం చెప్పాడు కైఫ్. త్వరలో ఆర్సీబీ ఫ్రాంచైజ్ మారుతోందని.. కొత్త ఫ్రాంచైజ్ వచ్చిన తర్వాత .. అన్ని చర్చల తర్వాత కొత్త కాంట్రాక్ట్ ఉంటుందని తెలిపాడు. అందుకోసమే కోహ్లీ వెయిట్ చేస్తున్నట్లు కైఫ్ వివరణ ఇచ్చాడు.

# ఇది కదా రోకో బాండ్ అంటే: కోహ్లీని చూడగానే రోహిత్ ఎమోషనల్.. స్పెషల్ విష్ అదిరిపోయిందిగా!



**హైదరాబాద్ పెన్ పవర్:** అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో జరగబోయే వైట్ బాల్ సిరీస్ సవాలుకు టీమిండియా సిద్ధమవుతోంది. మరో నాలుగు రోజుల్లో ప్రారంభం కానున్న ఈ మెగా సిరీస్ కు భారత జట్టు బుధవారం (అక్టోబర్ 15) ఆస్ట్రేలియాకు బయలుదేరింది. బుధవారం (అక్టోబర్ 19) ఉదయం ఇందిరా గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయానికి టీమిండియా మొదటి బ్యాచ్ చేరుకుంది. భారత ఆటగాళ్లను చూసేందుకు ఫ్యాన్స్ ఎయిర్ పోర్ట్ దగ్గర గుంపులుగా వచ్చారు. ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ తో పాటు ఇతర కోచింగ్ సిబ్బంది బుధవారం సాయంత్రం బయలుదేరనున్నారు.విమాశ్రమానికి చేరుకోవడానికి ముందు భారత ఆటగాళ్లు బస్సు ఎక్కుతున్న జట్టు వీడియోను బీసీసీఐ షేర్ చేసింది. ఈ వీడియోలో టీమిండియా మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఎమోషనల్ అయినట్టు కనిపిస్తోంది. రోహిత్ కంటే ముందే కోహ్లీ బస్ లో కూర్చుకున్నాడు. బస్ ఎక్కే ముందు కోహ్లీని చూస్తూ రోహిత్ తన స్పెషల్ గా నమస్కారం చేశాడు. బస్ లోపలి వెళ్లిన తర్వాత హగ్ ఇచ్చాడు. అంతకముందు టీమిండియా నయా కెప్టెన్ శుభమాన్ గిల్ ను రోహిత్ హగ్ చేసుకున్నాడు. ఈ వీడియోలో రోహిత్ సహచర ప్లేయర్లతో కలిసిపోయిన విధానం ముచ్చటగొలిపే విధంగా అనిపిస్తుంది. సోషల్ మీడియాలో బీసీసీఐ షేర్ చేసిన ఈ వీడియో వైరల్ అవుతోంది. రెండు బ్యాచ్ లుగా టీమిండియా ఆసీస్ లో అడుగుపెట్టనుంది. ఇందులో భాగంగా మొదటి బ్యాచ్ ఢిల్లీ విమానాశ్రయానికి చేరుకుంది.

టీమిండియా వెళ్లబోయే తొలి బ్యాచ్ లో విరాట్ కోహ్లీ ముందు వరుసలో కనిపించాడు. ఆ తర్వాత రోహిత్ శర్మ, నయా కెప్టెన్ శుభ్మాన్ గిల్, హర్షిత్ రాణా, శ్రేయాస్ అయ్యర్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ధ్ కృష్ణ ఉన్నారు. రెండు బ్యాచ్లలో ఆటగాళ్లను పంపాలని బీసీసీఐ నిర్ణయించింది. రెండో బ్యాచ్ ఈ రోజు సాయంత్రం లేదా రేపు ఉదయం బయలుదేరే అవకాశం ఉంది. కోహ్లీ, రోహిత్ శర్మ ఏడు నెలల తర్వాత గ్రౌండ్ లో కనిపించనుండడంతో ఈ సిరీస్ కు వీరిద్దరూ ప్రధాన ఆకర్షణగా మారనున్నారు.

**అక్టోబర్ 19 నుంచి ఆస్ట్రేలియాతో సిరీస్:**

2020 తర్వాత ఇండియా తొలిసారి వైట్ బాల్ ఫార్మాట్ కోసం ఆస్ట్రేలియాలో పర్యటించనుంది. అక్టోబర్ 19 నుంచి 25 వరకు వన్డే సిరీస్.. అక్టోబర్ 29 నుంచి నవంబర్ 8 వరకు టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 19న పెర్త్ లో తొలి వన్డేతో టూర్ మొదలవుతుంది. అక్టోబర్ 23 న అడిలైడ్ లో రెండో వన్డే.. అక్టోబర్ 25 న సిడ్నీలో మూడో వన్డే జరుగుతుంది. ఆ తర్వాత టీ20 సిరీస్ జరుగుతుంది. అక్టోబర్ 29 న మనుకా ఓవల్ లో తొలి టీ20 ప్రారంభమవుతుంది. ఆ తర్వాత మెల్బోర్న్, హెూబర్ట్, గోల్డ్ కోస్ట్, బ్రిస్బేన్ లలో వరుసగా రెండు, మూడు, నాలుగు, ఐదు టీ20 మ్యాచ్ లు ఆడాల్సి ఉంది.

**ఆస్ట్రేలియాతో వన్డే సిరీస్ కు భారత వన్డే జట్టు :**

శుభ్మన్ గిల్ (కెప్టెన్), రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, శ్రేయాస్ అయ్యర్ (వైస్ కెప్టెన్), అక్షర్ పటేల్, కేఎల్ రాహుల్ (వికెట్ కీపర్),
నితీష్ కుమార్ రెడ్డి, వాషింగ్టన్ సుందర్, కుల్దీప్ యాదవ్ , హర్షిత్ రాణా, మహమ్మద్ సిరాజ్, అర్షదీప్ సింగ్, ప్రసిద్ కృష్ణ, ధృవ్ జురెల్, యశస్వి జైశ్వాల్

# అదిరిపోయే రేంజ్ లో రాజు గారి కంబ్యాక్





దిల్ రాజు. తెలుగు రాష్ట్రాల్లో ఈయన తెలియని వారు లేరు. డిస్ట్రిబ్యూటర్ గా కెరీర్ ను మొదలుపెట్టిన ఆయన తర్వాత నిర్మాతగా మారి, గత కొంతకాలంగా టాలీవుడ్ లోని అగ్ర నిర్మాతల్లో ఒకరిగా రాణిస్తున్నారు. దిల్ రాజు నుంచి సినిమా వస్తుందంటే ఆ సినిమా మ్యాగ్జిమమ్ హిట్ అనే పేరును సంపాదించుకున్నారు. ఆయన జడ్జిమెంట్‌కు అంత వాల్యూ ఉండేది.

**గత కొన్నాళ్లుగా పెద్దగా లక్ లేదు**

కానీ కొన్నాళ్లుగా దిల్ రాజు బ్యానర్ నుంచి వచ్చిన సినిమాలు అనుకున్న స్థాయి సక్సెస్ అందుకోవడం లేదు. రీసెంట్ టైమ్స్ లో సంక్రాంతికి వస్తున్నాం తప్పించి ఆయనకు, ఆయన బ్యానర్ కు సాలిడ్ హిట్ అనేది లేదు. ఆయనేం చేసినా పెద్దగా కలిసి రావడం లేదు. ఈ విషయాన్ని స్వయంగా దిల్ రాజు కూడా సభా ముఖంగా ఒప్పుకుంటున్నారు.

**ఓజి కొత్త ఎనర్జీని ఇచ్చింది**

అయితే రీసెంట్ గా పవన్ కళ్యాణ్ ఓజి సినిమాను డిస్ట్రిబ్యూట్ చేసి మళ్లీ మంచి సక్సెస్ ను అందుకున్న దిల్ రాజు, ఆ సినిమా తనకు కొత్త ఎనర్జీని ఇచ్చిందని కూడా స్టేట్‌మెంట్ ఇచ్చారు. ఆ ఎనర్జీతోనే దిల్ రాజు ఇప్పుడు వరుస సినిమాలను లైన్ లో పెడుతున్నట్టు తెలుస్తోంది. అయితే ఈసారి దిల్ రాజు లైన్ లో పెడుతుంది కేవలం తెలుగు ప్రాజెక్టులు మాత్రమే కాదు, వివిధ ఇండస్ట్రీల నుంచి స్టార్ హీరోలతో రాజు గారు సినిమాలు చేయబోతున్నారని తెలుస్తోంది.

**మరోసారి రిస్క్ చేస్తున్న దిల్ రాజు**

తెలుగులో పాన్ ఇండియా స్టార్ ప్రభాస్, పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ తో సినిమాలను తీయాలని ప్రయత్నిస్తున్న దిల్ రాజు, కోలీవుడ్ లో అజిత్ తో సినిమా తీయాలని చూస్తున్నారట. అవి మాత్రమే కాకుండా బాలీవుడ్ లో అక్షయ్ కుమార్ తో సంక్రాంతికి వస్తున్నాంను రీమేక్ చేయడంతో పాటూ, సల్మాన్ ఖాన్ తో ఓ సినిమాను ప్లాన్ చేస్తున్నారని వార్తలు వినిపిస్తున్నాయి. గతంలో జెర్సీ, హిట్ ది ఫస్ట్ కేస్ సినిమాలతో నిర్మాతగా బాలీవుడ్ లోకి ఎంట్రీ ఇచ్చి ఆ సినిమాలతో డిజప్పాయింట్ అయిన దిల్ రాజు, ఇప్పుడు మరోసారి బాలీవుడ్ వైపు కన్నేశారని, ఈసారి ఎలాగైనా అక్కడ సక్సెస్ అందుకోవాలని దిల్ రాజు చూస్తున్నట్టు తెలుస్తోంది. ఈసారైనా రాజు గారి రిస్క్ కు తగ్గ ఫలితం వస్తుందేమో చూడాలి.



Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at SRI SAI GANGA PRINTERS AND PUBLISHERS FLAT NO: 504, Bharat Towers, 5th lane, Dwaraka Nagar, Visakhaptanam, Andhrapradesh-530016, and published at H.NO: 38-4-216, MAHARANI STREET, MARRIPALEM, Visakhapatnam,Andhrapradesh-530018, Editor: GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/2014/58046, editorpenpower@gmail.com